www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 అనంతపురం
మంగళవారం 22 ఆగస్టు 2017



పేదలకు అందని అన్న సంజీవని..!



- పట్టణాలకే పరిమితం
- మండల కేంద్రాల్లో ఏర్పాటుపై ప్రభుత్వ నిర్లక్ష్యం
- జనరిక్ మందులపై కొరవడిన ప్రచారం
- సిఫార్సు చేయని వైద్యులు

3

ఇరానీ గ్యాంగ్ మకాం



- హిందూపురం, గుంతకల్లు నుంచి వలస
- వరుస చైన్‌స్నాచింగ్‌లతో హల్‌చల్
- పది రోజుల్లో.. ఆరు సంఘటనలు
- అభద్రతాభావంలో మహిళలు
- తాజా సంఘటనతో బట్టబయలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లాలో ఇరానీగ్యాంగ్ ముఠా మకాం వేసింది. చైన్‌స్నాచింగ్‌లలో ఈ ముఠా ఆరితేరింది. హిందూపురం, గుంతకల్లు ప్రాంతాల్లో నివాసముంటున్న ఈ ముఠా 15రోజుల క్రితం అనంతలో మకాం వేసింది. పది మంది సభ్యులతో కూడిన ఈ ముఠా ఒంటరిగా నడిచి వెళుతున్న మహిళలే లక్ష్యంగా చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతోంది. వరుస సంఘటనలతో పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. మరోవైపు చైన్‌స్నాచర్ల ఆగడాలతో అభద్రతా భావంలో

(మిగతా 6లో...)



సీసీ పుటేజ్‌లో రికార్డయిన దొంగల చిత్రం

వృద్ధురాలి మెడలోని గొలుసు అపహరణ

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లా కేంద్రంలోని అరవింద్‌నగర్‌లోని భగవాన్ సత్యసాయి దేవాలయం వద్ద సోమవారం మధ్యాహ్నం వృద్ధురాలు సుందరమ్మ మెడలోని 7 తులాల బంగారు గొలుసును దుండగులు లాక్కెళ్లారు. స్థానికంగా నివాసముంటున్న ఈమె సోమవారం పెళ్లిరోజు కావడంతో బంగారు నగలు వేసుకుని, సత్యసాయిబాబా దేవాలయానికి బయల్దేరింది. దేవాలయం సమీపం లోకి రాగానే పల్సర్ బైక్‌లో వచ్చిన ఇద్దరు యువకులు.. వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును బలంగా లాగారు. దీంతో ఉలిక్కిపడిన వృద్ధురాలు తన గొ లుసు తెగకుండా పట్టుకుంది. దీంతో గొలుసులోని కొంత భాగం వృద్ధురాలి చేతికి రాగా... ఎక్కువ భాగం దుండగుల చేతికి చిక్కింది. దీంతో వారు వేగంగా ఉడాయించారు. దుండగులు బలంగా గొలుసును లాగడంతో వృద్ధురాలు కిందపడిపోయింది. ఆమె తలకు రక్తగాయమైంది. ఆమెను ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆమె కూతురు డాక్టర్ కావడంతో ప్రథమ చికిత్స చేయించుకుని, ఇంటికెళ్లిపోయింది. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, పరిశీలించారు. అక్కడున్న సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు. ఇద్దరు యువకులు పల్సర్ వాహనంలో గొలుసును అపహరించినట్లు గుర్తించారు. వారు గుంతకల్లుకు చెందిన ఇరానీ గ్యాంగ్‌గా పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




12

వరినాట్లు వద్దు..

తాగునీటికే ప్రాధాన్యమిద్దాం

- క్లిష్టపరిస్థితుల్లో ఉన్నాం.. సహకరించండి..
- కరువు నివారణకు 'ప్రత్యామ్నాయమే' శరణ్యం
- విద్యార్థుల్లో మార్పు వచ్చేలా సంస్కరణలు
- రైతు అడిగితే బ్యాంకర్లు నగదు ఇవ్వాల్సిందే
- ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో కలెక్టర్ వీరపాండ్యన్

జాలిలేని మేఘం.. జాడలేని వర్షం



ఊరిస్తున్న మేఘాలు ఉసూరుమనిపిస్తున్నాయి.. కార్తెలన్నీ కరిగిపోతున్నాయే కానీ మేఘం మాత్రం కరగలేదు.. చినుకు కోసం అన్నదాతకు ఎదురు చూపులే మిగిలాయి.. అనంతపురం నగర శివార్లలో సోమవారం కమ్ముకున్న మేఘాలు కనీసం నాలుగు చినుకులు కూడా రాల్చలేదు..!






నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్న నారు, నాట్లు వేస్తున్న కూలీలు, ఆయకట్టు పొలంలో నాట్లు వేసిన దృశ్యం, తూముల్లో ప్రవహిస్తున్న బోరు నీరు

ఏరువాక సాగారో..

రాయదుర్గం: తుంగభద్ర ఎగువ కాలువ(హెచ్చెల్సీ)కు అనుబంధంగా గల కణేకల్లులోని శ్రీ చిక్కణ్ణేశ్వరస్వామి చెరువు పరిధిలో బోర్ల కింద ఆయకట్టులో వరిసాగు జోరుగా సాగుతోంది. చెరువు కింద ఉన్న 2 వేల ఎకరాల ఆయకట్టు పొ లాల్లో ఇప్పటివరకు 500 ఎకరాలకు పైగా వరినాట్లు వేశారు. హెచ్చెల్సీకి నీరు వస్తే పంటసాగు చేద్దామని భావించి ముందస్తుగా బోర్ల కింద వరినారు వేసుకున్నారు. కాగా, హెచ్చెల్సీకి నీరు రాకపోవడంతో రెండు వేల ఎకరాలకు గాను కేవలం 800 ఎకరాల విస్తీర్ణంలోని పొలాల్లో బోర్లు ఉండడంతో వాటి కింద వరిసాగు చేస్తున్నారు.

మిగిలిన 1200 ఎకరాలు బోర్లు లేక బీడుగా వదిలేసుకుంటున్నారు. మొత్తమ్మీద బోర్ల కింద 800 ఎకరాల్లో వరిసాగు పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు.




దున్నపోతులు, ట్రాక్టర్‌తో వ్యవసాయ పనులు చేస్తున్న దృశ్యం

మేము చేనేతలం కాదా..?

సిరికల్చర్ జేడీని నిలదీసిన చేనేతలు

అనంతపురం కలెక్టరేట్: కొన్నేళ్లుగా మగ్గం నేసుకుంటూ జీవనం సాగిస్తున్న తాము చేనేతలం కాదా అని పలు ప్రాంతాలకు చెందిన చేనేతలు నిలదీశారు. ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాడిపత్రి, పెద్దపప్పూరు, నార్పల, యాడికి, బీకేఎస్, శింగనమల మండలాలకు చెందిన చేనేతలు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి వచ్చారు. ఈ సందర్భంగా సిరికల్చర్ జేడీ అరుణకుమారిని ఆ సంఘం నాయకులు రంగయ్య, పురుషోత్తం.. చేనేతల సర్వేలో జరిగిన అక్రమాలపై నిలదీశారు. ఇదేక్రమంలో అక్కడే ఉన్న సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ వారికి మద్దతు పలికారు. నిజమైన చేనేతల పేర్లను సర్వేలో చేర్చకుండా అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనర్హుల పేర్లను జాబితాలోకి ఎక్కించి కొన్నేళ్లుగా చేనేత వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారి పేర్లు ఎక్కించలేదన్నారు. దీని మూలంగాతమకు పాసు పుస్తకాలు ఇవ్వడం లేదని వాపోయారు. అధికారుల అక్రమాలపై ప్రత్యేక విచారణ చేయించి..అర్హులైన చేనేతలను జాబితాలోకి ఎక్కించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



జేడీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వంద శాతం హాజరుపై దృష్టి సారించండి

- బయోమెట్రిక్ యంత్రాలు వినియోగించాలి
- కుంటిసాకులు చెప్పడానికి వీల్లేదు
- సాంకేతిక సమస్యలన్నీ పరిష్కారం కావాలి
- బీసీ సంక్షేమశాఖ డీడీ రమాభార్గవి

అనంతపురం సెంట్రల్: వసతి గృహాల్లో వందశాతం హాజరుపై దృష్టి సారించాలని సిబ్బందిని సాంఘిక సంక్షేమశాఖ డీడీ రమాభార్గవి ఆదేశించారు. స్థానిక బీసీ స్టడీ సర్కిల్ కేంద్రంలో వసతిగృహ వార్డన్లు, ఏబీసీడబ్ల్యూఓలతో సోమవా రం సమావేశం నిర్వహించారు. బయోమెట్రిక్ యంత్రాల్లో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన సిబ్బందికి, ఎన్ఐసీ అధికారులకు వారు వివరించారు. ప్రధానంగా నెట్‌వర్క్ సమస్యతో చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో వేలిముద్రలు స్వీకరించకపోవడంతో ఐరిస్ యంత్రాలు వినియోగిస్తున్నామన్నారు. అయినా హాజరుకు ఎక్కువ సమయం తీసుకుంటూండడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. దీనికి స్పందించిన డీడీ రమాభార్గవి.. సాంకేతిక సమస్యలు పరిష్కరించడానికి ఎన్ఐసీ నుం చి, కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తార న్నారు. అక్కడ తలెత్తే సమస్యల పరిష్కారానికి వారు తగిన చర్యలు చేపడతారన్నారు. సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించిన అనంతరం వందశాతం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాల్సిందేనని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏబీసీడబ్ల్యూఓలు మల్లికార్జున, నరసయ్య, కృత్రిక, క్రిష్ణయ్య, ఎన్ఐసీ అధికారి గురుప్రతాప్, కమీషనర్ కార్యాలయ సిబ్బంది సత్యనారాయణ, కార్వే సిబ్బంది భరత్‌రెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సరిహద్దుల్లో తల్లీకూతురు అనుమానాస్పద మృతి

కొండాపురం : మండలంలోని జిల్లా సరిహద్దుల్లోని దొబ్బుడుపల్లె, అనంతపురం జిల్లా తలారిచెరువుకు మధ్యలో అనుమానాస్పద స్థితిలో రెండు మృతదేహాలు లభ్యమైనట్లు తాడిపత్రి పోలీసులు తాళ్లప్రొద్దుటూరు పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 34 సంవత్సరాలున్న మహిళ మృతదేహం కొండలో రాళ్లపై పడిఉండడాన్ని గమనించి వీఆర్వో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా అదే ప్రాంతంలో వెతుకుతుండగా సుమారు 5 సంవత్సరాల ఓ పాప మృతదేహాన్ని కూడా సోమవారం పోలీసులు కొనుగొన్నారు. వీరిద్దరు తల్లీకూతుళ్లుగా పోలీసులు భావిస్తున్నారు. మహిళ పింక్ కలర్ చీర, నల్లని జాకెట్ ధరించి ఉంది. పాప తెల్లని డ్రస్సులో ఉంది.

ఎవరైనా ఆచూకీ తెలిస్తే తమకు ఫిర్యాదు చేయాలని తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. లేదా తాడిపత్రి తాలూకా పోలీస్‌స్టేషన్‌లోనైనా సమాచారం ఇవ్వవచ్చునని ఆయన తెలిపారు.

ఆలయ సమాచారం

కసాపురం

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళహారతి. మంగళవారాన్ని పురస్కరించుకుని మధ్యాహ్నం ఆలయం మూసివేత ఉండదు. సాయంత్రం స్వామివారిని ఒంటె వాహనంపై ఊరేగింపు నిర్వహిస్తారు. రాత్రి శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవ మూర్తులను పల్లకీలో కొలువుదీర్చి ప్రాకారోత్సవాన్ని నిర్వహిస్తారు.



ఖాద్రి

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 22న మంగళవారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం. 7.30 గంటల నుంచి 10 గంటల వరకు అభిషేకాలు. 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం.



మినీ లోకం



నేడు జేఎన్‌టీయూ సెర్చ్ కమిటీ సమావేశం

వైస్ చాన్సలర్ ఎంపిక ప్రక్రియ ప్రారంభం
ముగ్గురి పేర్లు సూచించనున్న కమిటీ

జేఎన్‌టీయూ: అనంతపురం జేఎన్‌టీయూ వైస్‌చాన్సలర్ ఎంపికకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. విజయవాడలోని హోటల్ డీమానర్‌లో సెర్చ్ కమిటీ మంగళవారం సమావేశం కానుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల కోసం సో మవారమే రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య విజయవాడకు చేరుకుని ఏర్పాట్లు పూర్తి చేశారు. కమిటీ సభ్యులయిన వర్సిటీ నామినీ ఆచార్య రామచంద్రరాజు, ప్రభుత్వ నామినీ ఆదిత్యనాథ్‌దాస్, యూజీసీ నామినీ డాక్టర్ షాహీద్‌జమీల్ సమావేశమై అర్హులైన ముగ్గురు అభ్యర్థుల పేర్లు ప్రభుత్వానికి నివేదించనున్నారు. అనంతరం ప్రభుత్వం గవర్నర్‌కు నివేదిస్తుంది. చివరగా గవర్నర్ ఆమోదంతో వీసీ ఎంపిక జరగనుంది.

వర్సిటీలో ఉత్కంఠ..

జేఎన్‌టీయూ నాలుగవ ఉపకులపతి(వీసీ)గా ఎవరిని ఎంపిక చేస్తారోననే ఉత్కంఠ వర్సిటీలో కొనసాగుతోంది. టీచింగ్ నుంచి నాన్ టీచింగ్ సిబ్బంది వరకూ నలుగురు ఎక్కడ గుమిగూడినా ఈ అంశంపైనే చర్చించుకుంటున్నారు. వర్సిటీ నంచేకాకుండా రాష్ట్రంలోని అన్ని వర్సిటీల నుంచి ఆశావాహ అభ్యర్థులు 42 మంది దరఖాస్తు చేసుకున్నారు. స్క్రీనింగ్ ప్రక్రియ ఇప్పటికే పూర్తికాగా.. మంగళవారం సెర్చ్‌కమిటీ ముగ్గురిని ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేదించనుం ది. అయితే స్థానికులకే కేటాయించాలని స్థానిక ఆచార్యులు కోరుతున్నారు. కొత్తవారు వస్తే వర్సిటీ గురించి తెలుసుకోవడానికి కొంత సమయం పడుతుందని, స్థానికులకు ఇస్తే వర్సిటీ అభివృద్ధికి వెంటనే కృషి చేయవచ్చునని అభిప్రాయపడుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ప్రభుత్వం ఇప్పటికే ఒక అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నామినీ నిర్ణయించిన అభ్యర్థే వైస్ చాన్సలర్‌గా ఎంపికయ్యే అవకాశముంటుందని భావిస్తున్నారు.

రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యం

ఎమ్మెల్సీ గుండుమల



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్: రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యమని, అందులో భాగంగానే ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆరోపించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్నతో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడారు. నంద్యాల ఎన్నికలు అభివృద్ధికి.. అవినీతికి మధ్య జరుగుతున్నాయని, ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారన్నారు. వైసీపీ నీతి మాలిన పనులకు పాల్పడుతోందని, జగన్ ఆరాచకాలు సృష్టిస్తూ పులివెందుల మార్క్ రాజకీయం ప్రవేశపెట్టి నంద్యాలలో గెలవాలని ప్రయత్నిస్తున్నారని, అయితే అది ఎప్పటికీ సాధ్యం కాదన్నారు. నంద్యాలలో వైసీపీ గెలుపొందితే జగన్ ముఖ్యమంత్రి అవుతారా? అని ప్రశ్నించారు. మూడేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షం బురదజల్లే కార్యక్రమం చేపడుతోందన్నారు. కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.40వేల కోట్లు ఖర్చుపెట్టి రైతన్నలను అన్నివిధాలా ఆదుకోవాలనే లక్ష్యంతో సీఎం ముందుకు సాగుతున్నారన్నారు. ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ రూ.3.50 లక్షల కోట్లు కాగా.. రూ.4వేల లక్షల కోట్ల అవినీతికి చంద్రబాబు పాల్పడ్డారంటూ జగన్ ఆరోపించడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ప్రజలు విజ్ఞులని, అవినీతి సొమ్ము తీసుకుని తెలుగుదేశం పార్టీకే ఓట్లువేశారని, నంద్యాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమన్నారు.

నేడు ఉపాధి పనులపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

అనంతపురం అర్బన్: ఉపాధి హామీ పథకం పనులపై మంగళవారం కలెక్టర్ వీరపాండ్యన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు డ్వామా పీడీ నాగభూషణం తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. జిల్లాలోని ఏపీడీలు, ఎంపీడీఓలు, ఏపీఓలు, జేఈలు పాల్గొనాలని ఆయన సూచించారు.

నేడు ఈ-ఆఫీస్‌పై విద్యాశాఖ సిబ్బంది, ఆపరేటర్లకు శిక్షణ : డీఈఓ

అనంతపురం అర్బన్: ఈ-ఆఫీస్ విధానంలో పైళ్ల అమలుపై మంగళవారం విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ఆపరేటర్లకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు డీఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు రెవెన్యూభవన్‌లో ప్రారంభమవుతాయన్నారు. విద్యాశాఖ ఏడీలు, సూపరింటెండెంట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, అన్ని మండలాల కంప్యూటర్ ఆపరేటర్లు తప్పనిసరిగా హాజరుకావాలని డీఈఓ కోరారు.



అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్న కమాండెంట్ జగదీశ్‌కుమార్

బెటాలియన్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కమాండెంట్

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లా కేంద్రంలోని పోలీస్ శిక్షణకళాశాల ఆవరణలో ఉన్న ఏపీఎస్పీ 14వ బెటాలియన్ కార్యాలయాన్ని ఆ బెటాలియన్ కమాండెంట్ జగదీశ్‌కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా ఆయన కార్యాలయంలోని ప్రతి విభాగాన్నీ సందర్శించారు. రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో కొందరు అధికారులు రికార్డులు సరిగా నిర్వర్తించకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక నుంచి రికార్డులు సరిగా మెయింటెయిన్ చేయాలని ఆదేశించారు. ఇదే సందర్భంలో కోయంబత్తూరులో ఇటీవల జరిగిన ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ శిక్షణశిబిరానికి బెటాలియన్ నుంచి పలువురు ఆర్ఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు వెళ్లిన విషయం తెలిసిందే. వారందరూ శిక్షణ ముగించుకుని సోమవారం తిరిగి బెటాలియన్‌కు చేరుకున్నారు. శిక్షణలో అత్యంత ప్రతిభ కనబరచి మెడల్స్ అందుకున్న వినయ్‌కుమార్‌రెడ్డి, పవన్‌కుమార్‌ను కమాండెంట్ అభినందించారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అందని అన్న సంజీవని...!

- **పట్టణాలకే పరిమితం**
- **మండల కేంద్రాల్లో ఏర్పాటుపై ప్రభుత్వ నిర్లక్ష్యం**
- **జనరిక్ మందులపై కొరవడిన ప్రచారం**
- **సిఫార్సు చేయని వైద్యులు**

అనంతపురం వైద్యం: పేదప్రజలకు తక్కువ ధరలకే మందులు అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న సంజీవని జనరిక్ మెడికల్ షాపుల నిర్వహణ జిల్లాలో అభాసుపాలవుతోంది. ప్రభుత్వ హామీలకు, ఆచరణకు పొంతన లేకుండా పోతోంది. మొదట్లో ఈ దుకాణాలను ప్రతి మండలంలోనూ ఏర్పాటు చేస్తామని చెప్పి.. కొన్నిచోట్ల మాత్రమే ఏర్పాటు చేసింది. దీంతో గ్రామీణ ప్రజలు ప్రైవేట్ దుకాణాల్లో మందులు కొనే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని 63 మండలాలకు గాను 16 మండలాల్లో మాత్రమే జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటు చేశారు. ఇందులో మొదటి విడతగా 10, రెండవ విడతగా 6 దుకాణాలు ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం పామిడి, బత్తలపల్లిలో ఫార్మాసిస్టులు లేని కారణంగా తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. జిల్లాలోని జనరిక్ మెడికల్ షాపుల్లో కొన్ని డీఆర్‌డీఏ, మరికొన్ని మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ఈ దుకాణాల్లో 30 నుంచి 90 శాతం వరకు రాయితీతో జనరిక్ మందులు విక్రయిస్తున్నారు. వాటిలో ఒక ఫార్మాసిస్టు, కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించి గౌరవవేతనంగా రూ.6 వేలు, రూ.4,500 చొప్పున చెల్లిస్తున్నారు. పేద ప్రజల సౌకర్యార్థం ఈ షాపులు ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా.. వాటిని సక్రమంగా నిర్వహించకపోవడం, సరిగా అవగాహన కల్పించకపోవడంతో పేదప్రజలకు అవి చేరువ కాలేకపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.

జనరిక్‌పై కొరవడిన ప్రచారం..

అన్న సంజీవని జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో అవి తమకు అందుబాటులో ఉన్నాయనే విషయమే చాలామందికి తెలియడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు హడావుడి చేసి ఈ షాపులు ప్రారంభించారే తప్ప.. తగిన ప్రచారం చేయడంలోనూ.. ప్రజలకు అవగాహన కల్పించడం లోనూ విఫలమయ్యారనే విమర్శలున్నాయి. ప్రధానంగా పట్టణాల్లో ప్రైవేట్ మెడికల్ షాపుల నిర్వాహకులు జనరిక్ మందులపై దుష్ప్రచారం చేస్తున్నారు. వాటివల్ల రోగాలు నయం కావని.. ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని వారు ప్రచారం చేస్తున్నారు. నిజానికి అలాంటి సమస్యలేవీ తలెత్తవని వైద్యులు చెబుతున్నారు. పారాసిటమాల్ ఒక స్ట్రిప్ ధర ప్రైవేట్ మెడికల్ షాపుల్లో రూ.15 ఉండగా.. జనరిక్ షాపుల్లో రూ.6లకే లభిస్తుంది. గ్యాస్ట్రిక్, బీపీ, షుగర్‌కు ఉపయోగించే మందులు కూడా బయటి మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తుండగా.. ఈ షాపుల్లో అవి చాలా తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఇంత తక్కువ ధరకు జనరిక్ మందులు లభిస్తున్నప్పటికీ ఇవి ప్రజలకు ఎందుకు చేరడం లేదు..? వివరికి ప్రభుత్వ వైద్యులు సైతం వాటిని ఎందుకు సిఫార్సు చేయడం లేదనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయని ప్రభుత్వం..

ప్రతి మండల కేంద్రంలో అన్న సంజీవని జనరిక్ మందుల షాపులు ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. కొన్ని ప్రాంతాలకే దాన్ని పరిమితం చేసింది. నిజానికి గ్రామీణ ప్రాంత ప్రజలకే వాటి అవసరం ఎక్కువగా ఉంది. ఎందుకంటే మలేరియా, టైఫాయిడ్, చికున్ గున్యా, డయేరియాతో పాటు పలు విషజ్వరాల బారిన వారే ఎక్కువగా పడుతుంటారు. దీనికితోడు గ్రామీణ ప్రాంతాల్లోనే నిరుపేదలు ఎక్కువగా ఉంటారు. కాబట్టి ఆ ప్రాంతాల్లోనే ముందుగా ఈ షాపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే కేవలం పట్టణ ప్రాంతాల్లోనే వాటిని ఎక్కువగా ఏర్పాటు చేయడంపై గ్రామీణ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ప్రజల సౌకర్యార్థం జనరిక్ మందుల షాపులను జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోనూ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం

- వెంకటేశ్వర్లు, పీడీ, డీఆర్‌డీఏ



ప్రభుత్వ అన్న సంజీవని జనరిక్ మందుల షాపుల ద్వారా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచేలా చూస్తాం. దీంతో పాటు జనరిక్ మందుల పై ప్రజలకు మరింత విస్తృతంగా అవగాహన కల్పించి అవసరమైన ప్రాంతాలు, మండలాలు, పలు ప్రభుత్వాస్పత్రుల్లో వాటి దుకాణాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. త్వరలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మరిన్ని అన్న సంజీవని జనరిక్ దుకాణాలు ఏర్పాటు చేసేలా చూస్తాం. ప్రభుత్వ వైద్యులు కూడా జనరిక్ మందులు రాసి ప్రజల్లో అవగాహన పెంపొందించాలి. బత్తలపల్లి, పామిడి దుకాణాలను కూడా త్వరలోనే వినియోగంలోకి తెచ్చేలా చూస్తాం.

మండల కేంద్రాల్లో ఏర్పాటు చేయాలి

- రామచంద్రారెడ్డి, పెద్దపప్పూరు



జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోనూ జనరిక్ మందుల షాపులు ఏర్పాటు చేయాలి..పట్టణ ప్రాంతాల్లో మాత్రమే వాటిని ఏర్పాటు చేస్తే పేదలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండేలా వాటిని ఏర్పాటుచేస్తే పేద ప్రజలు వినియోగించుకునే అవకాశం ఉంటుంది. దీనిపై స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరముంది.

పేదలకు అందుబాటులో లేవు

- వెంకటరెడ్డి, ఆత్మకూరు



పట్టణాల్లో అన్న సంజీవని మెడికల్ షాపులు ఏర్పాటు చేసి తక్కువ ధరలకే అందిస్తున్నప్పటికీ పేద ప్రజలు అక్కడికి వెళ్లి తెచ్చుకోలేకపోతున్నారు. ఎందుకంటే మండల కంటే చార్జీల ఖర్చులు ఎక్కువవుతున్నాయి. పైగా ఈ షాపులు ఉన్నట్లు చాలామందికి తెలియదు. వాటి గురించి ప్రచారం చేసి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి.

'ఇన్‌పుట్ సబ్సిడీలో అర్హులకు అన్యాయం'

కంబదూరు: అర్హులైన రైతులకు ఇంతవరకు ఇన్‌పుట్ సబ్సిడీ అందక కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని వైసీపీ మండల కన్వీనర్ గుద్దెల నాగరాజు తహసీల్దార్ రఫీక్ అహమ్మద్‌కు విన్నవించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో వైసీపీ నాయకులందరూ తరలివచ్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. పక్కా గృహాలు, ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో అధికారులు అర్హులైన వారికి న్యాయం చేయాలన్నారు. అర్హులైన రైతులకు అన్యాయం చేస్తే వైసీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వైసీపీ నాయకులు ములకనూరు గోవిందు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మా ఇంటి మహాలక్ష్మికి

మంగళం!



కంబదూరు స్త్రీ శక్తి భవనం

పథకం ఉందో లేదో తెలియక అయోమయంలో ప్రజలు - పేరు మార్పునకే పరిమితమైన వైనం

కంబదూరు: ఆడ బిడ్డను ఉన్నత చదువులు చదివించాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులను ప్రోత్సహించేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2013లో బంగారు తల్లి పథకం ప్రవేశపెట్టారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మా ఇంటి మహాలక్ష్మిగా పేరు మార్చారు. కాని పథకం ఎక్కడ అమలవుతుందో ఎవరికి తెలియడం లేదు. ఈ పథకానికి ప్రభుత్వం మంగళం పలికినట్లు తెలుస్తోంది. కేవలం పేరు మార్పులకే ఈ పథకం పరిమితమైంది. దీనిపై ఏఒక్క అధికారి కానీ.. పాలకులు కానీ ఊసెత్తడం లేదు.

పథకం ఉద్దేశం ఇదే : 2013 మే 1 తరువాత జన్మించిన ఆడపిల్లలకు ఈ పథకం వర్తిస్తుంది. కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలకు ఈపథకం పొందడానికి అర్హత ఉంది. ఆడపిల్ల పుట్టిన 21 రోజులోపు వెలుగు కార్యాలయంలో నమోదు చేసుకోవాలి. జనన సమయంలో రూ.2,500లు, 1-3 సంవత్సరాల వరకు ఏడాదికి రూ.1000లు, 3-5ఏళ్ల వరకు అంగన్‌వాడీ చదువుకు ఏడాదికి రూ.1500లు, 6 - 10ఏళ్ల వరకు 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకు ప్రాథమిక విద్య కోసం రూ. 2000లు, 11 - 13ఏళ్ల వరకు 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు మాధ్యమిక విద్య కోసం ఏడాదికి రూ. 2,500, 14-15ఏళ్ల వరకు 9, 10వ తరగతి చదువు కోసం ఏడాదికి రూ.3వేలు, ఇంటర్ చదువుకు ఏడాదికి రూ.3,500లు, డిగ్రీ చదివితే ఏడాదికి రూ.4వేలు ప్రకారం మొత్తం రూ. 55,000లు అందిస్తారు. ఇంటర్ ఉత్తీర్ణత అయితే రూ. 50వేలు, డిగ్రీ ఉత్తీర్ణత అయితే రూ.లక్షా 50వేలు ఇస్తారు. ఈ పథకం ఎంతో బాగున్నప్పటికీ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కనుమరుగైంది.

వెబ్‌సైట్ లాగిన్ కావడం లేదు

మా ఇంటి మహాలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే అందుకు సంబంధించిన వెబ్‌సైట్ ఓపెన్ కావడం లేదు. పథకం ఆశయం మంచిదే అయినా దాని గురించి అతీగతి లేదు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారి పరిస్థితి తెలుసుకుందామన్నా లాగిన్ అయ్యేందుకు వెబ్‌సైట్ ఓపెన్ కాక ఇబ్బంది పడుతున్నాం.

- నాగరాజు,
వెలుగు ఏపీఎం, కంబదూరు.

లోకల్ గైడ్
local guide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 50, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 40, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడె కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : జయజానకి నాయక, **వెంకటేశ్వర** : నేనే రాజు నేను మంత్రి, **నూర్‌ముబారక్** : ఫిదా


అధికారులతో మాట్లాడుతున్న ఈఈ

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను

వేగవంతం చేయండి

ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ సాంబశివరావు

కంబదూరు: ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ సాంబశివరావు తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీఓ శివారెడ్డి, తహసీల్దార్ రఫీక్ అహ్మద్‌ను కలిసి ఈ నిర్మాణాలను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకువాలని సూచించారు. మండలవ్యాప్తంగా 4,700వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కాగా, అందులో 1800 నిర్మాణ దశలో ఉన్నాయని, 615వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నీ రెండు రోజుల నుంచి లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం వందశాతం విజయం సాధించేందుకు స్థానిక అధికారులు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విపత్తుల సమయంలో యువత ముందుండాలి

కళ్యాణదుర్గం రూరల్: విపత్తులు సంభవించినప్పుడు, ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను కాపాడడంలో యువత భాగస్వామ్యం అవసరమని, అందులో భాగంగా ప్రాథమిక చికిత్సకు సంబంధించి అవగాహన ఎంతో ముఖ్యమని డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజన సంక్షేమ శాఖ వారి సహకారంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ విపత్తు స్పందన సర్వీసు శాఖ సంయుక్తంగా విపత్తు నిర్వహణ - ప్రథమ చికిత్స అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి, ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, తదితరులు పాల్గొన్నారు. అపార్ట్‌మెంట్లలో ఉన్న వారిని ఏవిధంగా రక్షించాలన్న దానిపై అగ్నిమాపక శాఖ అధికారులు ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రీజనల్ కోఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, ఎస్‌ఎఫ్‌ఓ చిన్నప్పయ్య, యువజన సంక్షేమ శాఖ ప్రతినిధి శ్రీనివాసులు, రెడ్‌క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్

'వాసవీమాత మందిరం కూల్చివేత అనైతికం'


ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న ఆర్యవైశ్యులు

కళ్యాణదుర్గం రూరల్: ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా హిందూపురం పట్టణం శ్రీనివాసనగర్‌లో శ్రీ వాసవి భజన మందిరం కూల్చివేయడం అనైతికమని ఆర్యవైశ్య సంఘ మాజీ జిల్లా అధ్యక్షుడు జయం పురుషోత్తం పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సోమవారం స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కేఎస్ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భజన మందిరాన్ని కూల్చివేయడం అప్రజాస్వామికమన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మేడం వేణుగోపాల్, ఏఆర్ భగవంతప్ప, టీకే. సుబ్రమణ్యం, కెజీఎస్ సత్యనారాయణ, జయం పణి, బొచ్చుపల్లి రాజు, తదితరులు వినతిపత్రం

ఆర్టీసీ బస్సులు సకాలంలో నడపడంలో డీఎం విఫలం

ఎస్ఐకు విద్యార్థి సంఘాల ఫిర్యాదు

కళ్యాణదుర్గం రూరల్: ఆర్టీసీ బస్సులను సకాలంలో నడపడంలో ఆర్టీసీ డీఎం విఫలమయ్యారని, ప్రజా సమస్యలను ఎన్నిసార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఎస్ఎఫ్ఐ, జీవీఎస్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఇందుకు సంబంధించి ఎస్ఎఫ్ఐ డివిజనల్ కార్యదర్శి అచ్యుత్‌ప్రసాద్, జీవీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు తిప్పానాయక్, బిక్కి హరి తదితరులు పట్టణ ఎస్ఐ శంకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులు సకాలంలో నడపక పోవడంతో ప్రయాణికులు బస్సు టాపులపై ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను చేరవేస్తే పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని, ఆర్టీసీ బస్సు టాపులపై ప్రయాణిస్తుంటే ఎందుకు చర్యలు చేపట్టడం లేదని, వెంటనే డీఎంతో ఈ సమస్యపై చర్చించి పరిష్కార మార్గం చూపాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ, జీవీఎస్ నాయకులు ఉన్నారు.


ఎస్ఐకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

కళ్యాణదుర్గం రూరల్: శ్రీ సరస్వతి విద్యామందిరాల పరిధిలో నిర్వహించిన జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభను కనబరిచారని శ్రీ సరస్వతి విద్యామందిరం ప్రధానాచార్యులు తిరుమలరావు పేర్కొన్నారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల కళ్యాణదుర్గం పాఠశాల కేంద్రంగా జిల్లాస్థాయి జ్ఞాన విజ్ఞాన మేళా(సైన్స్‌ఫేర్)ను నిర్వహించారు. ఇందులో మానవశరీరం, సంతులిత ఆహారం అనే అంశంలో కిరణ్ ప్రథమస్థానం, పర్యావరణం పరిశుభ్రత అంశంలో తాజుల్, హర్షిత అనే విద్యార్థులు ద్వితీయస్థానం, విజ్ఞాన శాస్త్రం పది ప్రయోగాలు అంశంలో సంధ్య ప్రథమస్థానం సాధించారన్నారు. వీరు సెప్టెంబరు 6, 7వ తేదీల్లో ప్రొద్దుటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.


వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రైతులకు ఉచితంగా ఉలవలు పంపిణీ

కంబదూరు: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీలో భాగంగా మంగళవారం నుంచి ఈనెల 26వరకు రైతులకు ఉచితంగా వందశాతం రాయితీతో ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారిణి సరస్వతి, ఏఈఓ శివలు సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. 22న నూతిమడుగు, రాంపురం, గూళ్యం, 23న కర్తనపర్తి, రాళ్లఅనంతపురం, రాళ్లపల్లి, 24న పాళ్లూరు, కురాకులపల్లి, ములకనూరు, 26న చెన్నంపల్లి, తిమ్మాపురం, కంబదూరు పంచాయతీలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒక హెక్టార్లుకు ఒక్కొక్క రైతుకు 25 కేజీల ఉలవల బస్తాను వందశాతం రాయితీతో అదజేయడం జరుగుతుందని, కావున రైతులందరూ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు నకళ్లను వ్యవసాయ కార్యాలయంలో అందజేసి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పొలాల్లో వేరుశెనగ పంట వేయని రైతులకు మాత్రమే ఈ ప్రత్యామ్నాయ విత్తనాలను అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ విషయాన్ని గుర్తుంచుకుని అధికారులకు సహకరించాలని కోరారు.

టెక్నికల్ అసిస్టెంట్ సస్పెన్షన్?

బ్రహ్మసముద్రం: మండలంలో ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జునను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. మండలంలోని పాలవెంకటాపురం పంచాయతీ పరిధిలోని అమ్మవారి వంకలో బ్లాంక్ ప్లాంటేషన్ వర్క్ ఐడినెంబర్ 70141, నంజాపురం రోడ్డులో బ్లాంక్ ప్లాంటేషన్ వర్క్ ఐడి నెంబర్ 70142లో బ్లాంక్ ప్లాంటేషన్ చేపట్టేందుకు రూ. 63,954 నిధులను డ్రా చేయడం జరిగింది. అక్కడ మొక్కలు నాటకుండానే ఎంబుక్‌లో రికార్డు చేసి ఏపీఓకు తెలియకుండానే నిధులను డ్రాచేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పీడీ నాగభూషణం టెక్నికల్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేస్తూ స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఎంపీడీఓ మాత్రం తాత్కాలికంగా వేతనాన్ని నిలిపివేసినట్లు జారీ చేశారన్నారు. అక్రమాలపై వారం రోజుల్లో విచారణ చేసి నివేదికను ఇవ్వాలని ఆదేశాలు అందాయి.

రాయదుర్గం సమాచారం

మట్టి విగ్రహాలనే వినియోగిద్దాం

రాయదుర్గంటౌన్ : వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జేవీవీ జిల్లా కార్యదర్శి నాదే అలీ కోరారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో పీఓపీ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పాటు అర్సెనిక్‌డేజ్ వంటి లోహాలు ఉపయోగించడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, విద్యార్థులు, జేవీవీ సభ్యులు పాల్గొన్నారు.

చిక్కణ్ణేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కణేకల్లు : శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా చిక్కణ్ణేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు యర్రిస్వామి, ఉమేష్ ఆధ్వర్యంలో ఉదయమే కుంకుమార్చన, పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూలతో మూల విరాట్‌ను అలంకరించారు. సాయంత్రం పల్లకిలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తాదులకు తీర్థ ప్రసాద వినియోగంతో పాటు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రసాదరెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.


చిక్కణ్ణేశ్వరస్వామి

అభ్యసన సామర్థ్యాలపై టెలికాన్ఫరెన్స్

కణేకల్లు : విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడంతో పాటు జాతీయ అచీవ్‌మెంట్ సర్వేపై సోమవారం ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌కు మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు హాజరయ్యారు. వీరికి తెలుగు, గణితం, ఈవీఎస్ సబ్జెక్టులలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఏవిధంగా పెంపొందించాలనే విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో బసవరాజుగౌడ్, ఎమ్మార్సీ వెంకటేశులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

బొమ్మనహాళ్ : అమావాస్య సందర్భంగా నేమకల్లు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉదయం నుంచి స్వామివారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన అనంతరం స్వామివారిని వెన్నతో అలంకరించారు. అనేక మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అమావాస్య సందర్భంగా బొమ్మనహాళ్ వీరభద్ర స్వామి, గురుదత్తాశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహకులు, అర్చకులు మహామంగళహారతి ఇచ్చారు.


ఆంజనేయస్వామి

రోడ్డు ప్రమాదానికి కారకుడైన వ్యక్తి అరెస్టు

రాయదుర్గంటౌన్: బొమ్మక్కపల్లి సమీపంలో జూలై 31వ తేదీ జరిగిన రోడ్డు ప్రమాదానికి కారకుడైన ముద్దాయి సాకె వీరనారప్ప (28) సోమవారం సీఐ చలపతిరావు అరెస్టు చేశారు. ద్విచక్రవాహనంలో వెళుతున్న ఓబిరెడ్డి, దేవేంద్రరెడ్డిలను ఆటో నడుపుతున్న సాకే వీరనారప్ప ఢీ కొనడంతో ప్రమాదం జరిగి వారిరువురు మృతి చెందారు. ఈ కేసులో సాకే వీరనారప్పను అరెస్టు చేశారు.

ఘర్షణ కేసులో ముగ్గురు అరెస్టు

రాయదుర్గంటౌన్: ఒకరిపై మరొకరు దాడి చేసుకున్న ఘర్షణ కేసులో సోమవారం సీఐ చలపతిరావు బొమ్మంతరాజు, జంగమనాయుడు, వన్నూరుస్వామిలను అరెస్టు చేశారు. జూలై 22వ తేదీన కొండాపురం గ్రామంలో భూవివాదం కేసులో చిన్నాన్న, పెదనాన్న కుమారులు గొడవ పడ్డారు. బొమ్మంతరాజును జంగమనాయుడు, వన్నూరుస్వామిలు దాడి చేసి గాయపరిచారు. అదేవిధంగా జంగమ నాయుడు, వన్నూరుస్వామిలపై బొమ్మంతరాజు దాడి చేసి గాయపరచినట్లు కేసులు నమోదయ్యాయి. ఒకరిపై మరొకరు దాడి చేసుకున్న కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

11 మంది రౌడీషీటర్ల బైండోవర్

రాయదుర్గంటౌన్: వినాయక చవితి, దుగ్గిలమ్మ జాతర సందర్భంగా 11 మంది రౌడీషీటర్లను ఎస్ఐ మహానంది అరెస్టు చేసి తహసీల్దార్ నాగరాజు ముందు బైండోవర్ చేశారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలో భాగంగా రౌడీ షీటర్లను అదుపులోకి తీసుకుని బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అర్హులకు మాత్రమే విత్తన పంపిణీ : ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం రూరల్: అర్హులైన రైతులకు మాత్రమే వందశాతం రాయితీ కింద ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీచేయాలని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, ఏడీఏ రవిశంకర్, జడ్పీటీసీ కొల్లాపుర్ప, ఎంపీపీ మంజులా కొల్లప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం వందశాతం రాయితీతో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. అర్హులైన రైతులకు మాత్రమే అందాలని, ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా పంపిణీ చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ప్రత్యామ్నాయ విత్తనాలైన ఉలవలు, అలసందులు, పెసలు పంపిణీచేస్తామని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడీఏ రవిశంకర్ మాట్లాడుతూ ఎటువంటి పంటలు సాగుచేయని రైతులకు ఐదు ఎకరాల వరకు ఉలవలు 50కేజీలు, అలసందులు 25కేజీలు, పెసలు 8కేజలు పంపిణీచేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మంగళవారం చాపిరి, హులికల్లు గ్రామాల రైతులకు విత్తన పంపిణీ చేపడుతామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి జగదీష్, ఎంపీఈఓలు పాల్గొన్నారు.


విత్తనాలు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే ఉన్నం

గ్రామాల్లో పర్యటిస్తున్న వైద్య బృందాలు

కంబదూరు: మండలంలో వ్యాధులు ప్రబలుతుండడంతో ఆయా గ్రామాలకు వైద్య శాఖ పరుగులు తీస్తోంది. ముందస్తుగా వైద్య సిబ్బంది వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి రోగాల నివారణకు ఆయా గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు. సోమవారం జిల్లా వైద్యశాఖ అధికారులు పలు గ్రామాల్లో పర్యటించారు. జిల్లా మలేరియా అధికారి దోశారెడ్డి, ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ సుజాత, జిల్లా ఎంపీహెచ్ఈఓ లక్ష్మన్న, మలేరియా సబ్‌యూనిట్ అధికారి అబ్దుల్ మునాఫ్‌లు ఒక బృందంగా ఏర్పడి ఆయా గ్రామాల్లో పర్యటించారు. ముందుగా జెక్కిరెడ్డిపల్లిని సందర్శించి జ్వరాలు తగ్గాయా లేదా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు రోగుల రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం అనంతపురం ల్యాబ్‌కు పంపించారు. అదేవిధంగా కుర్లపల్లిలో కూడా వైద్య శిబిరం నిర్వహించి వైద్య చికిత్సలు అందజేసి మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా కంబదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓపీని కూడా పరిశీలించారు. రోగులకు మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని అక్కడే ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రంగవేణి, ఎంపీహెచ్ఈఓలు కుమార వెంకటేశ్వర్లు, హుసేన్‌సాబ్, పీహెచ్ఎన్ రాజేంద్రమ్మ, సూపర్‌వైజర్ సత్యనారాయణ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కుర్లపల్లిలో చికిత్సలు చేస్తున్న వైద్యులు

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించాలంటూ రాస్తారోకో

కుందుర్పి: మండల కేంద్రంలో మూతబడ్డ ఆర్డీటీ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించాలంటూ అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. గ్రామంలో ప్రజల సౌకర్యార్థం కోసం ఏర్పాటుచేసిన ఆర్డీటీ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించాలంటూ నినాదాలు చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించారు. వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభించే వరకు కదిలేది లేదని భీష్మించారు. లక్షలు వెచ్చించి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆర్డీటీ ఏర్పాటు చేసి పంచాయతీకి అప్పగిస్తే వారు నీటిని విడుదల చేయడం ఏమిటని ప్రశ్నించారు. స్పందించిన ఎంపీడీఓ నాగరాజు, తహసీల్దార్ రమేషన్‌లు వారితో మాట్లాడుతూ సర్పంచ్‌తో చర్చించి ఆర్డీటీ వాటర్ ప్లాంట్‌ను పునః ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు

కుందుర్పి: మండల పరిధిలోని అపిలేపల్లిలో సోమవారం కురిసిన వర్షానికి నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామంలో ఆర్ అండ్‌బీ రోడ్డు మంజూరైంది. రోడ్డు నిర్మాణం చేపట్టినా డ్రైనేజీలు ఏర్పాటుచేయకపోవడంతో వర్షపు నీరంతా ఇళ్లలోకి చేరుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. తిప్పేస్వామి అనే రైతు ఇంట్లోకి వర్షపు నీరు చేరడంతో ఇంట్లోని వస్తువులు తడిసి ముద్దయ్యాయి.


ఇళ్లలోకి చేరుతున్న వర్షపు నీరు

పొగరహిత రాష్ట్రమే లక్ష్యం

శెట్టూరు: పొగలేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు కృషిచేద్దామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫిరోజ్‌ఖాన్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కనుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ నిర్వాహకులు మర్రిస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

శెట్టూరు: మండల పరిధిలోని బొచ్చుపల్లిలో పీరాసాబ్ (42) ఆదివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందాడు. వారి కుటుంబానికి చంద్రన్న బీమా పథకంలో భాగంగా తక్షణ సాయం కింద రూ.5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కవిత, సర్పంచ్ మల్లేశప్ప, ఎంపీటీసీ రామప్ప, మండల కన్వీనర్ తిప్పారెడ్డి, టీడీపీ నాయకులు గురుప్రసాద్, చిత్తప్ప, ఎంపీటీసీ నాగరాజు, ఆదిశేషు, రంగనాథ శెట్టి, చంద్ర తదితరలు పాల్గొన్నారు.

నేడు ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

బ్రహ్మసముద్రం: ప్రత్యామ్నాయ పంటలను సాగుచేసేందుకు రైతులకు వంద శాతం రాయితీతో విత్తనాలను పంపిణీచేస్తున్నట్లు ఏఈఓ ఆంజినేయులు తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలైన ఉలవ విత్తనాలను పంపిణీచేస్తామని, మంగళవారం ఎరడికెర గ్రామానికి చెందిన రైతులకు పంపిణీ చేస్తామన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద సోమవారం రైతులకు ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలైన ఉలవ, పెసర, కందులను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ఏడీఏ రవి శంకర్, ఏఓ దిలీప్‌కుమార్, జడ్పీటీసీ కవిత, మండల కన్వీనర్ తిప్పారెడ్డి, టీడీపీ నాయకులు గురుప్రసాద్, చిత్తప్ప, ఎంపీటీసీ నాగరాజు, రంగనాథశెట్టి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహన

బ్రహ్మసముద్రం: మండలంలోని సంతేకొండాపురం గ్రామంలో లబ్ధిదారులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఈఓఆర్డీ ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం గ్రామంలోకి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేసుకోవాలని, బిల్లులను కూడా సకాలంలో అందజేస్తున్నామన్నారు. పరిశుభ్రత పాటించకపోతే రోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నందిని, తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి

శెట్టూరు: మండలవ్యాప్తంగా రైతులు సాగుచేసిన పంటల వివరాలను ఈ క్రాప్ ద్వారా పకడ్బంధీగా నమోదు చేయాలని సీపీఐ నాయకులు మహదేవ, నరసింహులు మీకోసంలో తహసీల్దార్ సుబ్రమణ్యంను కోరారు. రైతులు ఏయే పంటలు సాగు చేశారో నమోదు చేసి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు.

ఇరానీ గ్యాంగ్ మకాం

(మొదటి పేజీ తరువాయి)

మహిళలున్నారు. ఒంటరిగా నడిచి వెళ్లాలంటేనే జంకే పరిస్థితి కనిపిస్తోంది. పట్టపగలే ఈముఠా తన చేతివాటం ప్రదర్శిస్తోంది. నగరంలో సోమవారం పట్టపగలు జరిగిన ఓ సంఘటన ఇందుకు అద్దం పడుతోంది. అరవిందనగర్‌లో నివాసముంటున్న సుందరమ్మ అనే వృద్ధురాలు నడుచుకుంటూ వెళుతుండగా.. ద్విచక్రవాహనం(పల్సర్)పై వేగంగా వచ్చిన ఇద్దరు యువకులు ఆమె మెడలోని ఏడు తులాల బంగారు గొలుసు లాక్కుపోయారు. ఈ క్రమంలో ఆమె కిందపడి తీవ్రంగా గాయపడింది. వెంటనే చికిత్స నిమిత్తం ఆమెను అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతోంది. దీన్నిబట్టి చైన్‌స్నాచర్ల దురాగతం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

పది రోజులుగా వరుస చైన్‌స్నాచింగ్‌లు..

నగరంలో వరుస చైన్‌స్నాచింగ్‌లు ప్రజలను, ముఖ్యంగా మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. మహిళలు ఒంటరిగా వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. పగటిపూట కూడా చైన్‌స్నాచర్లు వదలడం లేదు. ముఖ్యంగా నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతాలను ఈ ముఠా తమ కార్యకలాపాలకు సురక్షితప్రాంతాలుగా మార్చుకుంది. వాటినే అడ్డాగా చేసుకుని చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతోంది.

నగరంలోని రాంనగర్, అరవిందనగర్, షిరిడీనగర్‌తో పాటు రిజిస్ట్రార్ కార్యాలయ పరిసర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని చైన్‌స్నాచర్లు తమ చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలోనే పది రోజులుగా వరుసగా చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నారు.

వరుస సంఘటనలిలా...

- రాంనగర్‌కుచెందిన అనితా లక్ష్మి అనే మహిళ అదే కాలనీలోని ఆంధ్రాబ్యాంకు వద్ద నడుచుకుంటూ వెళుతుండగా పల్సర్ వాహనంలో వచ్చిన ఇద్దరు యువకుల్లో ఒకరు ఆమె మెడలోని ఒకటిన్నర తులం బంగారు గొలుసు లాక్కెళ్లారు.
-మారుతీనగర్‌లో నివాసముంటూ రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలోని పెద్దమ్మ గుడిలో పూజారిగా పనిచేసే పద్మావతి పూజలు ముగించుకుని ఇంటికి తిరిగి వెళుతుండగా బైక్‌పై వచ్చిన దుండగులు ఆమె మెడలోని మూడు తులాల బం గారు గొలుసు తెంపుకునిపోయారు.
- రాంనగర్‌కు చెందిన తులశమ్మ అనే మహిళ అదే ప్రాంతంలోని పార్క్ సమీపంలో నడిచి వెళుతుండగా... హోండా యాక్టివాలో వచ్చిన యువకులు ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసు లాక్కుపోయారు.
- రామ్‌నగర్‌కే చెందిన గొల్ల గోవిందమ్మ అనే మహిళ తన ఇంటి ముందుండ గా.. బైక్‌పై వచ్చిన దుండగులు ఆమె మెడలోని 2 తులాల బంగారు చైన్‌ను తెంపుకునిపోయారు.
- రామ్‌నగర్‌లోని రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో ఓ యువతి నడుచుకుంటూ వెళుతుండగా ఆమె మెడలోని మూడు తులాల గొలుసు లాక్కెళ్లేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఆమె కేకలు వేయడంతో దుండగులు పరారయ్యారు. అంతకుముందు రోజు రాంనగర్‌లోనే ఓ మహిళ మెడలోని 2తులాల గొలుసును దుండగులు తెంపుకుపోయారు.
- రామచంద్రనగర్‌లోని షిరిడీనగర్‌లో ఓ మహిళ తన స్కూటీలో ఇంటికెళుతుండగా ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగులు ఆమె మెడలోని బంగారు గొలుసు తెంపుకుపోయారు. ఈ క్రమంలో ఆమె కిందపడడంతో గాయాలయ్యాయి.
- తాజాగా అరవిందనగర్‌లో పట్టపగలు ఓ వృద్ధురాలి మెడలోని ఏడు తులాల బంగారు గొలుసు లాక్కుపోయారు. దుండగులు గొలుసును బలంగా లాగడంతో ఆమె కిందపడిపోయింది. దీంతో ఆమె తలకు గాయాలయ్యాయి.

ఇరానీ గ్యాంగ్ పనే..

వరుస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్నది ఇరానీగ్యాంగేనని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. సోమవారం మధ్యాహ్నం అరవిందనగర్‌లో సుందరమ్మ అనే వృద్ధురాలి మెడలో గొలుసు లాక్కునిపారిపోయిన ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆ ప్రాంతంలోని సీసీ ఫుటేజీలను పరిశీలించారు. గుంతకల్లుకు చెందిన ఇరానీ గ్యాంగ్ సభ్యులు ఆమె మెడలోని గొలుసు లాక్కెళ్లినట్లు గుర్తించారు. ఆ దిశగా ఇరానీగ్యాంగ్‌పై పోలీసులు దృష్టి సారించారు.

బయటికి వెళ్లాలంటేనే భయంగా ఉంది

- వనజాక్షి, గృహిణి, రామ్‌నగర్

రామ్‌నగర్‌లో వరుసగా మహిళల మెడల్లోని గొలుసులు లాక్కుపోతుంటే భ యం వేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో అత్యవసర పనులపై ఒంటరిగా బయటికి వెళ్లాలంటేనే భయంగా ఉంది. మా ప్రాంతంలోనే నలుగురు మహిళల మెడల్లోని గొలుసులు లాక్కుపోయారు. పత్రికల్లో ఆ వార్తలు చూసినప్పుడు బయటికి వెళ్లాలంటేనే భయమేస్తోంది.

ఆ దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- నాగేశ్వరి, ఉద్యోగిని, సాయినగర్

మహిళల మెడల్లోని గొలుసులు లాక్కెళ్లిన సంఘటనలు వింటుంటే భయం వేస్తోంది. గొలుసు లాగినప్పుడు కిందపడి తల పగిలి ప్రాణాలు పోతే పరిస్థితి ఏమిటి? పోలీసులు గొలుసు దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే మహిళలు ఒంటరిగా బయటికి రాలేని పరిస్థితి ఏర్పడుతుంది.

ప్రత్యేక బృందాలతో నిఘా

- మహబూబ్‌బాషా, ఇన్‌చార్జి డీఎస్పీ

జిల్లా కేంద్రంలో చైన్‌స్నాచర్ల ఆటకట్టించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. నగర సీఐల ఆధ్వర్యంలో ఎనిమిది బృందాలతో పాటు 24మంది బ్లూ కోట్స్ సిబ్బంది గస్తీలో నిమగ్నమయ్యారు. చైన్‌స్నాచింగ్ ముఠాల ఆగడాలు నియంత్రించి ప్రజలకు భరోసా కల్పిస్తాం.

తమాషాగా ఉందా? ప్రాణాలంటే లెక్కలేదా.?

- విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

ప్రసవాల్లో నిర్లక్ష్యం తగదు - సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్

అనంతపురం వైద్యం: 'ఏం తమాషాగా ఉందా?.. మనుషుల ప్రాణాలంటే లెక్కలేదా..?' అంటూ వైద్యులపై సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్ మండిపడ్డారు. 'వైద్యుల నిర్లక్ష్యమే ప్రాణాలు తీసింది..' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఆర్ఎంఓ లలిత, గైనిక్ విభాగం హెచ్ఓడీ షంషాద్‌బేగంతో కలిసి ఆస్పత్రిలోని లేబర్‌వార్డు, ఎంఎం వార్డును సో మవారం ఆయన పరిశీలించారు. వార్డులో వైద్యుల పనితీరు.. గర్భిణీలు, రోగులకు అందించే వైద్యసేవలు.. వసతులు.. ఆదివారం జరిగిన సంఘటనపై ఆరా తీశారు. కొందరు వైద్యులు..వైద్యసిబ్బంది పనితీరు సక్రమంగా లేదంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచు రితమవుతున్నా వైద్యులు తమ పనితీరు మార్చుకోకపోతే ఎలా? అని నిలదీశారు. సురక్షింతంగా ప్రసవాలు చేసి మాతాశిశు మరణాలు నివారించాలన్నారు. పడకల కొరత ఉన్నమాట వాస్తవమేనని, త్వరలోనే చిన్నపిల్లల వార్డును మూడవ అంతస్తులోకి మార్చి.. గైనిక్ విభాగానికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఆస్పత్రిలోని పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు మెరుగైన వైద్యసేవలు, వసతులు కల్పించాలని అదేశించారు. లేబర్‌వార్డులో పడకల కొరత ఉండడంతో కొంతమంది బాలింతలను పైవార్డులోకి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు వైద్యసేవలందించడంలో వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

చిన్నపిల్లల వార్డు తరలింపుపై సమావేశం

చిన్నపిల్లల వార్డును మూడవ అంతస్తులోకి మార్చి.. ప్రస్తుత వార్డును గైనిక్ విభాగానికి కేటాయించేందుకు ఆయా విభాగాల హెచ్ఓడీలు, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు, అడిషనల్ డీఎంహెచ్ఓ పద్మావతి తదితరులతో సూపరింటెండెంట్ జగన్నాథ్ తన చాంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి చర్చించారు. 24గంటలూ తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, మహాప్రస్థానం వాహనాలు ఆస్పత్రిలో అందుబాటులో ఉండాలని ఆయా వాహనాల ఇన్‌చార్జిలను అదేశించారు. ఆస్పత్రిలో రోగులు మృత్యువాత పడినా సకాలంలో మహాప్రస్థానం సేవలందడం లేదని సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా అందుబాటులో లేకపోతే తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు శుభవార్త

ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులుగా పనిచేస్తున్న వారికిది శుభవార్త. ఇంతకాలం వారు ఎలాంటి గుర్తింపూ లేక అనేక ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా వారికి చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తూ మంగళవారం టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయనున్నట్లు విజయవాడలో సోమవారం నిర్వహించిన సమావేశంలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ వెల్లడించారు. దీంతో జిల్లాలో సుమారు 1100మంది ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ నిర్ణయంతో బాధిత వైద్యుల్లో అనందం వ్యక్తమవుతోంది. జీవోలో భాగంగా ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు 6 నెలలు పాటు మెడికల్ కళాశాలలో శిక్షణతో పాటు మూడు నెలల పాటు ప్రభుత్వాస్పత్రిలో శిక్షణ, మరో మూడు నెలల పాటు 105 చంద్రన్న సంచార వైద్య చికిత్స వాహనాల్లో ప్రజలకు వైద్యసేవలందించే అవకాశం కల్పించనున్నారు. ఆ తరువాత పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి ప్రజలకు వైద్యసేవలందించేలా తగిన గుర్తింపు ఇవ్వనున్నారు. మొత్తమ్మీద కామినేని ప్రకటనతో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల చిరకాల కోరిక నెరవేరనుంది.

గుడ్డు గోడు

- రవాణాపై కాంట్రాక్టర్ తికమక
- వారం వారం పంపిణీ అస్తవ్యస్తం
- సకాలంలో పాఠశాలలకు చేరని వైనం
- మధ్యాహ్న భోజన మెనూలో మాయ
- అయోమయంలో అక్షయపాత్ర, ఇస్కాన్



బుక్కరాయసముద్రం మండలం రేకులకుంటలో ఒకరోజుకు సరిపడా ఉన్న గుడ్లు

అనంతపురం అర్బన్: మధ్యాహ్న భోజనం గుడ్ల సరఫరాలో గందరగోళం కొనసాగుతోంది. పాఠశాలలకు నిర్ణీత సమయానికి వాటిని సరఫరా చేసే విషయమై కాంట్రాక్టర్ తికమకపడుతున్నారు. దీంతో వారం వారం వాటి పంపిణీ అస్తవ్యస్తంగా మారుతోంది. సకాలంలో కోడిగుడ్లు పాఠశాలలకు చేరకపోవడంతో మ ధ్యాహ్న భోజన మెనూలో మాయ చేయాల్సివస్తోంది. అక్షయపాత్ర, ఇస్కాన్ సం స్థల పరిస్థితి మరింత అయోమయంగా మారింది. వెరసి పిల్లలకు గుడ్లు లేవు.. పండ్లు కూడా లేకుండాపోయాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసం ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తోంది. పదేళ్ల క్రితం ఇది ప్రారంభమయింది. పటిష్టంగా అమలు చేసేందుకు అనేక సంస్కరణలు తీసుకు వస్తున్నారు. తాజాగా కోడిగుడ్డు విషయంలోనూ ప్రభుత్వం కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. గతంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీలు గుడ్లు కొనుగోలు చేసి వారానికి రెండుసార్లు పిల్లలకు అందించేవి. ప్రస్తుతం భోజనం బిల్లు ధర పెంచి వారానికి మూడు గుడ్లు అందించాలని ఉత్తర్వులు విడుదల చేశారు. గత విద్యాసంవత్సరం చివరలో ఈ ఉత్తర్వులు వచ్చినా ఏజెన్సీల నుంచి వ్యతిరేకత రావడంతో అమలు కాలేదు. ఈ నేపథ్యంలో కోడిగుడ్ల సరఫరా బాధ్యతను కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఆయన ద్వారానే నేరుగా పాఠశాలలకు గుడ్లు సరఫరా చేయించేందుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు నెల నుంచే ఈ ప్రక్రియ మొదలైంది.

గుడ్డు రవాణాపై గందరగోళం..

కాంట్రాక్టర్ ద్వారా గుడ్డు సరఫరా గందరగోళంగా మారింది. జిల్లాలో 3,798 పా ఠశాలలకు కోడిగుడ్లు నేరుగా సరఫరా చేయాల్సి ఉంటుంది. ఇందులో 2,708 ప్రాథమిక పాఠశాలలు, 551 ప్రాథమికోన్నత పాఠశాలలు, 539 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 3,28,904 మంది విద్యార్థులు ఉన్నట్లు అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి. వారందరికీ వారానికి మూడు గుడ్లు చొప్పున నెలకు 12 గుడ్లు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఇంత పెద్దఎత్తున కోడిగుడ్లు సరఫరా చేయడం కాంట్రాక్టర్‌కు కష్టంగా మారినట్లు తెలుస్తోంది. మారుమూల గ్రామాలకు వెళ్లి సమయానికి వాటిని అందించలేకపోతున్నారు. ఒకవేళ వెళ్లినా అప్పటికే పాఠశాలల సమయం ముగుస్తుండడంతో టీచర్లు అందుబాటులో ఉండడం లేదు. దీంతో మళ్లీ ఆయా పాఠశాలలకు వెళ్లి గుడ్లు సరఫరా చేయడానికి కాంట్రాక్టర్ ఆసక్తి చూపడం లేదు. దీనివల్ల వారం వారం జిల్లాలోని అనేక పాఠశాలలకు గుడ్లు చేరడం లేదు. ఈనెలలో అత్యధిక పాఠశాలలకు 8వ తేదీ నుంచి గుడ్లు అందినట్లు టీచర్లు చెబుతున్నారు. దీనివల్ల వచ్చిన గుడ్లను తొలివారానివి కూడా కలుపుకుని రోజూ పిల్లలకు అందించినట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు. రెండు వారాల గుడ్ల సమయం ముగిసినా మూడవ వారం గుడ్లు పాఠశాలలకు ఇంకా చేరలేదు.

గుడ్డు నాణ్యతపైనా విమర్శలు..

కోడిగుడ్ల నాణ్యతపైనా విమర్శలు వినిపిస్తున్నాయి. గుడ్డు కోసం మధ్యాహ్న భోజనం బిల్లులో రోజుకు రూ.2.35లు చొప్పున కేటాయించాల్సి ఉంటుంది. ఈ లెక్కన వారంలో ఆరు రోజులకు రూ. 14.10లు అవుతుంది. అంటే ఒక్కో కోడిగుడ్డు రూ. 4.70లు పడుతుంది. ప్రభుత్వం గుడ్డు ధర బాగా కేటాయించినట్లు కనిపిస్తోంది. అయితే వాటిని పాఠశాలలకు సరఫరా చేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టు నిబంధనల మేరకు ప్రతి గుడ్డు 45 గ్రాముల నుంచి 50 గ్రాముల మధ్య బరువు ఉండాలి. కానీ చాలా పాఠశాలలకు చిన్న గుడ్లు సరఫరా చేసినట్లు ఉపాధ్యాయవర్గాల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంకోవైపు సరఫరాలో కొన్ని గుడ్లు పగిలిపోయివస్తున్నాయి. వాటిని ఏ విధంగా లెక్కించాలో అర్థంకాక జుట్టు పీక్కుంటున్నారు. అధికారులు మాత్రం పరిశీలించి పగిలి ఉన్నా.. చెడిపోయి ఉన్నా.. తిరిగి ఇవ్వాలంటున్నారు. ఒకేసారి వచ్చిన గుడ్లను పరిశీలించి తీసుకోవడం అంత సులభం కాదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

అయోమయంలో అక్షయ పాత్ర, ఇస్కాన్

కొన్ని మండలాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించారు. డీ హీరేహాళ్ మండలంలోని 13 పాఠశాలలకు అక్షయపాత్ర సంస్థ మధ్యా హ్న భోజనం అందిస్తోంది. ఈ పాఠశాలల్లో 2174 మంది విద్యార్థులు చదువుతున్నారు. అలాగే అనంతపురం, అనంతపురం రూరల్, బుక్కరాయసముద్రం మండలాల్లోని 65 పాఠశాలల పిల్లలకు ఇస్కాన్ సంస్థ మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ఈ పాఠశాలల్లో అధికారిక లెక్కల ప్రకారం 9,204 మంది విద్యార్థులున్నారు. ఈ రెండు సంస్థలూ ముందు నుంచి పిల్లలకు కోడిగుడ్ల బదులు అరటిపండ్లు అందిస్తూ వస్తున్నాయి. కానీ కొత్త నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాలలో పిల్లలకు వారానికి మూడు గుడ్లు అందించాలని, ఇందుకోసం రోజుకు రూ. 2.35లు బిల్లులో మినహాయింపు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈ రెండు సంస్థల పరిస్థితి అయోమయంగా మారింది. జిల్లా విద్యాశాఖాధికారులు సైతం నూతన నిబంధనల మేరకు కాంట్రాక్టర్‌ద్వారా కోడిగుడ్లు తీసుకుని పిల్లలకు అందించాలని సూచించారు. ఇందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూసుకోవాలని ఆదేశాలు జరీచేశారు. కానీ ఇంత వరకూ ఆ సంస్థలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ఈ మూడు మండలాల్లోని పిల్లలకూ అటు పండూ పోయింది... ఇటు గుడ్డూ అందడం లేదని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా కోడిగుడ్ల సరఫరాలో గందరగోళం నెలకొంది.

మాకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటాం: చంద్రలీల, ఏడీ, విద్యాశాఖ

కోడిగుడ్ల సరఫరా బాధ్యత కాంట్రాక్టర్ నిర్వహిస్తున్నారు. తొలినెల కాబట్టి ప్రణాళిక లేకపోవడం వల్ల పాఠశాలలకు సకాలంలో సరఫరా చేయలేకపోయినట్లు మా దృష్టికి వచ్చింది. వచ్చే నెల నుంచి సక్రమంగా అందించేందుకు ఆదేశాలు జారీ చేశాం. మాకు కోడిగుడ్ల విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. ఏమైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుని ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చూస్తాం. ఇందుకు ఎంఈఓలు, హెచ్‌ఎంలు సహకరించాలి.

పోలీసుల ఆదుపులో ఏటీఎం కార్డుల మార్పిడి దొంగ

గుత్తి: పట్టణంలోని ఎస్‌బీఐ శాఖ వద్దగల ఏటీఎంలో ఏటీఎం కార్డులను మార్పు చేస్తున్న ఓ దొంగను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టణానికి చెందిన బాలకృష్ణ తనకు కొత్తగా వచ్చిన ఏటీఎం కార్డుతో బ్యాంకు అధికారులను సంప్రదించగా.. ఏటీఎం కేంద్రంలో జనరేట్ చేసుకోవాలని సూచించారు. బాలకృష్ణ ఏటీఎం వద్దకెళ్లి, ఆపరేటింగ్ తెలియక అక్కడే నిలబడి ఉండటాన్ని గమనించిన ఓ యువకుడు వచ్చి విషయం తెలుసుకున్నాడు. తాను జనరేట్ చేస్తానని చెప్పడంతో బాలకృష్ణ తన ఏటీఎం కార్డు అతడికిచ్చాడు. యువకుడు ఏటీఎంలో కార్డు ఉంచి, జనరేట్ అయిందని ఏటీఎం కార్డును బాలకృష్ణకు తిరిగిచ్చాడు. ఇది గమనించిన పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకుని, అతడి వద్ద ఉన్న కార్డును స్వాధీనం చేసుకున్నారు. దానిని బ్యాంకు అధికారులకు చూపించగా.. ఆ కార్డు బాలకృష్ణదని ధ్రువీకరించారు. బాలకృష్ణను పిలిపించి, అతడి వద్దవున్న కార్డును పరిశీలించగా అది డూప్లికేట్ అని తేలడంతో మార్పు చేసిన యువకుడిని అదుపులోకి తీసుకుని, విచారిస్తున్నారు.

నీటి సంపులో పడి వృద్ధుడి మృతి



నాగమోహన్‌రెడ్డి (ఫైల్ ఫొటో)

నల్లమాడ: మండల కేంద్రంలో వృద్ధుడు నాగమోహన్‌రెడ్డి (54) సోమవారం ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి, మృతి చెందాడు. ఇతడి కుమార్తె కాన్పు నిమిత్తం పుట్టింటికి వచ్చి, మగబిడ్డకు జన్మనిచ్చింది. మనవడి ఆరోగ్యం సరిగా లేదని కూతురు చెప్పడంతో వెంటనే స్వగ్రామం చెరువువాండ్లపల్లి నుంచి తెలిసిన వ్యక్తి ద్విచక్ర వాహనంలో నాగమోహన్‌రెడ్డి నల్లమాడ చేరుకున్నాడు. బాడుగ కారు యజమాని ఇంటి వద్దకెళ్లి, అతడిని లేపడానికి ప్రయత్నించాడు. పక్కనే నీటి సంపు నిర్మాణం నిమిత్తం పెద్ద గుంత తీశారు. ప్రమాదవశాత్తు నాగమోహన్ రెడ్డి ప్రమాదవశాత్తు కాలు జారి, గుంతలో పడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని వెంటనే నల్లమాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం కదిరికి, అక్కడి నుంచి అనంతపురం తరలిస్తుండగా.. మార్గమధ్యలో మృతిచెందాడు. దీనిపై నాగమోహన్‌రెడ్డి భార్య కృష్ణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, శవాన్ని కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

చీర కొంగు బైక్ చక్రంలో చిక్కుకుని..



మరణించిన లక్ష్మీదేవి

బెళుగుప్ప: మండల కేంద్రానికి చెందిన కురుబ లక్ష్మీదేవి (50) సోమవారం బైక్ చక్రంలోకి కొంగు చిక్కుకుని, బోల్తాపడి మరణించింది. ఈమె అనారోగ్యం బారిన పడటంతో కొడుకుతో కలిసి ద్విచక్రవాహనంలో కళ్యాణదుర్గంలోని ఆస్పత్రికెళ్లింది. అక్కడ చికిత్స చేయించుకుని, స్వగ్రామానికి తిరిగి వస్తుండగా, చాపిరి సమీపంలో చీర కొంగు ద్విచక్రవాహన చక్రంలో చిక్కుకుని, కింద పడింది. తలకు బలమైన గాయాలవడంతో లక్ష్మీదేవిని కళ్యాణదుర్గం ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. ప్రమాదంపై కళ్యాణదుర్గం రూరల్ ఎస్ఐ నబీరసూల్ కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

చిలమత్తూరు: మండలంలోని బ్రహ్మేశ్వరంపల్లి గ్రామానికి చెందిన నారాయణస్వామి (28) సోమవారం ఉదయం విద్యుదాఘాతంతో మరణించాడు. ఇతడు లారీ డ్రైవర్‌గా పని చేస్తుండేవాడు. ఇంటి వద్దగల సంపు నుంచి నీటిని తోడటానికి విద్యుత్ మోటారుకు కనెక్షన్ ఇస్తుండగా.. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి, మరణించాడు. ఇతడికి భార్య, 8 నెలల కుమార్తె ఉన్నారు. ఈ విషయమై పోలీసులను అడగ్గా.. తమ దృష్టికి రాలేదన్నారు.

రెండు ట్రాక్టర్ల కలప స్వాధీనం

బుక్కపట్నం: అటవీప్రాంతం నుంచి అక్రమంగా తరలుతున్న రెండు ట్రాక్టర్ల కలపను అటవీ శాఖాధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని అమగొండపాళ్యం అటవీప్రాంతం నుంచి వెదురు, వెలమ కలపను అక్రమంగా తరలిస్తున్నట్లు అటవీ అధికారులకు సమాచారం అందింది. దీంతో తనిఖీలు చేయగా.. రెండు ట్రాక్టర్ల కలప పట్టుబడింది. కలప, వాహనాలు, ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. కలపను వానవోలుకు తరలిస్తున్నట్లు విచారణలో డ్రైవర్లు తెలిపినట్లు రేంజర్ వేణుగోపాల్ చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతామని ఆయన వివరించారు.

సెల్ టవర్ ఎక్కి రైతు నిరసన

శింగనమల: భూమి వివాదంలో ఏఎస్ఐ అన్యాయం చేస్తున్నాడంటూ మండలంలోని మదిరేపల్లి గ్రామానికి చెందిన యువరైతు సుబ్బయ్య సోమవారం శింగనమల మరవకొమ్మ వద్దగల సెల్‌టవర్ ఎక్కి, నిరసన తెలిపాడు. మదిరేపల్లికి చెందిన రైతులు నారాయణస్వామి, పెద్ద సెబ్బయ్యనాయుడు, ఆదినారాయణ అన్నదమ్ములు. వీరికి ఆకులేడు పొలంలో 296 సర్వే నెంబర్‌లో మూడెకరాల భూమి ఉంది. పట్టాకోసం నారాయణస్వామి, పెద్దసుబ్బయ్య నాయుడు కలిసి కోర్టులో పట్టా పిటీషన్ దాఖలు చేశారు. సాగులో ఉంటే అనుభవం కింద పట్టా ఇవ్వొచ్చని ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వగా.. ఈ నాలుగు ఎకరాలను రెవెన్యూ అధికారులు ఆదినారాయణ పేరుమీన ఆన్‌లైన్ నమోదు చేశారు. దీంతో పెద్ద సుబ్బయ్యనాయుడు, ఆదినారాయణ.. తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలోనే పలుమార్లు పొలం వద్ద అన్నదమ్ములు గొడవ పడి, ఆదినారాయణపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్.. ఆదినారాయణ పేరుమీద ఆన్‌లైన్‌లో ఉన్న నాలుగెకరాలను తొలగించి, అతడి కుమారుడి పేరుమీద 1.84 సెంట్లు మరలా నమోదు చేశారు. ఈ విషయంపై పలుమార్లు పోలీస్ స్టేషన్‌లో పంచాయితీ చేసినా కొలిక్కి రాలేదు. దీంతో నారాయణస్వామి, పెద్ద సుబ్బయ్యనాయుడు.. డీఎస్పీ, సీఐ దృష్టికి తీసుకుకెళ్లారు. దీంతో పంచాయితీ మళ్లీ శింగనమల స్టేషన్‌కు చేరింది.

ఏఎస్ఐ వత్తాసు...

ఈ భూమి సమస్య స్థానికంగా ఉన్న ఏఎస్ఐ వద్దకు చేరింది. ఫిర్యాదుదారులైన నారాణస్వామి, పెద్ద సుబ్బయ్యనాయుడుకు కాకుండా ఏఎస్ఐ ఆదినారాయణకే మద్దతు పలికారు. పోలీసు స్టేషన్‌లో పలుమార్లు పంచాయితీ చేయగా.. ఏఎస్ఐ ఆదినారాయణకు మద్దతిస్తూ, ఆయనకు ఇంజక్షన్ ఆర్డర్ ఉందనీ, ఆయనకే భూమి దక్కుతుందనీ, ఏమైనా ఆధారాలుంటే తీసుకురావాలని నారాయణస్వామి, పెద్ద సుబ్బయ్యనాయుడుతోపాటు వారి కుమారులపై దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలాడినట్లు బాధితులు చెబుతున్నారు. దీంతో తమకు న్యాయం చేకూరదన్న ఉద్దేశంతో పెద్ద సుబ్బయ్యనాయుడు కుమారుడైన సుబ్బయ్య సోమవారం శింగనమల మరవకొమ్మ వద్దగల సెల్‌టవర్ ఎక్కి, నిరసన తెలిపాడు.

సెల్ టవర్ వద్ద హైడ్రామా..

ఉదయం 10 గంటలకు సుబ్బయ్య సెల్‌టవర్ ఎక్కిన విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ హమీద్‌ఖాన్, తహసీల్దార్ నాగేంద్ర, ఆర్ఐ శివారెడ్డి, వీఆర్‌ఓ కొండయ్య వెళ్లి, అతడితో పలుమార్లు చర్చలు సాగించారు. కిందికి దిగాలని సుబ్బయ్యకు తెలిపారు. అన్నదమ్ముల విషయంలో స్థానిక ఏఎస్ఐ జోక్యం చేసుకుని, న్యాయం చెప్పకుండా మా మధ్య యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నారనీ, ఆయనను విధుల నుంచి తొలగించాలని సుబ్బయ్య డిమాండ్ చేశారు. ఆ మేరకు డీఎస్పీ వచ్చి చెబితేనే, టవర్ దిగుతానని తేల్చి చెప్పాడు. ఎస్ఐ, మరో కానిస్టేబుల్ టవర్ ఎక్కేందుకు ప్రయత్నాలు చేయడంతో తనకు న్యాయం జరిగే వరకూ ఎవరైనా టవర్ ఎక్కితే తానే దూకేస్తానని తేల్చి చెప్పాడు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. వెంటనే సీఐ రాజేంద్రనాథ్ యాదవ్ వచ్చి, సుబ్బయ్యతో ఫోన్‌లో మాట్లాడి, ఏఎస్ఐని బదిలీ చేస్తామని చెప్పారు. ఏఎస్ఐని విధుల నుంచి తొలగించే వరకూ దిగేది లేదంటూ భీష్మించాడు. దీంతో ఏఎస్ఐని విధుల నుంచి తొలగించే అధికారం తనకు లేదనీ, డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లి, తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో సుబ్బయ్య నాలుగున్నర గంటల తరువాత సెల్‌టవర్ నుంచి దిగి వచ్చాడు. దీంతో హైడ్రామాకు తెర పడింది. తహసీల్దార్ నాగేంద్ర మాట్లాడుతూ... వంక పోరంబోకు కింద 1.84 సెంట్ల భూమిని ఆన్‌లైన్ నుంచి తొలగిస్తామన్నారు.



సెల్‌టవర్ ఎక్కిన రైతు

పసికందు శవం లభ్యం

తాడిపత్రిరూరల్: మండలంలోని తలారిచెరువు వద్ద సోమవారం 10 నెలల ఆడ పసికందు శవాన్ని పోలీసులు గుర్తించారు. అక్కడున్న పవర్‌గ్రిడ్ లైన్‌కు సంబంధించిన టవర్ సమీపంలోని గుట్ట వద్ద పసికందు శవం పడి ఉండగా.. అందిన సమాచారం మేరకు అక్కడికెళ్లి పరిశీలించారు. శవం కుళ్లిపోయి పురుగులు పట్టింది. చనిపోయి, మూడు నాలుగు రోజులు అయి ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. వీఆర్వో గంగన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇదే ప్రాంతంలో మూడురోజుల క్రితం ఒక మహిళ శవం లభించింది. ఆమె శవం కూడా ఇదే తరహాలో పురుగులు పట్టి, కుళ్లిపోయి ఉంది. దీంతో ఈ రెండు శవాలకు ఏమైనా సంబంధం ఉందా.. అన్న దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా వీరిని చంపి, పడేశారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

హత్య చేశారా?

మహిళ శవం దొరికిన రెండు రోజుల తర్వాత 10 నెలల చిన్నారి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే ఇద్దరినీ హత్య చేసి ఉంటారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చిన్నారి శవాన్ని పరిశీలిస్తే రెండు కాళ్లు పట్టుకుని, బండకు తలను బాదినట్లు కనిపిస్తోంది. మహిళ భర్త ఇక్కడికి తీసుకొచ్చి, హత్యచేశాడా.. ఇతర కారణాలతో చనిపోయారా.. అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మహిళ, పసికందు ఆత్మహత్య చేసుకున్న ఆనవాళ్లు ఘటనాస్థలంలో కనిపించకపోవడం గమనార్హం. మహిళ శవం సమీపంలోనే చిన్నారి దేహం ఉన్నా.. పోలీసులు గుర్తించలేకపోవడం గమనార్హం. వీఆర్వో ఫిర్యాదు మేరకు వెళ్లి, తల్లి శవాన్ని స్వాధీనం చేసుకున్నారే తప్పా.. పరిసర ప్రాంతాల్లో గాలించలేదని స్పష్టమవుతోంది. అప్పుడే గాలించి ఉంటే.. చిన్నారి శవం అప్పుడే దొరికేది. వీఆర్వో ఫిర్యాదు మేరకు సోమవారం పసికందు శవాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

వేలిముద్రలతో ఆధార్ లింక్ చేసుంటే..

మృతురాలి చేతి వేలి ముద్రలతో ఆధార్ అనుసంధానం చేసుంటే వివరాలు తెలిసుండేవన్న ప్రచారం ఉంది. పోలీసులు ఈ అవకాశాన్ని ఎందుకు సద్వినియోగం చేసుకోలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. శవం కుళ్లిపోయి ఉండటంతో పూడ్చడానికే వారు ప్రాధాన్యమిచ్చారే తప్పా.. వేలిముద్రల సాయంతో ఆనవాళ్లు కనుక్కొనే ప్రయత్నం చేయలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అలా చేసుంటే మిస్టరీ వీడేది.

మీకోసంలో రైతు ఆత్మహత్యాయత్నం

అనంతపురం కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీకోసంలో ఓ రైతు ఆత్మహత్యకు యత్నించాడు. తాడిమర్రి మండలం సీసీ రేవుకు చెందిన రైతు రవీంద్రారెడ్డి సోమవారం ఉదయం మీకోసంకు వచ్చాడు. ఉన్నతాధికారులకు అర్జీ ఇచ్చే సమయంలో వెంట తెచ్చుకున్న పురుగు మందు డబ్బా బయటకు తీసి, తాగేందుకు సిద్ధమయ్యాడు. ఇంతలో అక్కడే ఉన్న కలెక్టరేట్ అధికారులు రైతు చేతుల్లో నుంచి పురుగు మందు డబ్బాను లాక్కున్నారు. ఈ పరిణామంతో తోటి ఫిర్యాదుదారులు ఆందోళన చెందారు. అనంతరం రైతు తన గోడును ఉన్నతాధికారులకు చెప్పుకుని, బోరున విలపించాడు. తనకు ఏడెకరాల పొలం ఉందనీ, బోరు బావి కింద 300 చీనీ చెట్లు, వేరుశనగ, అనప, టమోటా సాగు చేసుకుంటున్నానని అధికారుల దృష్టికి తీసుకొచ్చాడు. తన బోరు బావికి దగ్గరగానే పక్కపొలం రైతు బోరు వేయడంతో తన బోరులో నీరు పూర్తిగా తగ్గిపోయిందని వాపోయాడు. ముందస్తుగానే మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. ఎవరూ పట్టించుకోలేదన్నాడు. తన సమస్యను తీర్చేదెవరంటూ ఆవేదన చెందాడు.



ఆత్మహత్యకు యత్నించిన రైతు రవీంద్రారెడ్డి

నిప్పంటించుకుని తల్లి ఆత్మహత్య

కాలిన గాయాలతో 8 నెలల చిన్నారి మృతి

తలుపుల: కుటుంబ కలహాలతో తల్లి నిప్పంటించుకోగా.. ఆమె వద్దకెళ్లి 8 నెలల కూతురు సైతం చనిపోయింది. మండలంలోని ఉడమలకుర్తి గ్రామానికి చెందిన సుధాకర్ లారీ డ్రైవర్. ఇతడు లారీకెళ్లాడు. ఇతడి భార్య సుజాత (29) సోమవారం ఇంటి పట్టునే ఉంది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈమె సోమవారం మధ్యాహ్నం ఒంటిపై కిరోసిన్ పోసుకుని, నిప్పంటించుకుని, మరణించింది. ఆమె 8 నెలల పాప.. మంటల్లో కాలిపోతున్న తల్లి వద్దకెళ్లి, గాయపడింది. వెంటనే చిన్నారిని గ్రామస్థులు కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి కూడా మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించినట్లు పోలీసులు తెలిపారు.

భర్తతో గొడవ పడి ఆత్మహత్యాయత్నం



ఓబులమ్మ

తాడిపత్రిటౌన్: పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం వివాహిత ఓబులమ్మ (25) రైలు కింద పడి, ఆత్మహత్యకు యత్నించింది. స్థానికులు గమనించి, ఆమెను రక్షించి పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణలో ఆమె పీర్లమాన్యం వాసిగా తేలింది. భర్తతో గొడవ కారణంగానే ఆత్యహత్యకు యత్నించినట్లు తెలిసింది.

రోడ్డు పనులు చేస్తూ.. కూలీ మృతి

గుంతకల్లుటౌన్: విడపనకల్లు మండలంలోని గడేకల్లు వద్ద రోడ్డు పనులు చేస్తూ.. కూలీ మహమ్మద్ హుసేన్ ఆదివారం రాత్రి ప్రమాదంలో మృతిచెందాడు. ఇతడు రోడ్డు పనులు చేస్తుండగా గాయపడ్డాడు. గుంతకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఇతడు బీహార్ ప్రాంత వాసి అని తెలిసింది. ఇతడు ఎలా గాయపడ్డాడన్న విషయం తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో న్యాయవాదికి గాయాలు..

గుంతకల్లు పట్టణ శివారులోని పారిశ్రామిక వాడలో ద్విచక్ర వాహనం బోల్తాపడి, న్యాయవాది చెన్నయ్య సోమవారం గాయపడ్డారు. తిమ్మాపురానికి చెందిన చెన్నయ్య ద్విచక్రవాహనంలో గ్రామానికి వెళ్తుండగా పారిశ్రామిక వాడలో అదుపు తప్పి కింద పడి, గాయపడ్డాడు. స్థానికులు గమనించి అతడిని గుంతకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు తీసుకెళ్లారు.

నేడు అంతర్జాతీయ జానపద కళల దినోత్సవం

అంపశయ్యపై... జానపద కళలు



పులి వేషధారణలో కళాకారులు (ఫైల్ ఫొటో)

ఆదరించకపోతే అధోగతే..

జానపద కళలను మింగిన టెక్నాలజీ..

ఇతర రంగాలవైపు మళ్లిన కళాకారులు..

ప్రవృత్తిగానే పాటిస్తున్న వైనం..

భిక్షాటనకూ వెనకాడని దైన్యం..



బుర్రకథ చెబుతున్న కళాకారులు (ఫైల్ ఫొటో)

చెప్పుకోవడానికి, వినడానికి వింతగా ఉన్నా కళాకారుల పరిస్థితి దాదాపు దయనీయంగానే తయారైంది. ముఖ్యంగా జానపద కళాకారుల పరిస్థితి మరింత దిగజారింది. రాయలేలిన రాయలసీమ ఒకపుడు కళాకారులకు పుట్టినిల్లుగా భాసిల్లింది. రాజులు, సామంతులు, ప్రజలు ఆదరించడంతో ఇక్కడి కళాకారులు ప్రపంచ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. చిన్న చేపను పెద్ద చేప మింగిన చందంగా సినిమాలు, టీవీలు, ఇంటర్నెట్ పుణ్యమాని జానపద కళలు చరిత్ర పుటల్లోకి చేరిపోయాయి. ప్రభుత్వాలు ఆదరించక, ప్రజల్లో ఆదరణ లేక హరికథలు, బుర్ర కథలు, వీధి నాటకాలు, తోలుబొమ్మలాటలు, యక్ష గానాలు, కోలాటాలు, చెక్కభజన, పులివేషాలు వంటి జానపద కళలు కన్పించకుండా పోయాయి. వీటితో పాటు వృత్తి కళలైన గంగెద్దుల వాండ్లు, పగటి వేషగాండ్లు, బుడబుక్కల వాళ్లు, గొరవయ్యలు, హరిదాసులు మొదలైన వారు కుల వృత్తిని వదిలిపెట్టి, కూలీలుగానో, భిక్షగాళ్లుగానో మారిపోయారు. తబలా, హార్మోనియం, వేణుగానం వంటి వాయిద్య కళాకారులు ఎక్కడో తప్పా కన్పించడం లేదు. ప్రస్తుతం కడుపు నిండిన వారు మాత్రమే జానపద కళలను ఒక ప్రవృత్తిగా తీసుకుని, ప్రచారం కోసం ప్రదర్శిస్తున్నారే తప్పా.. వాటినే వృత్తిగా స్వీకరించినవారు కనుమరుగైపోయారు.

'ఎంత నలిపినా మల్లెపువ్వు
సువాసననే ఇస్తుంది.
గంధపు చెక్కను రాతికేసి
ఎంత అరగదీసినా..
సుగంధమే వస్తుంది.
వెదురును కసిగా ఎన్ని రంధ్రాలు
చేసినా గానమే చేస్తుంది.
ఎన్ని కష్టాలు ఎదురైనా..
కళాకారుడు వినోదాన్నే
పంచుతాడు'

కదిరి రూరల్, అర్బన్

రాయల పాలన..
కళాకారుల స్వర్ణయుగం..
వారికి మనులు, మాణిక్యాలు, మాన్యాలు..
ఏదీ తక్కువ చేసేవారు కాదు..

అప్పట్లో కళాకారులను
ఎంతో గౌరవించేవారు.. ఆరాధించేవారు..
అందుకే రాయల పాలన..
అజరామరమైంది..

ప్రస్తుతం, కళాకారులు ఎక్కడున్నారు?
ఆలయాల మెట్ల వద్ద కొందరు..
వీధుల్లో అడుక్కుంటూ మరికొందరు..
చావలేక బతుకుతున్న వారు ఇంకొందరు..

వెరసి, ప్రాచీన కళలు అంపశయ్యపైకి చేరాయి..
టెక్నాలజీ ప్రవేశంతో కనుమరుగయ్యాయి..
ప్రభుత్వాలు పట్టించుకోక అదృశ్యమయ్యాయి..
ఆదరించేవారు లేక చరిత్రగా మిగిలిపోతున్నాయి..

ఇప్పటికైనా, మనం మేల్కొనాలి..
మన కళలు, కళాకారులను కాపాడుకోవాలి..
సానుభూతి చూపడం మాని.. ఆదరించాలి..
లేదంటే, మన ఉనికికే ప్రమాదం..

జిల్లాలో 50 వేల మంది కళాకారులు

జిల్లాలో 50 వేల మంది దాకా వివిధ కళాకారులున్నట్లు అంచనా. కదిరి డివిజన్‌లో 30 వేల మంది ఉన్నారు. వీరిలో హరికథలు, బుర్ర కథలు, చెక్కభజనలు, భక్తి సంకీర్తనలు (భజనలు), హరిదాసులు, కోలాటం, గంగెద్దుల వాండ్లు ఎక్కువగా ఉన్నారు. పాతికేళ్ల క్రితం దాకా వీరంతా ఓ వెలుగు వెలిగారు. టీవీలు లేని రోజుల్లో సాయంత్రమైందంటే ప్రతి గ్రామంలోనూ ఏదో ఒక జానపద ప్రదర్శన ఉండేది. కొన్ని కళలు వృత్తిపరంగా సంక్రమించేవి. మరికొన్ని కళలను యువకులంతా గ్రామంలోనే నేర్చుకునే వారు. వెండి తెర వెలుగులో ఈ కళాకారులు, కళలు మసకబారిపోయాయి. ఆ తరువాత టెలివిజన్ రంగ ప్రవేశంతో కళాకారుల జీవితాలు మరింత దిగజారిపోయాయి. నానాటికీ ఆదరణ తగ్గిపోయింది. ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో కళాకారులంతా ఆ రంగానికి దూరమయ్యారు. ప్రైవేటు ఫంక్షన్లు, పండుగలు, పెళ్లిళ్లు, చావులు, జాతర్లలో ప్రదర్శనలిచ్చేందుకే పరిమితమైపోయారు.

ప్రభుత్వం ఏం చేస్తోందంటే..

కళలను పరిరక్షించడానికి, కళాకారులను ఆదుకోవడానికి ప్రభుత్వాలు చేస్తున్న కృషి అంతంత మాత్రమేనన్న వాదనలున్నాయి. కళాకారులకు వృద్ధాప్య పింఛన్ అర్హత వయసు 50 ఏళ్లకు తగ్గించాలనీ, వాయిద్య పరికరాలివ్వాలనీ, ఆర్టీసీ బస్సు చార్జీల్లో రాయితీ ఇవ్వాలనీ, టీటీడీ వంటి ధార్మిక సంస్థల తరపున ఆదుకోవాలనీ, ఇళ్ల పట్టాలు జారీ చేసి పక్కాగృహాలు నిర్మించాలని, గుర్తింపు కార్డులివ్వాలని కళాకారులు ఏళ్ళ తరబడి డిమాండ్ చేస్తున్నా.. పట్టించుకునే నాథుడే లేడు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆర్థిక సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో కళాజాతాలు, ప్రదర్శనలు పలుకుబడి ఉన్న కళాకారులకే దక్కుతున్నాయే తప్పా.. పేద కళాకారుల దరి చేరడం లేదన్న ఆరోపణలున్నాయి. సాంస్కృతిక విభాగం జారీ చేస్తున్న గుర్తింపు కార్డులు అందరికీ అందడం లేదు. ప్రస్తుతం కదిరి ప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ భజన బృందాలున్నాయి.



గంగిరెద్దుల కళాకారులు

సానుభూతే తప్పా.. ఆదరణ కరువు..

ఇప్పుడిప్పుడు కళాకారుల పట్ల ప్రజల్లో సానుభూతి కన్పిస్తోంది. ఎక్కడైనా ప్రదర్శనలు నిర్వహించినపుడు కళాకారులకు ఆర్థికసాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. పోటీలు, ప్రదర్శనల నిర్వహణకు తోడ్పాటు అందిస్తున్నారు. అంతేకానీ, పూర్తిస్థాయిలో ఆదుకున్న దాఖలాల్లేవు.



కోలాటం ఆడుతున్న కళాకారులు (ఫైల్ ఫొటో)

పలకరించే నాథుడు లేడు..

రమణ కళలపై మక్కువతో తబలా నేర్చుకుని, 1963లో ఆరంగేట్రం చేశారు. 1966 తరువాత రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలిచ్చారు. జిల్లాలో ఎక్కడ నాటకం వేసినా.. ఈయన తబలా వాయించాల్సిందే. కొంతకాలం ఆలిండియా రేడియో, జెమినీ టీవీలో, ఆ తరువాత సినీ రంగంలో ప్రవేశించి రికార్డింగ్ బృందాల్లో పని చేశారు. 1987 తరువాత ఆదరణ కరువైంది. ఒకపుడు తాను కన్పిస్తే జేజేలు కొట్టిన వారు ఇపుడు పలకరించాల్సి వస్తుందని మొహం చాటేస్తున్నారని రమణ వాపోయారు. 2000 ఏడీ నాటికకు అనంతపురం కృష్ణకళామందిర్‌లో చేసిన సన్మానం తీపి గుర్తన్నారు.

చైతన్యం తెచ్చేందుకు యత్నిస్తున్నాం



కళాకారులను చైతన్య పరిచేందుకు మా సంస్థ తరపున ప్రయత్నిస్తున్నాం. ఇందులో భాగంగానే కోలాటం, హరికథలు, చెక్కభజన పోటీలు నిర్వహించాం. 2015 లో మూడు రోజుల పాటు వరుణ యాగం చేయగా.. మరుసటి రోజే వర్షం వచ్చింది. కళాకారులను ఆదుకోవాలని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులను ఎన్నో సార్లు కోరాం.

సంపంగి గోవర్దన్, వ్యవస్థాపక అధ్యక్షుడు, ఖాద్రీ కళాకారుల సంఘం



జీబీసీ హెడ్

ముంచుకొస్తున్న తాగునీటి ముప్పు

ఆయకట్టు రైతుకు

నిరాశే!

హెచ్చెల్సీ నీటి విడుదలలో జాప్యం

బీళ్లుగా మారుతున్న పొలాలు

ఈ ఏడూ సాగు ప్రశ్నార్థకమే..

ఉరవకొండ

తుంగభద్ర డ్యాం నుంచి సాగు నీటి కోసం ఎదురు చూస్తున్న రైతుల ఆశలు అడియాసలవుతున్నాయి. నేటికీ ఆయకట్టుకు నీరు రాక రైతులు త్రిశంకు స్వర్గంలో పడ్డారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రస్తుతం డ్యాంలోకి 53 టీఎంసీల నీరు మాత్రమే చేరింది. దీంతో పంటలకు నీరందించడం సాధ్యం కాదని తుంగభద్ర బోర్డు అధికారులు తేల్చారు. టీబీ డ్యాం నుంచి ఆగస్టు తరువాతే నీరు వదలడం సాధ్యమవుతుందని బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కొన్నేళ్లుగా నష్టాలు చవిచూస్తున్న రైతులు ఈ సారైనా పంటలు సాగు చేసుకుందామని ఎంతో ఆశ పడ్డారు. ఏటా ఆగస్టు 15వ తేదీకి జీబీసీకి నీటిని వదిలేవారు. కాలువకు నీరు వదలక పోవడంతో గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ పరిధిలోని సాగు భూములు బీడుగా దర్శనమిస్తున్నాయి. అనంతపురం, కర్నూలు జిల్లాలకు తాగు, సాగు నీటికి ఏకైక వరప్రసాదిని జీబీసీ. గుంతకల్లు, కర్నూలు జిల్లా ఆలూరు బ్రాంచ్ కెనాల్ పరిధిలో 45,880 ఎకరాల ఆయకట్టుకు 6.2 టీఎంసీల నీరు ఇవ్వాల్సి ఉంది. పదేళ్లుగా 4 టీఎంసీల కంటే ఎక్కువ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు. వీటిలో తాగునీటి కోసం 0.85 టీఎంసీలు ఇవ్వాల్సి ఉంది. ప్రతిసారీ ఆయకట్టు రైతులు ఆందోళన చేపట్టి సాగునీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ పరిధిలో 15,700 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం పూర్తిగా ఈ భూములన్నీ సాగుకు నోచుకోలేదు. మంచినీటికి కూడా ముప్పు పొంచి ఉంది. చివరి ఆయకట్టు రైతుల పరిస్థితి మరింత అగమ్యగోచరంగా మారింది. గత ఏడాది డ్యాంలో నీటి మట్టం గణనీయంగా పడిపోవడంతో షిఫ్ట్ పద్ధతిలో సాగునీరు వదిలారు. తుంగభద్రకు నీరు బంద్ కావడంతో విడపనకల్లు మండలంలో రైతులు నష్టపోకూడదని ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ చొరవ తీసుకుని, హంద్రీనీవా నీటిని జీబీసీకి మళ్లించారు. సాగైన మిర్చి, జొన్న, వరి పంటలకు కృష్ణా జలాలు వదలడంతో రైతులు గట్టెక్కారు. ఈసారి మరింత దయనీయంగా రైతుల పరిస్థితి ఉంది. అగమ్యగోచరంగా తయారైంది.

గడచిన పదేళ్ల కాలంలో ఆయకట్టుకు నీటిని వదిలిన వివరాలివి...

సం.	టీఎంసీలు	సాగునీరు టీఎంసీలలో..	తాగునీరు టీఎంసీలలో..
2006-07	3.349	2.8	0.549
2007-08	3.4	2.87	0.539
2008-09	3.39	2.88	0.51
2009-10	3.08	2.4	0.67
2010-11	3.807	3.07	0.733
2011-12	4.123	3.31	0.807
2012-13	2.516	1.79	0.797
2013-14	2.41	1.724	0.686
2014-15	2.824	2.39	0.58
2015-16	2.045	1.551	0.494
2016-17	1.44	1.27	0.17

2013 నుంచి 2016 వరకు సగటున కనీసం 2.5 టీఎంసీలు కూడా సాగునీటిని అందించిన దాఖలాలు లేవు. జీబీసీ ఆధునికీకరణ పనులు చేపట్టకపోవడంతో పలుచోట్ల నీరు లీకేజీ అయ్యి, వృథాగా పారుతోంది. మరోవైపు జల చౌర్యానికి పాల్పడుతుండటంతో చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదు.



బీడుగా వదిలిన పొలం

జీబీసీ ప్రధాన కాలువ నుంచి తుంగభద్ర జలాలను పలు రిజర్వాయర్లకు తాగునీటి కోసం మళ్లిస్తున్నారు. విడపనకల్లు మండలంలోని విడపనకల్లు, గడేకల్లు, వజ్రకరూరులోని కొనకొండ్ల గ్రామాలు ఈ నీటి మీద ఆధారపడి ఉన్నాయి. 15 గ్రామాల్లో తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. గుంతకల్లు మున్సిపాలిటీతో పాటు రైల్వే రిజర్వాయర్, కర్నూలు జిల్లాలోని గుమ్మనూరు రిజర్వాయర్‌కు తాగునీరు సరఫరా అవుతుంది. లక్ష మందికిపైగా ప్రజల దాహార్తిని తుంగభద్ర జలాలు తీరుస్తున్నాయి. ఇప్పటికీ తాగునీటిని వదలక పోవడంతో పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఆగస్టు తరువాతే తాగునీటి కోసం నీటిని వదిలే అవకాశాలున్నాయి.

పొలాల్ని బీడుగా వదిలాం



కాలువకు సాగునీరు వదలకపోవడంతో పొలాలను బీడుగా వదులుకున్నాం. నాలుగేళ్లుగా అరకొరగా సాగునీరు అందుతోంది. దీంతో దిగుబడి రాక నష్టపోతున్నాం. చివరి ఆయకట్టు భూములకు నీరు రాని పరిస్థితి ఉంది.


- దేవేంద్ర, రైతు, గడేకల్లు

చివరి ఆయకట్టు భూములకు నీరే లేదు



జీబీసీ ఆయకట్టు కింద చివరి భూములకు నీరు అందడం లేదు. డిస్ట్రిబ్యూటరీలు అధ్వానంగా ఉన్నాయి. ఈసారి కూడా సాగునీరు వదిలే పరిస్థితి కనబడటం లేదు. కాలువకు సాగునీరు వదులుతారన్న ఆశతో ఎదురు చూస్తున్నాం.

- రామప్ప, రైతు, గడేకల్లు



ఇంజనీరింగ్ కళాశాలల

దారేటు?

- అరకొరగా ప్రవేశాలు
- జిల్లాలో రెండు కళాశాలల్లో మాత్రమే వంద శాతం సీట్ల భర్తీ
- గతేడాదితో పోలిస్తే పూర్తిగా తగ్గిన ప్రవేశాలు



జేఎన్‌టీయూ

జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఈ ఏడాది కూడా సీట్ల భర్తీ అగమ్యగోచరంగా మారింది. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన వారికి ప్రస్తుతం విద్యావకాశాలు తక్కువగా ఉండటంతో తగినంత మంది విద్యార్థులు ఇంజనీరింగ్‌పై శ్రద్ధ చూపడంలేదు. ఉన్నసీట్లకు తగినంత మంది ముందుకు రాకపోవడంతో కళాశాలలు వెలవెలబోతున్నాయి. ఇప్పటికే మూడవ విడత కౌన్సెలింగ్ కూడా పూర్తయింది. ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాల పరిస్థితి 'ముందు నుయ్యి.. వెనుక గొయ్యి' అన్న చందంగా తయారైంది. ఆర్థిక భారం మోయలేక కళాశాలలను నడపలేని సందిగ్ధంలో పడిపోయారు. ఐదు జిల్లాల పరిధిలో విస్తరించిన జేఎన్‌టీయూ కింద 105 ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఇవి కూడా అనంతపురం జేఎన్‌టీయూ, కలికిరి, పులివెందుల కళాశాలలు మూడు ఉన్నాయి. జిల్లాలో 13 ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి. ప్రైవేటు కళాశాలల్లో కన్వీనర్ కోటా కింద 4247 సీట్లుండగా, 2985 మాత్రమే భర్తీ అయ్యాయి. ఎంసెట్‌ను జిల్లాలో 10 వేల మంది రాయగా.. వారిలో 5500 మంది మాత్రమే అర్హత సాధించారు. అందులో 2200 మంది మాత్రమే వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. మిగతా వారంతా ఎక్కడికి వెళ్లారన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు మంచి ర్యాంకర్లు ఐఐటీ, ఎన్ఐఈ, ట్రిపుల్ ఐటీ వైపు దృష్టి సారించారు. ఈ క్రమంలో జిల్లాలోని కళాశాలల్లో చేరడం మానేశారు.

కళాశాలల వారీగా భర్తీ అయిన సీట్ల వివరాలివీ..

ఎంసెట్ మూడు విడతల కౌన్సెలింగ్‌లో ఎస్కేయూ, అనంతలక్ష్మి, ఎస్ఆర్ఐటీ, జేఎన్‌టీయూ కళాశాలల్లో సీట్లన్నీ భర్తీ అయ్యాయి. ఎస్వీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో 210, తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో 228, సీఆర్ఐటీలో 24, గేట్స్ కళాశాలలో 336, పీవీకేకేలో 144, ఎస్ఎస్ఎస్ఎస్ 57, సంస్కృతి 141, బిట్స్‌లో 95, సీవీఆర్‌టీ 158 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. మొత్తంగా 2985 భర్తీ కాగా.. 1262 సీట్లు మిగిలాయి.

వసతుల లేమి... నిష్ణాతులైన అధ్యాపకుల కొరత



జిల్లాలోని చాలా కళాశాలల్లో సరైన మౌలిక వసతులు లేవు. దీనికి తోడు నిష్ణాతులైన అధ్యాపకులు లేక బీటెక్, ఎంటెక్ వారితో బోధన సాగిస్తున్నారు. దీంతో విద్యార్థుల్లో నైపుణ్యాలు కొరవడుతున్నాయి. కేవలం డిగ్రీ పట్టుకుని బయటకు వస్తున్నారే తప్పా.. వారికి ఉపాధి అవకాశాలు లభించడంలేదు. ఏటా తనిఖీకి వెళ్లే జేఎన్‌టీయూ ఆచార్యులు కూడా చూసీచూడనట్లు వదిలేస్తుండటంతో ఈ పరిస్థితి దాపురించింది. చాలా కళాశాలల్లో పీహెచ్‌డీ చేసిన బోధకులను వేళ్లమీద లెక్కించొచ్చు. దీనికి తోడు అరకొర వేతనాలు ఇస్తుండటంతో పీహెచ్‌డీ చేసిన వారు ముందుకు రావడం లేదు. జిల్లాలో చాలా కళాశాలలు ఎంటెక్ సీట్ల భర్తీపైనే ఆధారపడి ఉన్నాయి. పటిష్టమైన చర్యలు చేపట్టి బయోమెట్రిక్ విధానాన్ని అమలు పరిస్తే అడ్మిషన్లపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.



కళాశాలల్లో అరకొర సౌకర్యాలు

జిల్లాలోని కళాశాలల్లో సౌకర్యాల లేమి స్పష్టంగా కనిపిస్తోంది. ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు తమిళనాడులో ఆరు కళాశాలలను పరిశీలించారు. సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయి. మనతో పోల్చుకుంటే సౌకర్యాలు అక్కడ బాగున్నాయి. ఈ ఏడాది రాష్ట్రం నుంచి ఎక్కువ మంది విద్యార్థులు అటువైపు వెళ్లారు. ముఖ్యంగా విద్యార్థులకు బీటెక్ ప్రథమ సంవత్సరం నుంచే నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వాలి. కళాశాలల్లో చేరిన వెంటనే జీవితం ఎలా ఉంటుంది అనే అంశంపై అవగాహన కల్పించాలి. కార్పొరేట్ కళాశాలల్లో బట్టీ చదువులతో వచ్చిన విద్యార్థులను ఏదో చివరి సంవత్సరంలో నైపుణ్యాలపై శిక్షణ ఇస్తామంటే వెనుకపడే అవకాశం ఉంది.

- ఆచార్య సత్యనారాయణ, డైరెక్టర్, జేఎన్‌టీయూ

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

	Author	Book
A.	Y.V.Reddy	(i) A Life in Science
B.	C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C.	Arundhati Roy	(iii) Matoshree
D.	Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

	Company	Country
A.	Toyota Motors	(i) USA
B.	Berkshire Hathaway	(ii) Germany
C.	Volkswagen	(iii) South Korea
D.	Samsung Electronics	(iv) France
E.	AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) 1 Ω = 10^{10} ab Ω బి) 1 Ω = 10^{8} ab Ω
సి) 1 Ω = 10^{9} ab Ω డి) 1 Ω = 10^{7} ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^5 J బి) 36 x 10^5 ev
సి) 36 x 10^6 J డి) 36 x 10^3 J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω. అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, దృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, దృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^4 T బి) 10^3 T సి) 10^2 T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^2 Ω బి) 10^4 Ω సి) 10^5 Ω డి) 10^6 Ω

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) w = iRt బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) p = vi బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) Q = mst బి) Q = ms/t
సి) Q = m/st డి) Q = ms

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

వరినాట్లు వద్దు.. తాగునీటికే ప్రాధాన్యమిద్దాం

- క్లిష్టపరిస్థితుల్లో ఉన్నాం.. సహకరించండి..
- కరువు నివారణకు 'ప్రత్యామ్నాయమే' శరణ్యం
- విద్యార్థుల్లో మార్పు వచ్చేలా సంస్కరణలు
- రైతు అడిగితే బ్యాంకర్లు నగదు ఇవ్వాల్సిందే
- ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో కలెక్టర్ వీరపాండ్యన్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-అనంతపురం)

'జిల్లాలో క్లిష్ట పరిస్థితులున్నాయి. లోటు వర్ష పాతం నమోదైంది. ఖరీఫ్ బాగా దెబ్బతినింది. రాష్ట్రంలోనే వేరుశనగ సాగులో అగ్రగామిగా ఉన్న జిల్లాలో ఈఏడాది ఆ పంట చాలా తక్కువ శాతం సాగయింది. ఈ జిల్లా వాతావరణ పరిస్థితుల రీత్యా జూన్, జూలై, ఆగస్టు నెలల్లో మంచి వర్షాలు కురవాలి. కానీ అలా కురవలేదు. దీని ప్రభావం వేరుశనగ సాగుపై పడింది. ఆరులక్షల హెక్టార్లలో ఆ పంట సాగుకావాల్సి ఉండగా తీవ్ర వర్షాభావం ఎదురు కావడంతో 3.18 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగయింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 53శాతంగా ఉంది. ఇప్పటికే అదును దాటిపోయింది. ఇకపై ఎవరూ వేరుశనగ సాగు చేయవద్దని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే తాగునీటికే కొరతగా ఉన్నందున వరిపంట సాగు జోలికి వెళ్లకుండా రైతులు సహకరించాలి' అని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న : జిల్లాలోని ప్రస్తుత ప్రధాన సమస్యలేమిటి ?

కలెక్టర్: నీరే ప్రధాన సమస్య. వర్షం కురవలేదు. పంటలు సరిగా సాగు చేయలేదు. తాగునీటికీ ఇబ్బందులెదురయ్యే పరిస్థితులున్నాయి. కరువు పరిస్థితులతో వలసలు కొనసాగుతున్నాయి.

ప్రశ్న : జిల్లాను ఈ పరిస్థితుల నుంచి గట్టెంకించడానికి మీ ప్రణాళిక?

కలెక్టర్: జిల్లా ప్రజలెవరూ భయపడాల్సిన పనిలేదు. తాగునీటి కోసం తుంగభద్ర జలాశయం నుంచి 8 టీఎంసీలు తీసుకోవడానికి ఇండెంట్ పెట్టాం. బళ్లారి కలెక్టర్‌తో మాట్లాడాను. రెండురోజుల్లో 500 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేసే అవకాశాలున్నాయి. ఈ నెలాఖరుకు 1000 క్యూసెక్కులు విడుదల చేసేలా ఇండెంట్ పెడతాం. అయితే.. రైతులు ఈ సమయంలో సహకరించాలి. ఎక్కడా వరి నాట్లు వేయవద్దు. తాగునీటికే ప్రాధాన్యమిస్తున్నాం.

ప్రశ్న : జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల సాగుకోసం ఏర్పాట్లు?

కలెక్టర్: ప్రత్యామ్నాయ పంటల సాగుకోసం అన్ని ఏర్పాట్లూ సిద్ధం చేశాం. 100 శాతం సబ్సిడీతో విత్తనాలు శనివారం నుంచే సరఫరా చేస్తున్నాం. మొబైల్‌యాప్ ద్వారా విత్తనాల పంపిణీ ప్రారంభించాం. స్టాకు రెడీగా ఉంది. ఇంకా అవసరమైతే సమకూరుస్తాం. పాస్‌బుక్‌లోని భూమి విస్తీర్ణం ఆధారంగానే విత్తనాలు సరఫరా చేస్తాం.

ప్రశ్న : జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఎదుర్కోడానికి మీ ప్రణాళిక?

కలెక్టర్: అవును. తీవ్రంగా ఉంది. బోర్లు ఎండిపోయాయి. హిందూపురం, కదిరి, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో మరీ తీవ్రంగా ఉంది. ఇప్పటికే అత్యవసర నిధుల కింద రూ. 4 కోట్లు కేటాయించాం. హెచ్చెల్సీ ద్వారా నీరు విడుదల చేయాలని బళ్లారి కలెక్టర్‌కు లేఖ రాశాం. ఇప్పటికే జిల్లాలో 275 గ్రామాలకు నీరు సరఫరా చేస్తున్నాం. గత 33 ఏళ్లలో 25 సంత్సరాలు ఇలాంటి పరిస్థితి ఏర్పడినట్టు రికార్డులు చెబుతున్నాయి.

ప్రశ్న : జిల్లాలో హంద్రీనీవా రెండోదశ పనుల పురోగతి గురించి వివరిస్తారా?

కలెక్టర్: మల్యాలనుంచి జీడిపల్లి వరకు ప్రధాన కాలువ వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే 30శాతం పనులు పూర్తయ్యాయి. కాలువకు నీటిని వదిలిన సమయంలో పనులు నిలిచిపోయే అవకాశాలున్నాయి. ఇక రెం డో దశపనులు కూడా డిసెంబరునాటికి పూర్తయ్యే అవకాశాలున్నాయి. పుట్టపర్తి ప్రాంతంలో భూసేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగితే పనులు పూర్తయినట్టే.

ప్రశ్న : సీఎం వరాలిచ్చిన మేరకు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరగలేదనే విమర్శలున్నాయి. దీనిపై మీ అభిప్రాయం?

కలెక్టర్: సీఎం చెప్పిన ప్రకారం జిల్లాలో పరిశ్రమలు రూపుదిద్దుకుంటాయి. కియ కార్ల పరిశ్రమ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఐదుదశల్లో ఇప్పటికే మూడుదశల చదును పనులు పూర్తయ్యాయి. అక్టోబరుకల్లా ఆ రెండు దశలూ పూర్తవుతాయి. ఆ తరువాత భూమి పూజ ఉంటుంది. కియ ప్రైవేటు సంస్థ కావడంతో దాని యాజమాన్యం చూపిన శ్రద్ధ ప్రకారం పనులు సాగుతున్నాయి. బెల్, నాసన్ లాంటివి ప్రభుత్వ రంగ సంస్థలు. వాటికి పెద్ద ప్రాసెస్ ఉంటుంది. అందుకే ఆలస్యమవుతోంది.

ప్రశ్న : సెంట్రల్ యూనివర్సిటీ, ఎనర్జీ యూనివర్సిటీ పరిస్థితి?

కలెక్టర్: సెంట్రల్ యూనివర్సిటీ ప్రాసెస్, అమెండ్‌మెంట్ ఆలస్యమవుతోంది. ఎనర్జీ యూనివర్సిటీకి బడ్జెట్ కేటాయించారు. 250 ఎకరాల భూసేకరణ చేశాం. పరిశీలన బృందం కూడా సంతృప్తి వ్యక్తం చేసింది.

ప్రశ్న : సీఎం మిమ్మల్ని ఏరికోరి అనంతపురానికి కలెక్టర్‌గా వేశారు? అభివృద్ధిలో మీ మార్కు చూపిస్తారా?

కలెక్టర్: అవును. నామీద నమ్మకంతోనే సీఎం చంద్రబాబు నన్ను ఇక్కడ నియ మించారు. నేను వచ్చిన తరువాత గ్యాస్ కనెక్షన్లపై దృష్టి సారించాను. 100 శాతం పూర్తి చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచాం. పెన్షన్ల పంపిణీలో కూడా మనమే ముందున్నాం. నెల మొదటి మూడురోజుల్లో 80శాతం పూర్తి చేస్తున్నాం. 7 రోజుల్లో 95శాతం, వందశాతం చేయడానికి కసరత్తు చేస్తున్నాం. ఇన్‌పుట్ సబ్సిడీ సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు ప్రాధాన్యమిస్తున్నాను.

ఇప్పటికే రూ. 900 కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశాం. వాతావరణ బీమా కూడా రూ. 419 కోట్లు జమ చేశాం. అంతేకాదు.. రైతులు అడిగితే బ్యాంకర్లు నగదు రూపంలో సొమ్ము ఇవ్వాల్సిందే. బాకీలకు జమ చేసుకోకూడదు. అలా ఎక్కడైనా ఇవ్వకపోతే నాకు ఫిర్యాదు చేయవచ్చు.

ప్రశ్న : చివరగా.. ఈ జిల్లాలో కరువు, వలసలు ప్రధాన సమస్యలు. వీటినుంచి జిల్లాను బయటపడేయడానికి మీరేమైనా సంస్కరణలు చేపట్టే అవకాశాలున్నాయా?

కలెక్టర్: జిల్లాలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. జిల్లాలో రైతులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులకు కరువు, వలసల గురించి బాగా తెలుసు. వారు పరిహారానికి, పోరాటాలకు అలవాటు పడ్డారు. మార్పు రావాల్సింది యు వత, విద్యార్థుల్లోనే. అందుకే ముందుగా పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో మార్పు కోసం నేను ప్రయత్నించాలనుకుంటున్నా. అందుకోసమే చదువు.. ఎదుగు అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. అలాగే మీట్‌ది కలెక్టర్ అనే కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నాం. చదువు-ఎదుగు కార్యక్రమంలో ప్రతి విద్యార్థి అకడమిక్ పుస్తకాలు కాకుండా నెలకు వారికి నచ్చిన ఒక పుస్తకం చదవాలి. నెలకు రెండుగంటలపాటు జరిగే సమీక్షలో ప్రతి విద్యార్థి ఆ పుస్తకంలోని విషయాలను క్లుప్తంగా వివరించాలి. ఇందుకోసం జిల్లాలో 63 లైబ్రరీలున్నాయి. వాటిలో విద్యార్థి కోరుకునే పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటాం. అవి లేకపోతే ఎక్కడినుంచైనా తెప్పించి ఇచ్చే బాధ్యత నాది.

ప్రతి మూడో గురువారం పుస్తక సమీక్ష ఉంటుంది. ప్రతి సోమవారం పాఠశాల విద్యార్థులు విడతల వారీగా గ్రీవెన్స్‌కు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నాం. వారు అక్కడి పరిస్థితిని గమనించి కొంతసేపు నాతో మాట్లాడవచ్చు. కళాశాల విద్యార్థులు మాత్రం నెలకు అర్ధరోజు నాతో గడిపేలా ఏర్పాట్లు చేస్తున్నాం. దీనివల్ల విద్యార్థులకు పరిపాలనపై అవగాహన ఏర్పడుతుంది. అక్కడి నుంచే వారి ఆలోచన, పట్టుదల ప్రారంభమవుతాయి. పాఠ్యపుస్తకాలే కాకుండా ఇతర పుస్తకాలు చదివి వివరించడం వల్ల వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. జిల్లాలో నెలకొన్న కరువు, వలసల వంటి పరిస్థితులపై ఆలోచించే విధంగా వారిని తయారు చేస్తాం. క్రమంగా వారిలో వచ్చే పరిణతితో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి పంటల్లో మార్పులే గాకుండా జీవన విధానంలో కూడా మార్పు తెచ్చి జిల్లాను మెరుగుపరిచే ప్రయత్నం చేస్తాం. ఇక యువతలో నైపుణ్యాన్ని పెంచే అంశానికి మొట్టమొదటి ప్రాధాన్యత ఇస్తాం.

జిల్లాలో భారీ పరిశ్రమలు వెలుస్తున్నాయి. వాటిలో ఉన్నత ఉద్యోగాలకు తగ్గట్టుగా జిల్లాలోని యువత సిద్ధంగా లేదు. అందుకు అవసరమైన శిక్షణతో నైపుణ్యం పెంచుతాం. జిల్లాలోని ఉద్యోగాలు జిల్లా యువతకే ఇచ్చేలా కృషి చేస్తాం. ఈ విధానాల వల్ల జిల్లాలో మార్పులు తీసుకురావచ్చని నమ్ముతున్నా.



గైనిక్‌వార్డులో చికిత్స పొందుతున్న యువతి

ఆశ్రయం పొందిన యువతికి సురక్షిత ప్రసవం

3 నెలలుగా సేవాసదనంలోనే ఆశ్రయం

అనంతపురం వైద్యం: జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ పరిధిలోని సేవాసదనంలో ఆశ్రయం పొందుతున్న అనాథ యువతి సోమవారం ఉదయం సర్వజనాస్పత్రిలో సురక్షితంగా ప్రసవం పొందింది. మగ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాలు కింది విధంగా ఉన్నాయి. మూడు నెలల క్రితం బుక్కరాయ సముద్రంలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న ఓ యువతిని (బిజిలి) బీకేఎస్ పోలీసులు గుర్తించి చైల్డ్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వడంతో ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ ఉషఫణికర్ అదేశాల మేరకు తాత్కాలికంగా సేవాసదనంలో ఆశ్రయం కల్పించారు. అయితే ఆ యువతికి తెలుగు రాదు. ఆమె మాట్లాడే భాషను బట్టి జార్ఖండ్ రా ష్ట్రానికి చెందినదిగా భావించారు. అప్పటికే ఆమె గర్భవతిగా ఉండడంతో ప్రతిరోజూ సేవాసదనం, శిశుగృహ, చైల్డ్‌లైన్ 1098, ఐసీపీఎస్, సఖీ కేంద్రం సిబ్బంది తగిన వైద్యపరీక్షలు నిర్వహిస్తూవచ్చారు. చివరికి సోమవారం ఆమెకు నొప్పులు రావడంతో ఆశాఖ ఇన్‌చార్జి పీడీ క్రిష్ణకుమారి అదేశాల మేరకు సిబ్బంది ప్రభుత్వాస్పత్రిలో చేర్పించగా..వైద్యులు సురక్షితంగా ప్రసవం చేశారు. అయితే బిడ్డ ఆరోగ్యం విషమంగా ఉండడంతో ఐసీయూలో ఉంచి వైద్యచికిత్సలు అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. ఏదిఏమైనా సరైన సమయంలో వైద్యసేవలందించి.. సురక్షింతగా ప్రసవం పొందేలా చూసిన పలువురు అధికారులు, సిబ్బందిని పలువురు అభినందిస్తున్నారు.

స్వీపింగ్ మిషన్ బిల్లుకు గ్రీన్‌సిగ్నల్...!

- పార్ట్ బిల్లుకు ఆమోదం తెలిపిన ఎస్ఈ
- కమిషనర్ వద్దకు ఫైల్

అనంతపురం కార్పొరేషన్: నగరపాలక సంస్థలో స్వీపింగ్ మిషన్ బిల్లుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. పార్ట్ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. ఎస్ఈ నాగమోహన్ సోమవారం దానికి ఆమోదం తెలిపారు. సంబంధిత బిల్లు ఫైల్‌ను ఈ-ఆఫీస్‌లో అప్‌లోడ్ చేశారు. ఆ బిల్లు ఫైల్ కమిషనర్ చెంతకు చేరింది. గత ఏడాది స్వీపింగ్ మిషన్‌ను నగరానికి తెప్పించారు. సుమారు రూ. 33 లక్షలతో కొనుగోలు చేశారు. దీన్ని గత ఏడాది పాలకులు, అధికారులు అట్టహాసంగా ప్రా రంభించారు. అయితే ఆ మిషన్ కొనుగోలుపై ఆరంభంలో భారీ స్థాయిలో విమర్శలు వచ్చాయి. వామపక్షాలు, కార్మికసంఘాల నాయకులు నిరసనలు తెలిపారు. దీంతో కొన్ని నెలలు ఆ మిషన్‌ను నడిపిన నగరపాలక సంస్థ అధికారులు ఆ తర్వాత ఏమైందో తెలియదు కానీ... మూలనపెట్టారు. అలాగే ఆ మిషన్‌కు బిల్లు చెల్లింపు పై కూడా నీలినీడలు కమ్ముకున్నాయి. దీంతో ఎస్ఈగా సత్యనారాయణ ఉన్నప్పుడు కూడా మూడు రోజుల పాటు మిషన్‌ను పరిశీలించి.. సామర్థ్యాన్ని పరీక్షించారు. తర్వాత ఆ మిషన్‌కు పార్ట్ బిల్లు చేయాలంటూ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఆమోద ముద్రవేసింది. ఎస్ఈగా నాగమోహన్ వచ్చాక ఆయన కూడా మిషన్ సామర్థ్యాన్ని పరీక్షించారు. ఎట్టకేలకు ఆయన మిషన్ పార్ట్ బిల్లు సుమారు రూ. 26.30 లక్షలకు ఆమోద ముద్ర వేశారు. దీంతో సంబంధిత ఫైల్ కమిషనర్ చెంతకు చేరింది.

3 నెలల ట్రయల్ రన్ తర్వాత పూర్తి బిల్ చేస్తాం

- నాగమోహన్, ఎస్ఈ

స్వీపింగ్ మిషన్ పనితీరు పరిశీలించాం. మిషన్ పార్ట్ బిల్లును 70 శాతం చేస్తాం. అయితే మూడు నెలలపాటు ఆ మిషన్ ట్రయల్ రన్ చేస్తాం. మిషన్‌కు డీజిల్ మున్సిపల్ కార్పొరేషన్ అందిస్తుంది. నిర్వహణ బాధ్యతను మిషన్ సరఫరా చేసిన కాంట్రాక్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. మూడు నెలల తర్వాతే పూర్తి స్థాయి బిల్లు చెల్లిస్తాం. అయితే పార్ట్ బిల్ చెల్లింపునకు సిఫార్సు చేశాను. కమిషనర్ నుంచి ఆమోదం రావాల్సి ఉంది.

నేడు వైద్యఆరోగ్యశాఖ ఏడీ గీతా ప్రసాదిని రాక

24 వరకు వీఐఏపై శిక్షణతరగతులు - రేపు ఎన్‌సీడీ కేంద్రం ప్రారంభం

డీఎంహెచ్ఓ వెంకటరమణ

అనంతపురం వైద్యం: వైద్యఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ గీతాప్రసాదిని మంగళవారం జిల్లాకు రానున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ తెలిపారు. బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రిలో ఈ నెల 22, 23, 24 తేదీల్లో గర్భకోశ కేన్సర్ నివారణ(వీఐఏ)పై జిల్లాలోని వివిధ ప్రభుత్వాస్పత్రుల్లో పనిచేస్తున్న స్టాఫ్‌నర్సులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అలాగే జిల్లాలోని స్టాఫ్‌నర్సులకు బ్యాచ్‌ల వారీగా శిక్షణ నిర్వహించి గర్భకోశ కేన్సర్ వ్యాధిగ్రస్థులకు తగిన చికిత్సలందించనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుం డా నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) కేంద్రాన్ని ఈనెల 23న ఏడీ గీతా ప్రసాదిని చేతులు మీదుగా ప్రారంభించనున్నట్లు తెలియజేశారు.

26న ఐఏబీ సమావేశం

- అధికారులందరూ హాజరుకావాలి
- జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్

అనంతపురం వైద్యం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 26వతేదీ మధ్యాహ్నం 3గంటలకు ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు(ఐఏబీ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆ శాఖ పలు విభాగాల అధికారులు, సిబ్బంది తగిన నివేదికలతో తప్పకుండా హాజరుకావాలని ఆయన తెలియజేశారు.


ఓపెన్ యూనివర్సిటీలో సెమిస్టర్ విధానం

రాయదుర్గంరూరల్ : విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు యూనివర్సిటీ కోఆర్డినేటర్ నరసింహాచారి, ప్రిన్సిపాల్ డాక్టర్ కళావతి సోమవారం పేర్కొన్నారు. అకడమిక్ కౌన్సిలర్లు ఛాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టమ్‌పై అవగాహన కల్పించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఓపెన్ యూనివర్సిటీలో సార్వత్రిక సీబీసీఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. 2017-18 సంవత్సరంలో డిగ్రీ కోర్సుల్లో చేరే విద్యార్థులు సీబీసీఎస్ కిందనే సబ్జెక్టులను ఎంచుకోవాలన్నారు. అలాగే డిగ్రీ, పీజీ కోర్సుల్లో 24వ తేదీ వరకు గడువు ఉన్నట్లు తెలిపారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు మంగళవారం కర్నూలులో ఉంటారు.




రాయదుర్గం : మధు : నేనే రాజు నేనే మంత్రి
కేబీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్‌వీ సినిమాక్స్ : లై
కణేకల్లు - శ్రీ చిక్కణ్ణేశ్వర : జయ జానకి నాయక
ఉద్దేహాళ్ : తాజ్ : నిన్నుకోరి

ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి

రాయదుర్గంటౌన్ : న్యాయవాది తిప్పారెడ్డిపై అక్రమంగా కేసు బనాయించిన కణేకల్లు ఎస్‌ఐ, రాయదుర్గం సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌని వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డీజీపీ, డీఐజీ, ఎస్పీ, డీఎస్పీలకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15వ తేదీ న్యాయవాది తిప్పారెడ్డి ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల వరకు న్యాయస్థానంలో ఉన్నట్లు తెలిపారు. అయితే కణేకల్లు ఎస్ఐ తుంబిగనూరు గ్రామంలో 15వ తేదీ ఉదయం 10.30 గంటలకు జరిగిన ఓ ఘర్షణలో తిప్పారెడ్డి నేరానికి పాల్పడినట్లు ఎఫ్ఐఆర్ ఫైలు చేయడం దారుణమన్నారు.

దుగ్గిలమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రాయదుర్గంటౌన్ : పట్టణంలోని పుట్టప్ప తోట సమీపంలో ఉన్న దుగ్గిలమ్మ దేవాలయంలో అమ్మవారి జాతర నిర్వహణకు సోమవారం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, వార్డు కౌన్సిలర్ ముచ్చిగి నాగరాజు ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

మీకోసంలో తొమ్మిది ఫిర్యాదులు

గుమ్మఘట్ట : ప్రజాసమస్యల పరిష్కారం కోసం సోమవారం నిర్వహించే మీ కోసం కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి తొమ్మిది ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ అఫ్జల్‌ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మునెయ్య, ఏపీవో వెంకటేశ్వర్‌నాయక్, వెలుగు ఏపీఎం రామాంజనేయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మమత, రమాదేవి పాల్గొన్నారు. ఫిర్యాదులు అందిన వాటిలో ఎన్ఎఫ్‌బీఎస్ ఆర్థిక సహాయం కోసం ఒకటి, వితంతు పింఛన్ కోసం ఒకటి, ఇంటి పట్టాల కోసం నాలుగు, ప్రభుత్వ పక్కా గృహాల నిర్మాణం కోసం మూడు ఫిర్యాదులు వచ్చాయన్నారు.

కణేకల్లులో : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 13 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీవాణి తెలిపారు. వీటిని ఆయా శాఖల అధికారులకు బదిలీ చేశామన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ బారెన్‌సాబ్, ఏవో శ్రీనివాసులు, విద్యుత్ ఏఈ భీమలింగ, వెలుగు ఏపీఎం సర్దానప్ప, హౌసింగ్ ఏఈ వాసంతి, ఎంఈవో బసవరాజుగౌడ్, ఆర్ఐ పోతన్న, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి ఎనిమిది అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రేషన్‌కార్డుకు ఐదు, రోడ్డును వెడల్పు చేయాలని మున్సిపల్ అధికారులకు ఒకటి, పింఛన్ కోసం రెండు, మురుగునీటి కాలువ నిర్మాణం వెంటనే చేపట్టాలని ఒకటి వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పేర్కొన్నారు.

డీ హీరేహాళ్‌లో : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి 16 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ ఖతిజాన్ కుబ్రా చెప్పారు. వివిధ గ్రామాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల వారికి బదిలీ చేసినట్లు తెలిపారు.

పౌర సేవల హక్కులపై అవగాహన అవసరం

రాయదుర్గంరూరల్ : పౌరసేవల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని లోక్‌సత్తా తాలూకా అధ్యక్షుడు వెంకటరమణ బాబు పేర్కొన్నారు. సోమవారం టీ వీరాపురం గ్రామంలో ప్రజలకు పౌరసేవల హక్కులపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి చట్టాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు వివిధ సంస్థలు ముందుకు రావాలన్నారు. పౌరసేవల హక్కులపై అవగాహన లేక అనేక మంది అధికారులకు లంచాలు ఇచ్చి పనులు చేయించుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జి, గంగప్ప, ఆంజనేయులు, పాల్గొన్నారు.



రాయదుర్గం, కణేకల్లులో రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు విజయకుమార్, ఎంపీపీ ఫాతిమాబీ

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

గుమ్మఘట్ట : కరువు పరిస్థితుల దృష్ట్యా రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తనాలు అందిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు పూల నాగరాజు కోరారు. సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయాధికారులు రైతులకు పంపిణీ చేస్తున్న సబ్సిడీ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి మాట్లాడుతూ అవసరమున్న రైతులు మాత్రమే ప్రత్యామ్నాయ పంటలు సాగుకు అనువైన విత్తనాలను పొందాలన్నారు. రాబోయే రోజుల్లో భైరవాన్‌తిప్ప రిజర్వాయర్‌కు నీరందితే ఇక్కడి రైతులందరూ ఆనందంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాలయ్య, సర్పంచ్ మారెక్క, వ్యవసాయాధికారి కృష్ణ భగవాన్, టీడీపీ నాయకులు జగదీష్, దానవేంద్ర, రంగస్వామి, గోవిందు, రాజు, సర్పంచ్ గంగాధర పాల్గొన్నారు.

రాయదుర్గంరూరల్‌లో : రైతులకు ఉచితంగా నవధాన్యాలు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో సోమవారం కొంతానపల్లి గ్రామ రైతులకు ఉచితంగా నవధాన్య విత్తనాలు పంపిణీ చేశారు. ఉలవలు, సజ్జ, కందులు, జొన్నలు, పెసర, కొర్రలు, మేత జొన్న గింజలతో పాటు నవధాన్యాల కిట్‌లను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఏవో విజయ్‌జ్యోత్ కుమార్, రైతులు రమేష్ నాయక్, నీలకంఠప్ప, నాగప్ప, శివకుమార్ పాల్గొన్నారు.

కణేకల్లులో : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ షేక్ ఫాతిమాబీ, కన్వీనర్ లాలెప్ప, ఉప సర్పంచ్ ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్రంలో రైతులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలను వారు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్రీనివాసులు, ఏఈవో విజయ్‌కుమార్, చాంద్ బాషా, వండ్రప్ప, సజీర్ పాల్గొన్నారు.

డీ హీరేహాళ్‌లో : రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన విత్తనాన్ని ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో ఉచితంగా అందిస్తున్నట్లు వ్యవసాయాధికారి నిర్మల్‌కుమార్ చెప్పారు. మంగళవారం మురడి, హాలికల్లు, దొడమట్ట గ్రామాల రైతులకు విత్తన పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

ఘనంగా దొణ గంగమ్మ జాతర


దొణగంగమ్మ దోణి వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రాయదుర్గం రూరల్ : మండలంలోని టీ వీరాపురం గ్రామ సమీపంలో దొణగంగమ్మ జాతర సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి గంగపూజ, అమ్మ తాభిషేకం, కుంకుమార్చన, పుష్పాలంకరణ, వస్త్రాలంకరణ, ఆకుపూజ తదితర పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ఇవేలాది మంది భక్తులు దోణికి గంగపూజ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అమ్మవారిని అందంగా అలంకరించి రథంపై ప్రతిష్ఠించి గ్రామపురవీధుల్లో లాగారు. ప్రతి ఏడాది శ్రావణమాసం చివరి వారంలో టీ వీరాపురం గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన దొణగంగమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. టీ వీరాపురం, గ్రామదట్ల, కొండాపురం, కణేకల్లు, కొంతానపల్లి, ఆర్‌బీవంక, ఉడేగోళం, భూపసముద్రం, బానేపల్లి, ఆర్‌బీ వంక చెళ్లకెర, మొలకాల్మూరు, రాయదుర్గం తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జాతర సందర్భంగా దేవాలయం వద్ద పెద్దఎత్తున బొమ్మల, గాజుల, తినుబండారాల దుకాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. వేలాది మంది భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి, దోణికు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు సర్పంచ్ సుంకన్న, ఎంపిపి భారతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని అమ్మవారిని వేడుకున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ

బొమ్మనహళ్ : మండలంలోని ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం నుంచి ఎల్‌బీనగర్, ఉద్దేహాళ్, కురువళ్లి, దేవగిరి, బండూరు, సిద్ధరాంపురం, కల్లుహోళ్, గోవిందవాడ, దర్గాహోన్నూరు గ్రామాల్లో పర్యటించారు. గ్రామాలలోని కార్యకర్తలను, నాయకులను కలుసుకునేందుకు వచ్చామని, కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని, ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. వచ్చే ఏడాదిలోగా ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఎన్టీఆర్ ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బలరామిరెడ్డి, టీడీపీ నాయకులు జగన్నాథరెడ్డి, నారాయణస్వామి, రాజ్‌కుమార్, మోహన్ బాబు, శరణప్ప, శివశంకర్ రెడ్డి, బాబు, శ్రీనివాసులు, వెంకటేశులు, మహేంద్ర, టీడీపీ కాంతారావు, మోహన్‌దాస్, సర్పంచ్‌లు సుదర్శన్‌రెడ్డి, నాగరాజు, కేశప్ప, దేవేంద్రప్ప, రాయదుర్గం నాయకులు సంపత్‌కుమార్, ప్రహ్లాదరావు పాల్గొన్నారు.

అధికారులతో సమావేశం : గ్రామాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను హెచ్చరించారు. ఏ గ్రామంలోనూ తాగునీటి, విద్యుత్, రెవెన్యూ సమస్యలు ఉండకూడదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివయ్య, ఎంపీడీవో గంగన్న, ఏఈలు లక్ష్మీనారాయణ, ఖలీలుల్లా బేగ్, సుధాకర్, వెంకటేశులు, ఏపీఎం రియాజ్‌బేగ్, ఇతర శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


పయ్యావుల రామప్పను కలిసిన ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి

రక్తదాన శిబిరానికి స్పందన

రాయదుర్గంరూరల్ : పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో మెగా ఫ్యాన్స్ నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన వచ్చింది. ఆల్ మెగా ఫ్యామిలీ అధ్యక్షుడు కేబీ హరికృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చిరు అభిమానులు 86 మంది రక్తదానం చేశారు. మంగళవారం చిరంజీవి జన్మదినం సందర్భంగా రామకృష్ణ వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మెగా అభిమానులు కృష్ణ, గంగాధర, నిసార్, సురేష్, హంపన్న పాల్గొన్నారు.

రేపు ఇంటర్వ్యూలు

రాయదుర్గంటౌన్ : పురపాలక సంఘం పరిధిలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా రుణాల మంజూరుకు 23వ తేదీన పురపాలక సంఘం కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మోతీకృష్ణ తెలిపారు. బీసీ కార్పొరేషన్ 50 యూనిట్లు, కాపు కార్పొరేషన్ 75, ఎస్సీ కార్పొరేషన్ 102, ఎస్టీ కార్పొరేషన్ 8, మైనార్టీ కార్పొరేషన్ 44 చొప్పున 279 యూనిట్లకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాయదుర్గం మండలంలో : మండల పరిధిలో నిరుద్యోగ యువతీ యువకులకు 24వ తేదీన సబ్సిడీ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సోమవారం ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఎస్సీలకు 52, ఎస్టీలకు 8, బీసీలకు 100, మైనార్టీలకు 9, కాపులకు 80 యూనిట్లకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఫారమ్‌ను, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్, ఆధార్ కార్డులు, మార్కుల జాబితాతో రావాలన్నారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించం : చైర్‌పర్సన్


మాట్లాడుతున్న చైర్‌పర్సన్

రాయదుర్గంటౌన్ : నాసిరకమైన గొర్రెలు, మేకల మాంసాన్ని విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం జ్యోతి అన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలోని ఆమె చాంబర్‌లో సోమవారం పట్టణంలోని చికెన్, మటన్ వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు హాని కలిగించే అనారోగ్యకరమైన మేకలు, గొర్రెలు, కోడి మాంసాన్ని విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. నాసిరకమైన మాంసం విక్రయించినట్లు తేలితే ఆరు నెలల జైలుశిక్ష, నాన్ బెయిల్ కింద శిక్షకు గురవుతారని కమిషనర్ మోతీకృష్ణ మాంసం విక్రయదారులకు హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్యామ్, పశువైద్యాధికారి ప్రదీప్ పాల్గొన్నారు.

వికలాంగ చిన్నారిపైనా కనికరం లేదాయె..!

- రెండేళ్లుగా పింఛన్ కోసం ప్రదక్షిణలు

- మీకోసంలో గోడు వినిపించిన తండ్రి




మీకోసంలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వీరపాండ్యన్, పింఛన్ కోసం కూతురు భవితను తీసుకొచ్చిన తండ్రి

అనంతపురం కలెక్టరేట్: ఈ చిన్నారిని చూస్తే ఎవరికైనా మనసు చలించకమానదు. పుట్టుకతోనే వెన్నెముకపై గడ్డ పుట్టింది. దాని మూలంగా వెన్నెముక దెబ్బతిని కాళ్లు పనిచేయకుండా పోయాయి. దీంతో బుడిబుడి నడకలు నడవాల్సిన వయస్సులో ఆ చిన్నారి జీవచ్ఛవంలా ఉండిపోయింది. దీంతో ఆ చిన్నారి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. ముదిగుబ్బ మండల కేంద్రానికి చెందిన సుధాకర్, శశికళ దంపతుల రెండవ కుమార్తె భవిత. వయస్సు ఆరు సంవత్సరాలు. సెలూన్ షాపు నిర్వహిస్తూ సుధాకర్ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పుట్టుకతోనే వెన్నెముకపై గడ్డ ఉండడంతో అప్పులు చేసి ఆపరేషన్ చేయించా రు. గడ్డనైతే తొలగించారు గానీ వెన్నెముక పూర్తిగా పనిచేసేలా డాక్టర్లు చేయలేకపోయారు. కాళ్లు పనిచేయకపోవడంతో నడవలేని స్థితిలో ఉండిపోయింది. దీంతో తమ కుమార్తెను కంటికి రెప్పలా చూసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆ చిన్నారికి 90 శాతం వికలంగత్వం ఉన్నట్లు సంబంధిత అధికారులు ధృవీకరణ పత్రం ఇచ్చారు. వికలాంగ పింఛన్ ఇప్పించాలని రెండేళ్లుగా తన కుమార్తెను ఎత్తుకుని అధికారుల చుట్టూ తిరుగుతూ అర్జీలు పెట్టుకుంటున్నాడు. వికలాంగ చిన్నారిని చూసైనా ఏ అధికారీ చలించలేదనని, ఇప్పటి వరకు పింఛన్ మంజూరు చేయలేదని బాధిత చిన్నారి తండ్రి సుధాకర్ కన్నీటి పర్యమంతమయ్యాడు. మీకోసంలో ఉన్నతాధికారులకు గోడు వినిపించాడు. తన కుమార్తెకు పింఛన్ ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నాడు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీకోసంలో కలెక్టర్ వీరపాండ్యన్, జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, డీఆర్‌ఓ మల్లీశ్వరి, యువజన సంక్షేమ శాఖాధికారి వెంకటేశం ఫిర్యాదుదారులనుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 542 అర్జీలు రాగా, వాటిలో 70 వరకు ఇన్‌పుట్ సబ్సిడీ కోసం వచ్చాయి. అంతకుముందు మీకోసంలో వచ్చిన అర్జీలపై కలెక్టర్ సమీక్షించారు. వాటిలో 95.39 శాతం మాత్రమే పరిష్కరించామని అధికారులు పేర్కొన్నారు. దీంతో వంద శాతం పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. గడు వు దాటిన 1060 సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించడం సరికాదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖకు 303 సమస్యలు రాగా కేవలం 79 మాత్రమే పరిష్కరించారన్నారు. పెండింగ్‌లోని సమస్యలను వెంటనే పరిష్క రించాలని డీఎస్‌ఓను ఆదేశించారు. ఈ ఆఫీస్ నిర్వహణలోనూ జిల్లా 12 స్థానంలో ఉందని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కోర్టు, ఆర్థిక పరమైన విషయాలు తప్ప మిగిలిన ఫైళ్లు తప్పని సరిగా ఈ ఆఫీస్ ద్వారా పంపాలని ఆదేశించారు.

- అనంతపురం తహసీల్దార్ కార్యాలయాన్ని అర్బన్, రూరల్‌గా విభజించి ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్, సీపీఐ నాయకుడు జాఫర్ కోరారు. జిల్లాకేంద్రం కావడంతో ప్ర స్తుతం పనిచేస్తున్న తహసీల్దార్, ఆర్‌ఐలు ప్రొటోకాల్ విధులకు వెళ్లేందుకే సరిపోతోందన్నారు. దీనిమూలంగా సామాన్య ప్రజలకు సేవలు అందడం లేదన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులు,సిబ్బందిని నియమించాలని కోరారు.

- అనంతపురం నగరంలోని శ్రీసాయిలక్ష్మి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం తమ నుంచి రూ.50 లక్షలకుపైగా డబ్బులు అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించకుండా మోసం చేస్తోందని మీకోసంలో జేసీ ఎదుట బాధితులు ఆవేదన చెందారు. సోమవారం మీకోసంకు బాధితులు రామలింగారెడ్డి, ప్రభాకర్, ఉమామహేశ్వర్, గోపాల్, జానీ, కాంతమ్మ, అరుణకుమారి, సులోచన తదితరులు వచ్చారు. తమకు జరిగిన అన్యాయంపై జేసీ దృష్టికి తీసుకువెళ్లారు. ఆస్పత్రి యాజమాన్యం మూడేళ్ల క్రితం తమ నుంచి డబ్బులు తీసుకుని ఇప్పటివరకు ఇవ్వకుండా తిప్పుకుంటోందని వాపోయారు. కష్టపడి సంపాదించిన సొమ్ము వెనక్కి ఇవ్వకపోడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి తమకు ఆస్పత్రి యాజమాన్యం నుంచి రావాల్సిన డబ్బు లు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

- కియ కార్ల కంపెనీ కోసం తన భూమి తీసుకుని నష్ట పరిహారం ఇవ్వకుండా తిప్పుకుంటున్నారని పెనుకొండ మండలం కురబవాండ్లపల్లికి చెందిన రైతులు వెంకటేష్, అశ్వర్థనారాయణ జేసీకి ఫిర్యాదుచేశారు. యర్రమంచి పొలంలో సర్వే నెంబర్ 341-1లో 5.30 ఎకరాల భూమిని కియ కార్ల కంపెనీ కోసం తీసుకున్నారన్నారు. ఇప్పటి వరకు పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. తమకు రావాల్సిన సొమ్ము ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

- బెస్ట్‌అవైలబుల్ పథకం కింద తొమ్మిదో తరగతి చదివేందుకు కేశవరెడ్డి స్కూ ల్‌కు తన కుమారుడు శ్రీనివాసనాయక్‌ను కేటాయించారని ఓడీసీ మండలం నాయకకోట తాండాకు చెందిన లక్ష్మానాయక్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాడు. అధికారుల ఉత్తర్వుల మేరకు కేశవరెడ్డి స్కూల్‌లో తన కుమారుడిని చేర్చుకోలేదని ఫిర్యాదు చేశాడు. ప్రభుత్వ నిబంధనల మేరకు తన కుమారుడికి విద్యాబోధన చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరాడు.

- నిజమైన చేనేతల పేర్లను సర్వేలో చేర్చకుండా అన్యాయం చేశారని పెద్దపప్పూరు మండలం కే నరసాపురం, కుమ్మెత గ్రామాలకు చెందిన పలువురు చేనేతలు జేసీకి ఫిర్యాదు చేశారు. అనర్హుల పేర్లు జాబితాలో ఎక్కించి కొన్నేళ్లుగా చేనేత వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ పేర్లు ఎక్కించలేదని వాపోయారు. దీని మూలంగా తమకు పాసుపుస్తకాలు ఇవ్వడం లేదన్నారు. అధికారుల అక్రమాలపై ప్రత్యేక విచారణ చేయించి అర్హులైన చేనేతలను జాబితాలోకి ఎక్కించి న్యాయం చేయాలని కోరారు.

కొనసాగిన 'సంజీవిని' సేవలు

కలెక్టరేట్‌లో నిర్వహించే మీకోసంకు వచ్చే వృద్ధులు, వికలాంగులకు సంజీవిని హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఈ వారం సేవలు కొనసాగించారు. ఆ సంస్థ వ్యవస్థాపకుడు రమణారెడ్డి, కమిటీ సభ్యులు శ్రీనివాసులు,సూర్యశేఖర్, రామాంజనేయులు, పవన్‌కుమార్‌గౌడ్, వినయ్, బాషా,సాయిరెడ్డి, అచ్యుత్‌రెడ్డి,శాహురుద్దీన్ కలెక్టరేట్ ప్రధాన ద్వారం నుంచి మీకోసం వేదిక వరకు వృద్ధులు, వికలాంగులను వీల్‌ఛైర్‌లో కూర్చోబెట్టుకుని తీసుకెళ్లి సేవలందించారు. బాధిత వృద్ధులు, వికలాంగులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టరేట్‌లో తమకు సౌకర్యాలు కల్పించేలా జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకోవ డంపై సంతోషం వ్యక్తం చేశారు.



నగరంలోని డీసీఎంఎస్ కార్యాల యంలో వివరాలు నమోదు చేసుకుంటున్న సిబ్బంది, క్యూలో నిల్చున్న రైతులు



రెండో రోజూ అదే తీరు...

- 20 మండలాల్లో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ

- పూర్తి స్థాయిలో నిల్వలు చేరని వైనం

అనతపురం కలెక్టరేట్: జిల్లాలో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ ప్రక్రియ సోమవారం రెండవరోజు కూడా మందకొడిగానే కొనసాగింది. జిల్లావ్యాప్తంగా 20 మండలాల్లోనే విత్తన పంపిణీ చేపట్టారు. రెండు రోజులపాటు జిల్లాలో 2898 మంది రైతులకు 550 క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశారు. జిల్లాకు కేటాయించిన మేరకు విత్తనాలు తెప్పించడంలో జాప్యమే ఇందుకు కారణం. ప్రభుత్వం ఏడురకాల విత్తనాలు వంద శాతం సబ్సిడీతో ఇవ్వాలని నిర్ణయించగా... మండలాల్లో ఐదు రకాల విత్తనాలే నిల్వ చేశారు. కొర్ర 237, అనప 166 క్వింటాళ్ల విత్తనాలు సోమవారం తెప్పించారు. జిల్లాకు 1.12 లక్షల క్వింటాళ్ల లక్ష్యంగా కాగా ఇప్పటి వరకు 12 వేల క్వింటాళ్లు తెప్పించినట్లు తెలిపారు.

మూడో రోజు కొనసాగిన గోపాల మిత్రల ధర్నా

అనంతపురం కలెక్టరేట్ : పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట సోమవారం మూడో రోజు గోపాల మిత్రల ధర్నా కొనసాగింది. అనంతరం కలెక్టరేట్ మీకోసంలో నాయకులు వినతపత్రం అందించారు. గత ఏడాది అన్యాయంగా తొలగించిన 66 మంది గోపాల మిత్రలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అంత వరకూ ధర్నా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: లై
గౌరి	: ఫిదా
గాయత్రి	: జయదేవ్
గౌతమి	: గౌతమ్‌నంద
త్రివేణి	: ఆనందో బ్రహ్మ
తరంగిణి	: నక్షత్రం
తేజస్వీణి	: ప్రతిక్షణం
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: జయ జానకి నాయక
స్వప్న	: గజ్జెల గుర్రం
శ్రీవెంకటేశ్వర	: జయ జానకి నాయక
నీలిమా	: రారండోయ్.. వేడుకచూద్దాం...

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.
లింగం : ఏమన్నాడేంటి?
సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.
లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుం టుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకో కూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలప డానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్త కాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.
అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కువఎ ▶ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....


రంగులు దిద్దండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

వరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చిలుక
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.







బాలింతలు, శిశువులతో కిక్కిరిసిన వార్డు, పడకలు లేక నేలమీదే శిశువులను ఓదార్చుతూ..., ఆరుబయట సేదతీరుతున్న బంధువులు

అయ్యో పాపం... బాలింతలకు ఎంత కష్టం!

- పెద్దాసుపత్రిలోని బాలింతల వార్డులో వేధిస్తున్న పడకల కొరత
- దృష్టిసారించని అధికారులు

అనంతపురం వైద్యం: ప్రభుత్వాస్పత్రిలో పడకల కొరతతో బాలింతలు, శిశువుల ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. సాధారణ కాన్పు పొందిన మహిళల కోసం ఏర్పాటు చేసిన పోస్టునేటల్ వార్డులోని 20 పడకలపై 40మంది బాలింతలు, 40 మంది శిశువులు సర్దుకోవాల్సి వస్తోంది. దీంతో వారి ఇబ్బందులు చెప్పనలవి కాకుండా ఉన్నాయి. కొందరు బాలింతలైతే బయటే తమ పిల్లలతో సేదతీరుతుండగా.. మరికొందరు ఎక్కడ ఖాళీ ప్రదేశం కనిపిస్తే అక్కడ నేలపైనే కూర్చుని సేద తీరుతున్నారు. ఈవార్డులో రాత్రివేళల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉం టోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి ఉన్నతాధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలున్నాయి. ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని ప్రభుత్వం చూస్తుంటే.. ఇక్కడ నెలకొన్న సమస్యలతో నరకం కనిపిస్తోందని పలువురు బాధితులు వాపోతున్నారు.

20 పడకలపై 80 మందితో అవస్థలు

ఇప్పటికైనా అధికారులు స్పందించి మరిన్ని పడకలు ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

కదం తొక్కిన గ్రామీణ తపాలా ఉద్యోగులు

సమస్యల పరిష్కారం కోసం భారీ ర్యాలీ

దేశవ్యాప్త సమ్మె మరింత ఉధృతం

అనంతపురం సెంట్రల్: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రిష్ణయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నగరంలో అనంతపురం, హిందూపురం డివిజన్ల గ్రామీణ తపాలా ఉద్యోగులతో సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. తపాలా ప్రధాన కార్యాలయం నుంచి ప్రారంభమై క్లాక్ టవర్, సప్తగిరిసర్కిల్, పాతూరు మీదుగా కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సూర్యానగర్ సర్కిల్‌లో మానవహారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మీకోసంలో కలెక్టర్ వీరపాండ్యన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణల మేరకు జీడీఎస్ కమిటీ నివేదిక అమలు చేయాలన్నారు. 8 గంటల పని కల్పించి గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులర్ చే యాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. టార్గెట్ల పేరుతో ఉద్యోగులపై వేధింపులు ఆపాలన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకూ దేశవ్యాప్త సమ్మె మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, నాగేశ్వరరావు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.





నగరంలో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట బైఠాయింపు

24న జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం

అనంతపురం జిల్లాపరిషత్తు: జిల్లాపరిషత్తు స్థాయీసంఘ సమావేశం ఈనెల 24న నిర్వహించనున్నట్లు జడ్పీ ఇన్‌చార్జి సీఈఓ సూర్యనారాయణ తెలిపారు. ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, వైద్య, విద్య, వ్యవసాయం, స్త్రీ, శిశు సంక్షేమం తదితర అంశాలపై ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అధికారులు, సభ్యులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కో రారు.

16 మండలాల్లో చిరుజల్లులు

అనంతపురం కలెక్టరేట్: జిల్లావ్యాప్తంగాఆదివారం 16 మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి. 1.2 మి.మీ.ల నుంచి 8.3 మి.మీ.ల వరకు వర్షపాతం నమోదైంది. సోమవారం అనంతపురం, కళ్యాణదుర్గంలో చిరుజల్లులు పడ్డాయి. ధర్మవరంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈనెల సాధారణ వర్షపాతం 88.7మిమీలుకాగా ఇప్పటి వరకు 64.9 మి.మీ వర్షపాతం నమోదైంది.

డీజీ లాకర్‌పై విస్తృత ప్రచారం చేయండి

- కలెక్టర్ వీరపాండ్యన్

అనంతపురం కలెక్టరేట్: డీజీ లాకర్ ఉపయోగాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశించారు. సోమవారం సాయం త్రం డీజీ లాకర్, ఇసుక విధానం, బాల్య వివాహాలు, చదువు-ఎదుగు తదితర అంశాలపై ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులతోపాటు అన్నివర్గాల ప్రజలు డీజీ లాకర్‌ను ఓపెన్ చేసుకునేలా చూ డాలన్నారు. ఆ మేరకు అన్ని శాఖల అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. డీజీ లాకర్ అమలు కోసం ప్రయోగాత్మకంగా బుక్కరాయసముద్రం మండలాన్ని ఎంపిక చేశామన్నారు. ఆ మండలంలోని విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు డీజీ లాకర్‌ను ఓపెన్ చేసుకుని డాక్యుమెంట్లను స్కాన్ చేసి భద్రపరుచుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సమాఖ్య, హౌసింగ్,యువజన సంక్షేమ శాఖల్లో జరిగే నియామకాల్లో డీజీ లాకర్ ద్వారా అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలిస్తామన్నారు. జిల్లాలో 71 ఇసుక రీచ్‌ల ద్వారా 8.30 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులోకి తెచ్చామన్నారు. నిబంధనలు పక్కాగా అమలు జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోబాల్య వివాహాలు అరికట్టేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. బాల్య వివాహాల మూలంగా తలెత్తే అనర్థాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం నింపాలన్నారు. చదువు-ఎదుగు కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, ఎన్‌ఐసీ అధికారి దీక్షిత్, డీఈఓ లక్ష్మీనారాయణ, ఆర్‌డీఓలు పాల్గొన్నారు.

దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ యోజన పథకం అమలుకు చర్యలు

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ యోజన పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. కేంద్ర అదనపుకార్యదర్శి వసుధామిత్ర పథకం అమలు తీరుపై దేశంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో సోమవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకం అమలులో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. పేదరికంలోని గ్రామీణ నిరుద్యోగ యువతను గుర్తించి నైపుణ్య శిక్షణ ఇప్పించడం ద్వారా వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి, యువతకు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

ఆంధ్రా అండర్-16 రాష్ట్రస్థాయి టోర్నీ

అనంతపురం జట్టు భారీ విజయం

అనంతపురం స్పోర్ట్స్: గుంటూరు జిల్లా నరసారావుపేటలో జరుగుతున్న ఆంధ్రా అండర్-16 రాష్ట్రస్థాయి టోర్నీలో అనంతపురం జట్టు భారీ విజయం సాధించింది. అనంతపురం, శ్రీకాకుళం జట్లు సోమవారం చివరి రోజు తలపడ్డాయి. శ్రీకాకుళం జట్టు 8-1 ఓవర్ నైట్ స్కోరుతో ప్రారంభించి 37 ఓవర్లలో 102 పరుగులకే కుప్పకూలింది. అనంతపురం బౌలర్లలో గణేష్‌రెడ్డి, మీరజ్‌కుమార్ చెరో 3 వికెట్లు, వెంకటరమణ 2 వికెట్లు తీశారు. దీంతో అనంతపురం జట్టు ఇన్నింగ్స్ 167 పరుగుల తేడాతో విజయం సాధించింది. జిల్లా క్రీడాకారులు పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు మాంచోఫెర్రర్, కార్యదర్శి కేఎస్ షాహాబుద్దీన్, ఇతర సభ్యులు అనంతపురం జట్టుకు అభినందనలు తెలిపారు.







సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్, వేదికపై మాంచో ఫెర్రర్, అనంతరం క్రీడాకారులను పరిచయం, పోటీలను ప్రారంభిస్తూ...

స్పోర్ట్స్ హబ్‌గా అనంతపురం

- ఎస్పీ అశోక్‌కుమార్ సూచన
- రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం

అనంతపురం స్పోర్ట్స్: స్పోర్ట్స్ హబ్‌గా అనంతపురాన్ని తీర్చిదిద్దాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక అనంత క్రీడా గ్రామంలో సోమవారం రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభమయింది. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్, ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ హాజరయ్యారు. సమావేశానికి ఏపీ ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. మొదటగా ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి.. రెండు నిమిషాల పాటు మౌనం పాటించి.. నివాళులర్పించారు. అనంతరం టోర్నీలో పాల్గొంటున్న 12 జట్లు మార్చ్‌ఫాస్ట్‌తో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రం నలుదిక్కుల నుంచి వచ్చిన జట్లకు ఎస్పీ స్వాగతం పలికారు. ఏదైనా టోర్నీలో పాల్గొనేటప్పుడు ఎదుటి వారి మెళకువలు నిశితంగా గమనించాలన్నారు. విరాట్ కోహ్లి, పీవీ సింధూలాంటి క్రీడాకారులు సబ్ జూనియర్ వయస్సు నుంచే వెలుగులోకి వచ్చారని గుర్తు చేశారు. మాంచోఫెర్రర్ మాట్లాడుతూ.. 2000వ సంవత్సరంలో క్రీడాగ్రామం ఏర్పాటు చేశామని.. మొదట ప్రతిఒక్కరూ హేళన చేశారని, నేడు పోటీలతో మైదానం బిజీగా ఉంటుందన్నారు. క్రీడాంధ్రప్రదేశ్‌గా గుర్తింపు తెచ్చుకోవాలనేదే ఆర్డీటీ ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం ముఖ్య అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకుని ఫుట్‌బాల్ కిక్ ద్వారా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోపాలకృష్ణ, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్, జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి నాగరాజు, వేణుగోపాల్, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి కేఎస్ షాహాబుద్దీన్, రైల్వే సీఐ తబ్రేజ్, జిల్లా ఫుట్‌బాల్ సంఘం కోశాధికారి భాస్కర్‌రెడ్డి, హాకీ కో-ఆర్డినేటర్ విజయబాబు, స్పోర్ట్స్ సెంటర్ మేనేజర్ సురేంద్ర పాల్గొన్నారు.

తొలిరోజు ఆసక్తికరంగా...

అనంతపురంలో జరుగుతున్న ఆంధ్రా అండర్-14 రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఫుట్‌బాల్ టోర్నీ తొలిరోజు పోటీలు ఆసక్తికరంగా సాగాయి. కర్నూలు, పశ్చిమగోదావరి జట్లు తలపడగా.. ఏకపక్షంగా సాగిన ఈ పోటీల్లో 11-0 గోల్స్ తేడాతో కర్నూలు విజయం సాధించింది. జట్టులో మోహిత్ 3 గోల్స్, మోహన్, మస్తాన్ చెరో 2 గోల్స్ చేశారు. అలాగే తూర్పు గోదావరి, కృష్ణా జట్లు పోటీపడ్డాయి.

ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీల్లో 1-1 గోల్స్ సాధించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అలాగే విజయనగరం, చిత్తూరు జట్లు తలపడగా 4-2 గోల్స్ తేడాతో చిత్తూరు జట్టు విజయం సాధించింది. గుంటూరు, ప్రకాశం జట్లు తలపడగా.. ఏకపక్షంగా సాగిన ఈ పోటీల్లో గుంటూరు జట్టు ఏకంగా 20గోల్స్ చేసి విజయం సాధించింది. జట్టులో సుధాకర్ 6 గోల్స్, జోయల్ 3, గణేష్ 4, ధర్మతేజ 3 గోల్స్ చేసి విజయం సాధించారు. పశ్చిమగోదావరిపై విశాఖపట్నం జట్టు 14-0 గోల్స్ తేడాతో విజయం సాధించింది. కృష్ణా జట్టుపై కడప జట్టు 6-0 గోల్స్ తేడాతో విజయం సాధించింది.

ప్రధాన కార్యాలయంలో స్పీడ్ పోస్టుల ఉత్తరాలు పొందండి

అనంతపురం సెంట్రల్: గ్రామీణ తపాలా ఉద్యోగులందరూ తమ సమస్యల పరిష్కారానికి సమ్మె బాట పట్టడం జరిగింది. దీంతో తపాలా సేవలు ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి. స్పీడ్ పోస్టు రావాల్సిన వినియోగదారులకు సేవలు అందించలేకపోతున్నాం. ప్రధాన కార్యాలయంలోని స్పీడ్ పోస్టు కౌంటర్‌లో తమ ఉత్తరాలను స్వీకరించగలరని తపాలా సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు.

యోగాతోనే మానసిక ప్రశాంతత: వీసీ

ఎస్కేయూ: యోగాతో మానసిక ప్రశాంతతో పాటు శారీరక రుగ్మతలకు దూరంగా ఉండవచ్చని ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్ అన్నారు. శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ పూలే భవన్‌లో యోగా వలన కలుగు ప్రయోజనాలు అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వీసీ రాజగోపాల్ మాట్లాడుతూ.... యోగాను ఒక సబ్జెక్టుగా వర్శిటీలో రూపకల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ లజపతిరాయ్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, ఆచార్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ విభాగంలో పరిశోధనలకు హరిణికి డాక్టరేట్

ఎస్కేయూ: ఎలక్ట్రానిక్ విభాగంలో పరిశోధనలకుగానూ రొద్దం హరిణికి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆమె ఆచార్య రామ్మూర్తి పర్యవేక్షణలో డెవలప్‌మెంట్ ఆఫ్ ఎంబడెడ్ బేస్ట్ వైర్‌లెస్ టెలిమెడిసిన్ సిస్టమ్ అన్న అంశంపై పరిశోధనలు చేసింది. ఈ పరిశోధనల వల్ల మారుమూల ప్రాంతాలలో గల రోగుల స్థితికి ప్రైమరీ హెల్త్ సెంటర్ నుంచి వైర్‌లెస్ నెట్‌వర్క్ ద్వారా రోగి పరిస్థితిని గమనించి ఆండ్రాయిడ్ యాప్ ద్వారా ప్రముఖ వైద్యులకు అనుసంధానించి సూచనలు, సలహాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒకే సమయంలో పొందవచ్చని నిరూపించారు. ఈ విధానం వల్ల తక్కువ ఖర్చుతో వైద్యసేవలు అందివ్వడంతో పాటు అనంత వంటి కరువు ప్రాంతం లో సాధారణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు దోహదపడుతుందన్నారు.

ఉదయ్ స్కూల్లో గ్రీన్ డే

అనంతపురం అర్బన్: నగరంలోని రామ్‌నగర్‌లోని ఉదయ్ విద్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీన్ డే కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు ఆకుపచ్చరంగులో ఉన్న మొక్కలు, కాయగూరలు, ఆకుకూరలతో ఆకుపచ్చని దుస్తులను ధరించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆ విద్యాసంస్థల అధినేత నల్లాని రాజేశ్వరీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే సామాజికస్పృహ అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల సీఈఓ గుత్తాహరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు భాషాభివృద్ధి, సాహితీ వైభవంపై సెప్టెంబర్ 7, 8 తేదీల్లో జాతీయ సదస్సు

అనంతపురం ప్రెస్‌క్లబ్: విజయనగర సామ్రాజ్య పాలనా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు ఆయన పాలనలో తెలుగు భాషాభివృద్ధికి, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రపంచ స్థాయిలో కీర్తిని తెచ్చిన గొప్ప వ్యక్తి కృష్ణదేవరాయలు అని టూరిజం న్యూస్ మైనాస్వామి అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాయలకాలంలో తెలుగు కావ్యాలు, భాషాభివృద్ధి, సాహిత్యం ఎలా అభివృద్ధి జరిగింది అనే అంశాలను ప్రజలకు మరింత చేరువచేసేందుకు అనంతపురం జిల్లాలోని గోరంట్లలో ఎస్ఎల్ఎన్ ఫంక్షన్‌హాల్లో సెప్టెంబర్ 7, 8వ తేదీన తెలుగు భాషాభివృద్ధి, సాహితీ వైభవంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

రజకుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం తగదు

అనంతపురం ప్రెస్‌క్లబ్: రజకుల సంక్షేమం, అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఆంధ్రప్రదేశ్ రజక హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సంఘం రాష్ట్ర కన్వీనర్ లింగమయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి చంద్రబాబు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి 3 సంవత్సరాలు గడుస్తున్నా.... ఆదిశగా కృషి చేయడం లేదన్నారు.

24న మట్టివిగ్రహాలు ఉచితంగా పంపిణీ

అనంతపురం టౌన్: వినాయక చవితిని పురష్కరించుకుని ఈనెల 24న మట్టివినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు టీటీడీ ధర్మప్రచార మండలి జిల్లా అధ్యక్షుడు శ్రీపాద వేణు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుంచి సరోజిని రోడ్డులోని శ్రీపాద భవన సముదాయంలో వితరణ చేయనున్నట్లు తెలిపారు. ప్రకృతి ప్రేమికులందరూ మట్టివిగ్రహాలనే పూజించాలని, ప్రజలు విరివిగా హాజరై మట్టివిగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఆశించకుండా సేవ చేయడం గొప్పతనం

- సత్యసాయి ధ్యానమండలి గురూజీ రఘు

అనంతపురం కార్పొరేషన్ : సేవ చేసే అవకాశం రావడం నిజంగా వరమని, అయితే ఏది ఆశించకుండా సేవ చేయడం గొప్పతనమని సత్యసాయి ధ్యానమండలి గురూజీ రఘు పేర్కొన్నారు. సోమవారం రాత్రి పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉద్యోగులకు గురూజీ తన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం కమిషనర్ మూర్తి, ఈఈ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ...వృత్తినే దైవంగా భావించి పనిచేయాలన్నారు. సర్వీస్ చేయడానికి ఉద్యోగం లభించిందని, ఇది దైవ సేవ కంటే పవిత్రమైందన్నారు. అనంతరం గురూజీ రఘును కమిషనర్, ఇతర అధికారులు ఘనంగా శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, ఈఈ నారాయణ, కార్యదర్శి జ్యోతిలక్ష్మి, మేనేజర్లు, సూపరింటెండెంట్లు, ఆర్వోలు, డీఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గురూజీ రఘు

చంద్రన్న బీమా పంపిణీ

అనంతపురం కార్పొరేషన్: అసంఘటిత కార్మికులల్లో చంద్రన్న బీమా ధీమా పెంచిందని మేయర్ స్వరూప పేర్కొన్నారు. సోమవారం మేయర్ స్వరూప చంద్రన్న బీమా సొమ్ము మంజూరు పత్రాలను ఆమె నివాసంలో లబ్ధిదారులకు అందించారు. ఆమె మాట్లాడుతూ.... నగరానికి చెందిన వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అతని కుటుంబానికి రూ. 5 లక్షలు, భాగ్యలక్ష్మి, వెంకటచలపతి, ఇంతియాజ్, అహమ్మద్, సహజ మరణంతో వారి కుటుంబాలకు రూ. 30 వేలను ప్రభుత్వం చంద్రన్న బీమా కింద మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు యశోధ, కృష్ణవేణి పాల్గొన్నారు.

స్టైఫండ్ చెల్లించపోతే విధులను బహిష్కరిస్తాం..

- నేటి నుంచి గంట పాటు నిరసనలు: జూనియర్ డాక్టర్లు

అనంతపురం వైద్యం : ప్రభుత్వ వైద్యకళాశాలలో హౌస్‌సర్జన్లకు స్టైఫండ్ త్వరగా చెల్లించకపోతే విధులను బహిస్కరిస్తామని జూనియర్ డాక్టర్స్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ స్పత్రికి చెందిన పలువురు ప్రభుత్వ జూనియర్ డాక్టర్లు సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న 100 మంది జూనియర్ డాక్టర్లకు 5 నెలలుగా స్టైఫండ్‌ను చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచడం దారుణమన్నారు. స్టైఫండ్ చెల్లించేంత వరకు మంగళవారం నుంచి ప్రతిరోజు ఆస్పత్రిలో గంట పాటు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసనలు చేపడుతామన్నారు. సూపరింటెండెంట్ జగన్నాథ్ మాట్లాడుతూ కొందరూ హెచ్ఓడీ వైద్యులు.. హౌస్ సర్జన్‌లకు సంబంధించిన రిజిస్టర్లను సకాలంలో అందించపోవడంతో ఆలస్యమైందన్నారు. అధికారులతో చర్చించి స్టైఫండ్ వేతనాలు అందేలా చర్యలు తీసుకొంటామన్నారు.

ద్విచక్రవాహనం చోరీ

ఆంధ్రజ్యోతి అనంతపురం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ద్విచక్రవాహనం చోరీకి గురైంది. నగర శివారులోని ఎర్రనేల కొట్టాలకు చెందిన ఓబులేసు ఆదివారం రాత్రి ప్రభుత్వాసుపత్రికి వెళ్లాడు. ద్విచక్రవాహనాన్ని ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ చేశాడు. ఆసుపత్రిలో పని ముగించుకుని బయటకు వచ్చాడు. పార్కింగ్‌లో ఉంచిన తన ద్విచక్రవాహనం కనపడకపోవడంతో పరిసర ప్రాంతాలన్నీ వెతికాడు. అయినప్పటికీ కనిపించకపోవడంతో టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ పోలీసులు శ్రీకారం

ఆంధ్రజ్యోతి, అనంతపురం : జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్దీకరణకు ట్రాఫిక్ పోలీసులు సోమవారం శ్రీకారం చుట్టారు. నగరంలోని సుభాష్‌రోడ్డును పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకుని ట్రాఫిక్ మెరుగుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ఆదేశించిన నేపథ్యంలో ఆ మేరకు పోలీసులు నిమగ్నమయ్యారు. వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన సెల్లార్లలోనే వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని ట్రాఫిక్ డీఎస్పీ నర్సింగప్ప బహుళ అంతస్థుల యజమానులకు సూచించారు. ఎస్ఐలు లక్ష్మినారాయణ, సతీష్, ఆర్ఎస్ఐలు వీరేష్, బాబు, సురేష్, సిబ్బందితో కలిసి సుభాష్‌రోడ్డులో ఉన్న దుకాణాదారులను ఆయన కలిశారు. రోడ్డు పరిధి దాటి వాహనాలు పార్కింగ్ చేయకూడదని సూచించారు. దుకాణాల ముందు కాకుండా సెల్లార్లలోనే వాహనాలు పార్కింగ్ చేయాలన్నారు. రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగే విధంగా వాహనాలు పార్కింగ్ చేస్తే చర్యలు తప్పవన్నారు.



యజమానులకు సూచనలిస్తున్న డీఎస్పీ

బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీ ఎన్నిక

అనంతపురం ప్రెస్‌క్లబ్: బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అసుకొండ రవికుమార్ అధ్యక్షతన సోమవారం కమలానగర్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య ఆదేశాల మేరకు బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వంకెన రాజేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జీ సాయికుమార్, ఆర్ట్స్ కాలేజీ విద్యార్థి ప్రధాన కార్యదర్శి బీ హరిశివను ఎన్నుకుని నియామక పత్రాలను అందజేశారు.

ఉదయ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విశ్వనాథ్‌కు సత్కారం

అనంతపురం అర్బన్: సినీ దర్శకుడు, దాదాసాహెబ్‌పాల్కే అవార్డు గ్రహీత విశ్వనాథ్‌ను ఉదయ్ విద్యాసంస్థల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రముఖ హోటల్‌లో విశ్వనాథ్‌ను ఆ విద్యాసంస్థల అధినేత నల్లాని రాజేశ్వరీ ఆమె భర్త వెంకటస్వామి తదితరులు కలిశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్‌ను సంప్రదాయబద్దంగా సత్కరించి గౌరవించారు. అనంతరం విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌నారాయణ రచించిన రచనలను నల్లాని విశ్వనాథ్‌కు అందజేశారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ అమావాస్య పూజలు

అనంతపురం టౌన్ : శ్రావణమాసం ముగింపు సందర్భంగా అమావాస్యను పురస్కరించుకుని సోమవారం మొదటిరోడ్డులోని కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయ హరిహరసుత అయ్యప్పస్వామి ఆలయంలో విశేష పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు విశేషంగా హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు మొక్కుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ నాగేంద్రరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఓబులేసు, సభ్యులు పాల్గొన్నారు.

పూర్థిస్థాయి వేతనాలివ్వాలని మేయర్‌కు వినతి

అనంతపురం కార్పొరేషన్: నగరపాలక పాఠశాలల్లో స్వీపర్లు, వాచ్‌మెన్లుగా పనిచేసే కంటింజెన్స్ వర్కర్లకు పూర్తి స్థాయి వేతనాలివ్వాలని వర్కర్లు మేయర్ స్వరూపను కోరారు. సోమవారం ఏఐటీయూసీ నాయకులు నరసింహులు, ఇతర నాయకులు రఫీ, నాగభూషణం ఆధ్వర్యంలో వర్కర్లు మేయర్ స్వరూపను ఆమె ఛాంబర్‌లో కలిశారు.

చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

అనంతపురం ప్రెస్‌క్లబ్: ప్రముఖ సినీనటుడు చిరంజీవి 62వ పుట్టినరోజును పురస్కరించుకుని సోమవారం రాష్ట్ర చిరంజీవి యువత ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి అంగడి వెంకటాచలపతి అధ్యక్షతన అనంతపురం జిల్లాలో 5 రక్తదాన శిబిరాలు నిర్వహించారు. 100 మంది రక్తదానం చేయగా.... రక్తాన్ని రెడ్‌క్రాస్‌కు అప్పగించారు. అనంతరం అభిమానులు సప్తగిరిసర్కిల్‌లోని బాలాజీ రెసిడెన్సీలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీపీఎం మద్దతు

అనంతపురం టౌన్: సంస్కరణల పేరుతో ప్రభుత్వ బ్యాంకులను ప్రైవేటీకరణ చేసే ప్రభుత్వ చర్యలకు మంగళవారం బ్యాంకు ఉద్యోగుల సంఘాలు చేపట్టనున్న సమ్మెకు సీపీఎం మద్దతిస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పదిలక్షల మంది ఉద్యోగులు పాల్గొంటున్న ఈ సమ్మె జయప్రదం కావాలని కోరారు.


పంపిణీకి మొక్కలు, ట్రీగార్డులు సిద్ధం చేయండి

అనంతపురం కార్పొరేషన్: ప్రతి డివిజన్‌లో మొక్కల పెంపకం కోసం మొక్కలు, ట్రీగార్డులు పంపిణీకి సిద్ధం చేయాలని కమిషనర్ మూర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో శానిటేషన్‌తో ఎస్ఎస్ ట్యాంక్‌ను పరిశీలించారు. ఎస్ఎస్ ట్యాంకులో వద్ద ఉన్న మొక్కలను పరిశీలించారు. త్వరలో మొక్క పంపిణీకి అన్నీ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అందు కు అవసరమైన మొక్కలు, ట్రీగార్డులను రెడీ చేయాలన్నారు. రాజు రోడ్డులో జరుగుతున్న పూడికతీత పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఈ నారాయణ, డీ ఈ సురేంద్రనాథ్, ఏఈ హేమచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

నోటీసులివ్వండి.. ట్రాఫిక్ సమస్యను కొలిక్కి తేవడంలో భాగంగా కొత్తూరు కూరగాయల మార్కెట్ సెల్లార్‌లో ఆక్రమణదారులకు నోటీసులివ్వాలని కమిషనర్ మూర్తి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.

మట్టి వినాయకుడినే వాడండి

ముదిగుబ్బ: మట్టి వినాయకుడి విగ్రహాలనే మండపాల్లో ఉంచి పూజిద్దామని శాంతి ఆనంద పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ పిలుపునిచ్చారు. విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. మట్టి విగ్రహాలను పాఠశాలల్లో ప్రదర్శించారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను వాడితే, వాటిని నీటిలో నిమజ్జనం చేసినప్పుడు రసాయనాలు నీరు కలుషితం కావడమే కాకుండా మట్టిలో ఇంకి పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సరస్వతి, చంద్రమోహన్, సరస్వతి, అనసూయ, ప్రభావతి, జక్రున్నీషా తదితరులు పాల్గొన్నారు.


మట్టి విగ్రహం

వరినార్లకు జింకు వాడండి

తాడిమర్రి: వరినార్లు నాటుతున్న రైతులు దుక్కిలోనే జింక్ సల్ఫేట్ వాడాలని వ్యవసాయ శాఖ అధికారి క్యాత్యాయని తెలిపారు. సోమవారం తాడిమర్రిలోనే వ్యవసాయపనులను పరిశీలించిన ఆమె వరినార్లు నాటడంపై రైతులకు సూచినలిచ్చారు. దుక్కిలోనే పచ్చిరెట్ట ఎరువులు వేయడం వల్ల నాణ్యమైన దిగుబడి సాధించవచ్చన్నారు. జింక్‌తోపాటు బోరాన్, జిప్సం మందులనుకూడా వరినార్లకు వేసుకోవాలన్నారు. చెరువులు కింద నీరు పుష్కలంగా ఉన్న రైతులు మాత్రమే వరిపంట సాగుచేసుకోవాలన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న ట్రాన్స్‌పార్మర్ వద్ద ప్రమాదం త్రుటిలోతప్పింది. ట్రాన్స్‌పార్మర్ వద్ద విద్యుత్‌తీగ ఉన్నఫలంగా తెగి రోడ్డుపై పడింది.అయితే రహదారిపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పింది. నిత్యం జన సంచారం అధికంగా ఉండే ఈ ప్రాంతంలో వర్షం వస్తుండడంతో రోడ్డుపై పాదాచారులు సంచరించకపోవడంతో ఎటువంటి అపాయం జరగలేదు. దీంతో సమీపంలోని దుకాణాదారులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సకాలంలో అధికారులు స్పందించి విద్యుత్ సరపరా నిలిపివేసి మరమత్తులు చేపట్టారు.

వృథా బోరుబావులను పూడ్చివేయండి

ముదిగుబ్బ: వృథా బోరుబావులను పూడ్చి వేయాలని, వాటిని అలాగే ఉంచితే యజమానులపై కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ మాధవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బోరుబావులను అలాగే వదిలిపెడితే ప్రమాదాలు జరుగుతాయని, వాటిని తప్పకుండా మూసి వేయాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చిన్నారుల ప్రాణాలకు హాని కలిగే అవకాశం ఉందన్నారు. వృథా బోరుబావులపై నిర్లక్ష్యం వహిస్తే యజమానిపై కేసులు నమోదు చేయడమే కాకుండా పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఓలు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న కుమార్, ఆర్‌ఐ రామకృష్ణ, వీఆర్‌ఓ ఖుద్దుష్, జాఫర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన

ముదిగుబ్బ: బహిరంగ మలమూత్ర విసర్జనకు స్వస్తి పలుకుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని తహసీల్దార్ మాధవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మర్తాడులో ఇంటింటా సర్వే నిర్వహించారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వమే యూనిట్లకు నిధులు మంజూరు చేస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనేపథ్యంలో ముదిగుబ్బలో సీసీ శ్రీనివాసనాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ పవన్‌కుమార్ సర్వే నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శికి గాయాలు

ముదిగుబ్బ: మండలంలోని కొండగట్టుపల్లి పంచాయతీ, దేవరగుడిపల్లి సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కార్యదర్శి గాయపడ్డాడు. కొండగట్టుపల్లి పంచాయతీ కార్యదర్శి శంకర్ మరుగుదొడ్ల సర్వే నిమిత్తం ద్విచక్ర వాహనంలో వెళ్తున్నాడు. దేవరగుడిపల్లి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో శంకర్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే కదిరి ఆస్పత్రికి తరలించారు. ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్‌డీ బోయేజ్‌బాబు, ఇతర కార్యదర్శులు ఆస్పత్రికి చేరుకుని ఆయన్ని పరామర్శించారు.

వినాయకచవితిని ప్రశాంతంగా నిర్వహించండి

డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి

ధర్మవరంఅర్బన్: పట్టణంలో ఈ నెల 25న వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఇన్‌చార్జ్ డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులతో ఆయన శాంతి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డులలో ఎన్ని విగ్రహాలు ఏర్పాటుచేస్తున్నారని, వాటిని నిర్వహించే నిర్వాహకులు విగ్రహాల ఏర్పాటుకుతప్పని సరిగా అనుమతి పొందాలన్నారు. అదేవిధంగా విగ్రహాల ఏర్పాటు వద్ద రాత్రి సమయాల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా మైక్‌సెట్‌లో శబ్దాలను చేయరాదన్నారు. నిమజ్జనంరోజు ఎవరెవరు ఏయే ప్రాంతాల్లో విగ్రహాలను నిమజ్జనం చేస్తారు, ఏయే రూట్లలో వెళ్తారో ముందుగా తెలియజేయాలన్నారు. నిమజ్జనం రోజు టపాసులు కాల్చరాదన్నారు. ఈ సమావేశంలో సీఐ హరినాథ్, ఎస్‌ఐ జయానాయక్, ఉత్సవకమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ చాంద్ బాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణశర్మ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

వేతనాలు పెంచకపోతే సమ్మె చేస్తాం

సత్యసాయి నీటి విభాగం కార్మికులు

బత్తలపల్లి: సత్యసాయి కార్మికులు ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్నా యాజమాన్యలు వేతనాలు పెంచలేదని, ఇకనైనా పెంచకపోతే సమ్మెకు దిగుతామని సత్యసాయి కార్మికులు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో తహసీల్దార్ సురేశ్‌బాబుకు ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు. సత్యసాయి తాగునీటి పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రజల దాహార్తిని తీరుస్తున్నామన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు ఇవ్వకుండా శ్రమను దోచుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో కార్మికులు జయరాం, మల్లేశు, ఈశ్వరయ్య, అనంతయ్య, నాగేంద్ర, బాషా, సద్గురు, వెంకటేశు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న సత్యసాయి కార్మికులు

తాడిమర్రి: ఈనెల 12వతేదీలోపుతమ డిమాండ్లను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్టుగా సత్యసాయినీటి సరఫరా విభాగపు కార్మికులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్‌ఐ ఆదెప్పకు వినతి పత్రం అందజేశారు.

ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించడం చారిత్రాత్మకం

ధర్మవరంఅర్బన్: దేశంలో ఓబీసీలోకి ఎంతో ప్రయోజనం చేకూరే విధంగాప్రధాని నరేంద్రమోది ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించడం హర్షదాయకమని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అమరేంద్ర, పట్టణ అధ్యక్షుడు గట్టు నాగరాజులు పేర్కొన్నారు. పట్టణంలో సోమవారం బీజేపీ కార్యాలయంలో ఓబీసీ సదస్సుకు సంభందించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈనెల 28న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఓబీసీ మహాసదస్సును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సాకే ఓబుళేశు, కార్యదర్శి శంకరచంద్ర, నాయకులు నిరంజన్‌యాదవ్, సాకే నరసింహులు పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు

బీఎస్‌ఎన్‌ఎల్ సేవలను సద్వినియోగం చేసుకోండి : డీఈ

ధర్మవరంఅర్బన్: బీఎస్‌ఎన్‌ఎల్ సేవలను ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని డీఈ బాలయ్య, ఎస్‌డీఓటీ శ్రీనివాసులు పేర్కొన్నారు. బీఎస్‌ఎన్‌ఎల్ జీఎం వెంకటనారాయణ ఆదేశాల మేరకు పట్టణంలో సోమవారం ఐదు కేంద్రాలలో నిర్వహించిన ఉచిత బీఎస్‌ఎన్‌ఎల్ రోడ్‌షోలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియగదారుల కోసం బీఎస్‌ఎన్‌ఎల్‌సంస్థ అనేక పథకాలను ప్రవేశపెడుతోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సిమ్‌లను పంపిణీ చేశారు. ప్రధానంగా ప్రతిభ ప్లాన్ ద్వారా ఒక నెంబర్‌కు అన్‌లిమిటెడ్, 300 ఎస్‌ఎంఎస్‌లు, పగలు సెకన్‌కు 2పైసా, రాత్రి 7గంటల నుంచి ఉదయం 7గంటల వరకు నిమిషానికి పావలా వర్తిస్తుందన్నారు. అదేవిదంగా రామగిరి, బత్తలపల్లి, సీకే పల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల్లో కూడా ఉచిత సిమ్‌లకు ఆదరణ లబిందదచింది.ఈ కార్యక్రమంలో జేఈలు రామాంజినేయులు, శ్రీరాములు, అంజన్‌కుమార్, రాజు, ముత్యాలమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.


అలంకరణలో శివయ్య

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

బత్తలపల్లి: శ్రావణమాస చివరి సోమవారం సందర్భంగా మండల వ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వచ్చి అర్చనలు, పూజలు, దీపారాదనలు చేశారు. స్వామికి పండ్లు, పూలు సమర్పించి ప్రార్థించారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ నంద్యాల ఎన్నికల ప్రచారాన్ని ముగించుకుని సోమవారం రాత్రి జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. మంగళవారం కూడా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు. ఉదయమే కర్నూలుకు వెళ్లే అవకాశం ఉంది.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 30, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్దార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** శమంతకమణి, **లక్ష్మీచక్రవర్తి:** రాక్షసి, **వరలక్ష్మి:** లై, **విజయలక్ష్మి:** నిన్నుకోరి, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, గౌతమ్‌నంద, జయజానకీనాయక, ఆనందోబ్రహ్మ

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

మార్కండేయ స్వామి ఆలయంలో మహాలక్ష్మీ పూజలు


పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

ధర్మవరంఅర్బన్: స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా ఆలయకమిటీ అధ్యక్షుడు సింగరయ్య ఆధ్వర్యంలో అర్చకులు శ్రీచక్రసమేత మహాలక్ష్మీపూజలు నిర్వహించారు. ముందుగా మార్కండేయస్వామికి పూలలతో, పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీచక్రసమేత మహాలక్ష్మీ పూజలు నిర్వహించారు.

టీటీడీ మాజీ ఈఓ ప్రసాద్ మృతికి సంతాపం

తాడిమర్రి: హిందూధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపకాధ్యక్షుడు, టీటీడీ మాజీ ఈఓ ప్రసాద్ మృతికి తాడిమర్రి మండల సమరసత సేవాఫౌండేషన్ సంతాపం ప్రకటించింది. ఈసందర్భంగా సమావేశం ఏర్పాటు చేసి హిందూధర్మ పరిరక్షణ కోసం ప్రసాద్ చేసిన సేవలను కొనియాడారు. రెండునిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఫౌండేషన్ ధర్మ ప్రచారక్ బండారు హరికృష్ణ, వెంకటగిరి, ఆనంద్, ప్రసాద్‌బాబు, వెంకటరెడ్డిస్వామి తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

మీకోసంలో పది ఫిర్యాదులు : తహసీల్దార్

ముదిగుబ్బ: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీకోసం కార్యక్రమంలో 10 ఫిర్యాదులు అందాయి. తహసీల్దార్ మాధవరెడ్డి ఫిర్యాదులు స్వీకరించారు. ఎక్కువగా ఇంటి పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, అందులో మార్పులు తదితర ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్‌డీ బోయేజ్‌బాబు, ఏఓ మల్లేశ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామాంజినమ్మ, ఆర్‌ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సూర్య పాఠశాల ప్రతిభ

ధర్మవరంఅర్బన్: కర్ణాటకలోని గౌరిబిదనూరులో ఈ నెల 19,20తేదీలలో జరిగిన రెండవ జాతీయ స్థాయిలో పోటీల్లో స్థానిక సూర్యపాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్టు కరాటే మాస్టర్ రమేశ్, పాఠశాల హెచ్ఎం నరేంద్రబాబు తెలిపారుపాఠశాలలో 9వతరగతి చదువుతున్న పల్లవి, సుప్రీయ, 6వతరగతి చదువుతునన్న రోహిత్‌సాయి, 4వతరగతి లక్ష్మీప్రసన్న, దనుష్క, 7వతరగతి నందకిశోర్‌లు కటాస్‌లో ప్రతిభ కనబరచి గోల్డ్, సిల్వర్ పథకాలు సాధించారన్నారు. వీరినిపాఠశాల హెచ్ఎం నరేంద్రబాబు, డైరెక్టర్ రఘునాథ్, నాగరత్న, మాస్టర్ రమేశ్‌లు అభినందించారు.

26 నుంచి నిరవధిక నిరాహారదీక్షలు : ఈయూ

ధర్మవరంఅర్బన్: డిపో మేనేజర్ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 26 నుంచి నిరవదిక ఆమరణ నిరాహారదీక్షలు చేపట్టనున్నట్టు ధర్మవరం డిపో ఎంప్లాయిస్ యూనియన్ పేర్కొంది. పట్టణంలోని ఎన్జీఓ హోంలో సోమవారం వారు సమావేశమై సమస్యలపై చర్చించారు. ఈసందర్భంగా జోనల్ నాయకులు బాబన్న, రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు జీవైపీ రావు, పీఎస్‌ఖాన్‌లు మాట్లాడుతూ డిపో మేనేజర్ కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇక విధిలేని పరిస్థితిలో ఈనెల 26వ తేదీ నుంచి నిరవదిక ఆమరణ నిరాహారదీక్షలు చేపడుతున్నట్టు తెలిపారు. వెహికల్ కండీషన్‌ను మెరుగు పరచడం, కృష్ణా పుష్కరాలకు సంబంధించి పెండింగ్ మొత్తాల చెల్లింపు, డ్రైవర్లు, కండక్టర్ల అవకతవకల ఫిక్స్‌డ్ చార్ట్ కౌన్సిలింగ్‌ను రద్దు చేయడంతో పాటు న్యాయబద్ధమైన కీస్‌ను తయారు చేయడం తమ ప్రధాన డిమాండ్లన్నారు. వీటి కోసం తాము న్యాయబద్ధంగా పోరాడుతుంటే మేనేజర్ నిరంకుశ వైఖరిని అవలంబిస్తున్నారన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు దీక్షలు ఆగవన్నారు. ఈ సమావేశంలో రీజనల్ నాయకులు నాగార్జునరెడ్డి, బి.నరసింహులు, పీఎన్.రసూల్, డిపో అధ్యక్ష, కార్యదర్శులు జె.ముస్తఫా, ఎన్.నరసింహులు, డిపో కోశాధికారి కె.కృష్ణయ్య, ప్రచార కార్యదర్శి ఎస్.బాబు, కార్యనిర్వాహక కార్యదర్శి సుమోశీనా పాల్గొన్నారు.

విశ్వభారతిలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్‌డే



హృదయం ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

ధర్మవరంఅర్బన్: స్థానిక రేగాటిపల్లి రోడ్డులో గల విశ్వబారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాండ్ ఫేరెండ్స్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల అవ్వా, తాతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కరస్పాండెంట్ రిజ్వాన్‌బాషా, డైరెక్టర్ తిప్పారెడ్డిలు మాట్లాడుతూ అనురాగం, అప్యాయతలు, బాధ్యతలను నేటితరానికి తెలిపేందుకు గ్రాండ్ ఫేరెంట్స్ డేను నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం పలు పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులకు నోచుకోని చేతిపంపు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పాతవూరిలో పుట్టపర్తి రోడ్డు మసీదుకు వెళ్లే రహదారిలో ఉన్న చేతిపంపు మరమ్మతులకు గురైంది. దీంతో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండునెలల నుంచి చేతిపంపు పనిచేయక పోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నామన్నారు. అవి కూడా రాకపోతే మసీదు వద్ద, వ్యవసాయబావుల వద్ద నీటిని తెచ్చుకుని దాహం తీర్చుకుంటున్నామని గ్రామస్థులు తెలిపారు. ఉన్న ఒక్క చేతిపంపు పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అధికారులకు విన్నవించినా ఏమాత్రం పట్టించుకోలేదని, వెంటనే మరమ్మతులు చేయించి దాహం తీర్చాలని వారు కోరారు.



మరమ్మతుకు గురైన చేతిపంపు ఇదే

కష్టకాలంలో కాంట్రాక్టు అధ్యాపకులు

రెన్యువల్‌లో జాప్యం - వేతనాలు అందక అవస్థలు



ధర్మవరంఅర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలన్నీ దాదాపుగా కాంట్రాక్టు అధ్యాపకుల మీదే ఆధారపడి నడుస్తున్నాయి. వీరంతా చెప్పుకునేందుకు అధ్యాపకులే అయినా సకాలంలో వేతనాలుఅందక తల్లడిల్లుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 43 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 406 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నారు. యధావిధిగా జూన్ 1 నుంచి కళాశాలల్లో బోధన సాగిస్తున్నారు. మూడునెలలుగా గడుస్తున్నా రెన్యూవల్ జరగలేదు. గతప్రభుత్వ హయాంలో జూన్ నాటికే రెన్యూవల్ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఈ పద్దతికి స్వస్తి పలికింది. పైగా విద్యా సంవత్సరంలో జూన్ నుండి డిసెంబర్, జనవరి, మార్చి వరకు రెండు విడతల్లో రెన్యూవల్ చేస్తూ వస్తోంది.

నామమాత్రపు వేతనం: కాంట్రాక్టు లెక్చరర్లకు కనీస వేతనాలు కూడా దక్కడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విభజన జరిగాక ఏర్పడ్డ తెలంగాణాలో అక్కడి ప్రభుత్వం కాంట్రాక్టు అధ్యాపకులకు బేసిక్ కింద రూ.37,100 ఇస్తున్నారు. మన రాష్ట్రంలో రూ.18వేలు మాత్రమే అందిస్తున్నారు. రూ.27వేలకు పెంచుతామని ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలు జరపలేదు.

సమస్యలు గాలికి... ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు గాలికొదిలేసింది. వివిధ సమస్యలపై ప్రభుత్వం నలుగురు మంత్రులతో కూడిన కమిటీని నియమించింది.నెలరోజుల్లో నివేధిక ఇవ్వాలని కమిటీని ఆదేశించింది. మూడేళ్ల గడుస్తున్నా పురోగతి లేదు. 2014 ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేస్తామని ఎన్నికల హామీల మ్యానిఫెస్టోలో పొందుపర్చారు. ఈ హామీ కాగితాలకే పరిమితమైంది. సమయానికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినా అమలుకు నోచుకోవడం లేదని వాపోతున్నారు.

జీతాల్లో జాప్యం: 2017-18 విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తోంది.ఇంత వరకూ వీరిని రెన్యూవల్ చేయలేదు. రెన్యూవల్ కాకపోవడంతో అధికారికంగా పనిచేయడం లేదనే లెక్క. ఇందుకు సంబంధించి బడ్జెట్ విడుదల కాకపోవడంతో జీతాలు రాలేదు. దీంతో అష్టకష్టాలు పడి కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. మండల కేంద్రాల్లో చాలా మంది అధ్యాపకులు అద్దె ఇళ్లలో ఉంటున్నారు. జీతాలు సకాలంలో అందక అద్దె. ఇతర ఖర్చుల కోసం అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలు పరిష్కరించాలి



కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి. పీఆర్సీ అమలు చేస్తామని చేయలేదు. గత ప్రభుత్వం జూన్ ఒకటో తేదీనే రెన్యూవల్ చేసేది. తెలంగాణా తరహాలో మన రాష్ట్రంలో వేతనాలు పెంచి కాంట్రాక్టు అధ్యాపకులను అదుకోవాలి.

– పెద్దన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఒప్పంద అధ్యాపకుల సంఘం

కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉంది



విద్యాసంవత్సరం ప్రారంభమై మూడునెలలు అవుతోంది. రెన్యూవల్ కానందున జీతాలు రావడంలేదు. చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇతరుల వద్ద అప్పులు చేయాల్సి వస్తోంది. కుటుంబాల పరిస్థితి అధ్వాన్నంగా మారింది.

– ప్రభాకర్, ఒప్పంద అధ్యాపకుడు

ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టండి : విద్యార్థి సంఘాలు

ధర్మవరం అర్బన్: పాఠశాలలు,కాలేజ్‌లలో ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టేలా చర్యలు తీసుకోవాలని ఐక్యవిద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. విద్యారంగ సమస్యలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వారు బైఠాయించి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ మహబూబ్‌బాషాకు అందించారు. ఈ వినతి పత్రంలో నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్న పాఠశాలలను గుర్తించి వాటి యాజమాన్యులపై చర్యలు తీసుకోవాలని, మధ్యాహ్న భోజనంలో అవకతవకలను గుర్తించి వాటిని సక్రమంగా అమలు జరపాలని, అధికారులు నిర్లక్ష్యం వీడి విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రభుత్వ హాస్టల్స్ మూసివేతను ఆపాలని తదితర సమస్యలను పరిష్కారించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీఎస్‌బీ జిల్లా అధ్యక్షుడు



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

వినయ్‌తేజ, రాష్ట్ర కార్యదర్శి నరేంద్ర, నాయకులు నరసింహమూర్తి, మహేశ్‌గౌడ్, పవ్‌కుమార్‌రెడ్డి, ప్రవీన్ కుమార్, దుర్గేష్, జయసింహ, దుర్గ, సుభహాన్, అఖిల్, నవీన్, రవితేజ, చిన్నా తదితరులుపాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలి

ధర్మవరంఅర్బన్: ఎంఆర్ టీకా వేయించుకోవడం వల్ల ప్రమాదమని వ్యాట్సాప్‌లలో మెసేజ్, వీడియోలు పోస్టింగ్ చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలను నమ్మకూడదని, ఈ టీకా వేయించుకోవడం వల్ల ఎటువంటి ప్రమాదం ఉండదని డిప్యూటీ డీఎంహెచ్ఓ యుగంధర్ తెలియజేశారు. పట్టణంలో 26 పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో సోమవారం ఎంఆర్ టీకా వేసే కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు.ఈ పర్యవేక్షణలో మార్కెట్‌వీధి ప్రాంతాలలో కొందరు ముస్లింలు ఈ టీకా వేయించుకోవడం వల్ల తమపిల్లలకు ఇబ్బందులు ఉంటాయని తాము పిల్లలకు వేయించుకోమని చెప్పారని ఆయన తెలిపారు. దీంతో ఈ టీకా వేయించుకోవడం వల్ల రోగనిరోధకశక్తి పెరగడంతో పాటు రెండు ప్రాణాంతక జబ్బులను నివారించవచ్చని ఆయన తెలపడంతో కొందరు తమ పిల్లలకు వేయించారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ముదిగుబ్బలో వ్యాక్సినేషన్ వేస్తున్న దృశ్యం

ముదిగుబ్బ: మండల పరిధిలోని పీసీ రేవు, కమ్మవారిపల్లిలో వైద్య సిబ్బంది సోమవారం ఎంఆర్ టీకాలు వేసింది. 9నెలల-15 ఏళ్ల పిల్లలందరికీ టీకాలు వేయాలని ఎంపీహెచ్ఓ ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు జగదీశ్, చిన్నబాల, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోండి : ఎస్ఐ

బత్తలపల్లి: ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ హారున్‌బాషా పేర్కొన్నారు. స్థానిక బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు యూనిఫాం దుస్తులను ఎస్ఐ చేతుల మీదుగా వార్డన్ శ్రీనివాసరెడ్డి సోమవారం పంపిణీ చేయించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం అనేక రకాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి మంచి పేరు తీసుకురావాలన్నారు.

2014 సంవత్సర వాతావరణ బీమా ఖాతాల్లో జమ

ధర్మవరంరూరల్: మండలంలోని రైతులకు 2014 సంవత్సరానికి సంబంధించి వాతావరణబీమా సొమ్ము జమైందని మండల వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని 10,623 మంది రైతులకు రూ.8,66,51,158 వాతావరణ బీమా విడుదలైందన్నారు. కావున రైతులు వెంటనే తమ ఖాతాల్లో నిల్వలను పరీక్షించుకోవాలని కోరారు.

వందశాతం సబ్సిడీపై ప్రత్యామ్నాయ విత్తనాలు

ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తోందని ఏఓ తెలిపారు. ఇంత వరకు ఏ పంటను సాగు చేయని రైతులు ఇందుకు పూర్తీ అర్హులన్నారు. ఉలవలు, జొన్నలు, కొర్రలు, అలసందల, సజ్జ, పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే ఒక్కో రైతుకు గరిష్ఠంగా రెండు రకాల విత్తనాలను మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ వివరాలతో వ్యవసాయశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు అనంతపురంలో ఉద్యోగ మేళా

గుత్తిరూరల్: గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ)వెలుగు ఈసీఎం ఆధ్వర్యంలో హైదరాబాదు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీలో ఉద్యోగాల కోసం అనంతపురంలో మంగళవారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీఏ గుత్తి వెలుగు ఏపీఎం అరుణకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురంలోని పంగల్ రోడ్డు వద్ద ఉన్న టీటీడీసీ సెంటర్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాల పైబడి వయస్సుండి, 2017లో 60 శాతం మార్కులతో ఎంపీసీ, బైపీసీ సబ్జెక్టుల్లో ఇంటర్‌ను పూర్తి చేసినవారు ఇంటర్వ్యూలకు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన వారు బయోడేటా, ఆధార్‌కార్డు, ఫోటోలు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

గ్రామాల్లో స్తంభించిన తపాలా సేవలు

పామిడి : గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవలు స్తంభించాయి. తమ సమస్యలను పరిష్కరించాలంటూ వారం రోజులుగా గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో నూతన ఖా తాలు, ఉత్తరాల బట్వాడా, మనీ ఆర్డర్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ చెల్లింపులు, పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐ తదితర సేవలు ఆగిపోయాయి. పామిడి పోస్ట్ ఆఫీస్‌లో ఉత్తరాలు నిలిచిపోయాయి. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తపాలాశాఖ ఉన్నతాధికారులు గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగులను తా త్కాలికంగా ఏర్పాటు చేసుకోవాలని యోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తమ డిమాండ్లను అంగీకరించేదాక సమ్మెను విరమించే ప్రసక్తి లేదని జీడీఎస్‌లు పేర్కొంటున్నారు.



సమ్మె చేస్తున్న జీడీఎస్‌లు

పోరాటం ఆగదు



గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వరకూ పోరాటాలను ఆపే ప్రసక్తే లేదు. ఇప్పటి వరకూ పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించ లేదు. ఉద్యోగుల జీతభత్యాల కోసం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ ఇచ్చిన ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.

- రాజకుళ్లాయప్ప, జీడీఎస్ యూనియన్ డివిజన్ ప్రెసిడెంట్.

ఎమ్మెల్యే డైరీ

లోకల్ గైడ్ localguide

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు వెళ్లారు. ఆదివారం ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 20, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు

వాసవి : జయ జానకి నాయక
చైతన్య : ఆనందో బ్రహ్మ
కేపీఎస్: నేనే రాజు నేనే మంత్రి

గుత్తి

అమృత్: నేనే రాజు నేనే మంత్రి
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి

మంజు: నేనే రాజు నేనే మంత్రి
హనుమాన్ : జయ జానకి నాయక

ఇళ్ల పట్టాల అవినీతిపై విచారణ జరిపించాలి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని 25వ వార్డులో ఇళ్ల పట్టాల మంజూరులో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని తహసీల్దారు హరిప్రసాద్‌కు ముస్లిం జనజాగరణ కమిటీ సభ్యులు, ఆ వార్డు మహిళలు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ కమిటీ అధ్యక్షుడు షంషుద్దీన్ మాట్లాడుతూ 2008లో ప్రభుత్వం దోనిముక్కల రోడ్డులోని ఇందిరమ్మ కాలనీలో 25వ వార్డులోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందన్నారు. ఒరిజినల్ పట్టాలను ఇవ్వకుండా జిరాక్స్‌లను ఇచ్చారన్నారు. 2008 నుంచి 2014 వరకు ఎ లాంటి ఇంటి నిర్మాణాలు చేపట్ట లేదన్నారు. కొందరు లబ్ధిదారుల నుంచి రూ. 6 వేల వసూలు చేశారన్నారు. ఆ స్థలాలపై విచారణ జరిపి పేదలకు న్యాయం చేసి ఒరిజినల్ పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆ కమిటీ కోశాధికారి అక్తర్‌బాషా, లబ్ధిదారులు గిరిజమ్మ, జరినా, రమాదేవి, పద్మావతి, రేఖ, లక్ష్మిదేవి, షేకన్‌బీ, గౌసియా, తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందజేస్తున్న ముస్లిం జనజాగరణ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు

నేడు బ్యాంకుల బంద్

గుంతకల్లుటౌన్: ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనం, నష్టాల్లో ఉన్న బ్యాంకుల మూసివేతను వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మె చేస్తున్నారు. దీంతో ప్రభుత్వరంగ బ్యాంకులు మూసివేస్తున్నారు.

నెట్టికంటి సన్నిధిలో గుత్తి జూనియర్ సివిల్ జడ్జి

గుంతకల్లుటౌన్: కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి వారిని గుత్తి జూనియర్ సివిల్ జడ్జి మంజులాలత సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు జడ్జికి స్వాగతం పలికారు. అర్చకు లు న్యాయమూర్తి పేరిట అర్చనలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలి

గుంతకల్లుటౌన్: రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని రాయలసీమ విమోచన సమితి జిల్లా కన్వీనర్ వై రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక రా జేంద్రప్రసాద్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టం ప్రకారం రావలసిన సెంట్రల్ యూనివర్శిటీ ఆంధ్ర ప్రాంతంలో ఏర్పాటు చేసి రాయలసీమకు మరోసారి ద్రోహం చేస్తున్నా రన్నారు. గుంతకల్లులో రైల్వేజోన్, కడపలో ఉక్కుప్యాక్టరీ ఏర్పాటు చేయాలని, అమరావతిని ఫ్రీజోన్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్వీఎస్ నాయకులు సుధాకర్‌యాదవ్, హర్షవర్ధన్, ప్రధానోపాధ్యాయురాలు సాహెరా బాను,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

కంకర ఫ్యాక్టరీ నుంచి పంట పొలాలు కాపాడాలని వినతి


తహసీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

గుత్తి: కంకర ఫ్యాక్టరీ నుంచి పంట పొలాలు కాపాడాలంటూ పలువురు రైతులు సోమవారం మీకోసం కార్యక్రమంలో తహసీల్దారు విజయకుమారికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని పూలకుంట గ్రామ సమీపంలో ఓ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కంకర ఫ్యాక్టరీని నెలకొల్పింది. దీంతో అనగానదొడ్డి, చెర్లోపల్లి, పూలకుంట గ్రామాలకు చెందిన వ్యవసాయ పొలాల్లో కంకర ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుమ్ముధూళి పడి పంటలు దెబ్బతింటున్నాయని వారు వాపోయారు. ఈ విషయంపై ఫ్యాక్టరీ వద్దకు వెళ్లి సమస్యలు చెప్పుకునే ప్రయత్నం చేయగా తమపై దౌర్జాన్యానికి పాల్పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి తమ పొలాలను కాపాడాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఓబులయ్య, ఆయా గ్రామాల రైతులు శ్రీనివాసులు, అచ్చయ్య, పెద్దిరాజు, కదిరప్ప, పాల వెంకటస్వామి, బాలకృష్ణ పాల్గొన్నారు.

భోగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో భోగేశ్వరుడు

పామిడి: పట్టణంలోని భోగేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణమాస ఆఖరి సోమవారం సందర్భంగా భోగేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకవార రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, ఆకుపూజ, అర్చనలు చేశారు. అనంతరం స్వామి వారిని వీరభద్రుడిగా ప్రత్యేకంగా అలంకరించారు. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులుదీరారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

పంపిణీకి ప్రత్యామ్నాయ విత్తనాలు సిద్ధం

గుత్తి: రైతులకు ఉచితంగా ఏడు రకాల ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయని ఏడీఏ వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఏడీఏ కార్యాలయంలో ఏఓ వెంకటరాముడు సమక్షంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాలు కురకవ పోవడంతో దాదాపు 20 వేల హెక్టార్లలో పంటలు సాగు చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేస్తోందన్నారు. వ్యవసాయ డివిజన్ పరిధిలో వేరుశనగ, ఇతర పంటలు సాగు చేయని రైతులకు బయోమెట్రిక్ ద్వారా ఉచితంగా విత్తనాలను అందజేస్తామన్నారు. ఒక్కో రైతుకు రెండున్నర ఎకరాకు మాత్రమే విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. గుత్తి, పెద్దవడుగూరు, పామిడి, యాడికి, శింగనమల మండలలాలకు సంబంధించి జొన్న 950క్వింటాళ్లు, ఉలవలు 250 క్వింటాళ్లు, అలసంద 990 క్వింటాళ్లు, కొర్ర 243 క్వింటాళ్లు, సజ్జ 300 క్వింటాళ్లు,కందులు 500 క్వింటాళ్లు, పెసర 600 క్వింటాళ్ల చొప్పున కేటాయించారన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పాసుపుస్తకం, ఆధార్‌కార్డుతో వ్యవసాయ కార్యాలయంలో సంప్రందించాలన్నారు.

కర్ణాటకకు గుంతకల్లు బొజ్జ గణపయ్యలు


వ్యాన్‌లో గుంతకల్లు రైల్వే స్టేషన్‌కు విగ్రహాలు తెచ్చిన రాయచూరుకు చెందిన యువకులు

గుంతకల్లు: పట్టణంలో తయారవుతున్న వినాయక విగ్రహాలు కర్ణాటకలోని పలు పట్టణాలకు తరలుతున్నాయి. కర్ణాటకలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన విగ్రహాలు భారీ రేటు ఉంటుండటంతో అక్కడి ప్రాంతాలవారు గుంతకల్లుకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఆరడుగుల విగ్రహం రాయచూరులో రూ. 10వేలు ఉండగా గుంతకల్లులో రూ. 4 వేలకు లభిస్తోందని వారు తెలియజేశారు. దీంతో కర్ణాటకలోని రాయచూ రు, కొప్పగల్, తదితర ప్రాంతాలతోపాటు కర్నూలు జిల్లాలోని ఆదోని, జూటూరు ప్రాంతాల వారు కూడా ఇక్కడకు వచ్చి సోమవారం ఉదయం విగ్రహాలను తీసుకువెళ్లారు. విగ్రహాలను వాహనాల్లో గుంతకల్లు రైల్వే స్టేషన్‌కు తీసుకువచ్చి రూ. 200 ట్రాన్స్‌పోర్టేషన్ ఫీజును చెల్లించి ప్యాసింజరు రైళ్లలో లగేజ్ బ్రేక్ వ్యాన్లలో తీసుకువెళ్తున్నారు. అక్కడి రేట్లతో పోలిస్తే 60 శాతం ధరే పడుతుందని విగ్రహాలను తీసుకెళ్తున్నవారు తెలియజేశారు.

నేడు శ్రీశైల జగద్గురు పీఠాధిపతి రాక

గుంతకల్లుటౌన్: పాతగుంతకల్లులో వెలసిన శ్రీశైల జగద్గురు మఠంలో 77వ మహాగణారాధన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు మఠం మేనేజరు బసవ రాజశాస్త్రి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీశైల జగద్గురు పీఠాధిపతి చెన్నసిద్దారామ పండితారాజ్యా మహాస్వామి హాజరవుతారని తెలిపారు. వీరశైవ భక్తులు పాల్గొనాలని కోరారు.

సమస్యల పరిష్కారం కోసం పారిశుధ్య కార్మికుల నిరసన

గుంతకల్లుటౌన్: స్థానిక డీఆర్‌ఎం కార్యాలయంలో కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వీరభద్రస్వామి మాట్లాడుతూ కార్మికుల జీతాల పెంపు, పీఎఫ్, ఈఎస్ఐ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ నోటీసును కాంట్రాక్టర్ శ్రీనివాసరెడ్డికి మే 31వ తేదీన ఇచ్చామన్నారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. కార్యక్రమంలో ప్రజా నాట్యామండలి సభ్యులు పుల్లయ్య, ప్రసాద్, డీఆర్‌ఎం కార్యాలయం కాంట్రాక్టు కార్మికులు సురేష్, గోపాల్, మస్తాన్, లక్ష్మయ్య, లక్ష్మి, పెద్దక్క, వరలక్ష్మి పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న కార్మికులు

సత్యసాయి రథానికి ఘన స్వాగతం



గుత్తి: పట్టణానికి చేరుకున్న సత్యసాయి రథానికి స్థానిక సత్యసాయి సేవా సమితి బృందం ఘనంగా స్వాగతం పలికింది. మేళతాళాల మధ్య సత్యసాయి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మెయిన్ బజార్, గాంధీ సర్కిల్ మీదుగా రథాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో పుట్టపర్తి సత్యసాయి సేవా సమితి సభ్యులు వెంకటరమణ, కాసుల సుబ్బయ్య, సత్యనారాయణ రెడ్డి, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుతల్లి శతక పుస్తకం ఆవిష్కరణ

గుత్తి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నరసింహులు అనే ఉపాధ్యాయుడు రచించిన తెలుగు తల్లి శతకాన్ని ఎంఈఓ వేణుగోపాల్ సోమవారం ఆవిష్కరించారు. మండలంలోని కే ఊబిచెర్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నరసింహులు ఎస్‌జీ టీచర్‌గా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా పుస్తక రచయితను పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీడియా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సీనియర్ సిటిజన్స్ డే



సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

గుంతకల్లుటౌన్: పట్టణంలోని అంజుమన్ వీధిలోని ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం సీనియర్ సిటిజన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులైన సీనియర్ సిటిజన్లు టీ జాన్, ఏ మల్లేశప్పలకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఈఓ రాముడు, అధ్యక్షుడు కేఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లు టీ జాన్ పోలీసు డిపార్టుమెంట్‌కు చేసిన సేవలు, ఏ మల్లేశప్ప పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖకు చేసిన సేవలను కొనియాడారు. ఏపీ పెన్షనర్ అసోసియేషన్ కోశాధికారి దాదాఖాన్, సభ్యులు భీమన్న, వెంకటరమణ, బషీర్, నరసన్న, మహబూబ్, ఒబేదుల్లా, గోవిందప్ప, చెన్నకేశవులు, సిద్ధరాముడు, శేషశయనం పాల్గొన్నారు.

ట్రై సైకిల్ ఇప్పించాలని తహసీల్దార్‌కు వినతి

గుత్తిరూరల్: ప్రభుత్వం మంజూరు చేసిన ట్రై సైకిల్‌ను అధికారులు ఇచ్చినట్లే ఇచ్చి తిరిగి వెనక్కు తీసుకున్నారని, దాన్ని తనకు ఇప్పించాలంటూ మండలంలోని అబ్బేదొడ్డి గ్రామానికి చెందిన వెంకటరామయ్య అనే దివ్యాంగుడు తహసీల్దారు విజయకుమారికి వినతి పత్రాన్ని అందజేశాడు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వద్ద తన గోడు వెళ్లబోసుకున్నాడు. మే 2వ తేదీన ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ చేతుల మీదుగా ట్రై సైకిల్‌ను అందజేశారన్నారు. అనంతరం ఎంపీడీఓ అధికారులు వెనక్కు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. నడవడానికి ఇబ్బందిగా ఉందని ట్రై సైకిల్‌ను ఇప్పించాలని తహసీల్దారుకు విన్నవించాడు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



స్వామికి హారతినిస్తున్న అర్చకుడు

గుత్తిరూరల్: మండలంలోని జక్కలచెరువు, గొందిపల్లి గ్రామ శివారులో వెలసిన కృష్ణాపురం ఆంజనేయ స్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమావాస్య సందర్భంగా స్వామివారికి వేకువజామున పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజ, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మహామంగళ హారతినిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

గుంతకల్లుటౌన్: పట్టణంలోని ఓ లాడ్జిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని వన్‌టౌన్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సమాచారం మేరకు ఎస్‌ఐ నగేష్‌బాబు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఐదుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 24,900 స్వాధీనం చేసుకున్నారు.

ఇంటి పట్టాల కోసం ధర్నా



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, మహిళలు

గుత్తి: పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ముందుగా స్థానిక ఆర్‌అండ్‌బీ భవనం వద్ద నుంచి కార్యకర్తలు తహసీల్దారు కార్యాలయం చేరుకుని బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సునీత మాట్లాడుతూ పట్టణ శివారులోని సర్వేనెంబరు 609 జడ్‌వీరారెడ్డి కాలనీలో 2008లో 420 మంది లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేశారన్నారు. అయితే కేవలం 200 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడంతో గృహాలు నిర్మించుకున్నారన్నారు. మిలిగిన 220 మందికి పట్టాలు ఇవ్వ కుండా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారన్నారు. పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలంటూ పలు మార్లు ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేసినా ఫలితం లేదన్నారు. అధికారులు స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇంటిపట్టాలు మంజూరు చేయాలని లేనిపక్షంలో దీక్షలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దారు విజయకుమారికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రామకృష్ణ, లక్ష్మిరెడ్డి, దేవేంద్ర, శ్రీరాములు, ధనుంజయ, మల్లికార్జున, మహేశ్‌బాబు, కేవీపీఎస్ నాయకులు మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

బెళుగుప్ప : ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మిలియన్ మార్చ్‌ను జయప్రదం చేయాలని సీపీస్ నాయకులు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న విజయవాడలో ఈ యాత్రను నిర్వహిస్తున్నామని, ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను స్థానిక ఎమ్మార్సీలో సోమవారం ఎంఈఓ తిరుపాల్‌రెడ్డితో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సీపీఎస్ జిల్లా కార్యదర్శి రాజగోపాల్, నాయకులు మద్దిలేటి, హరి, లక్ష్మీనారాయణ, నరసింహులు, తదితరులు కోరారు.

సత్యసాయి ప్రాజెక్టు సిబ్బందికి వేతనాలు ఇవ్వాలి

గుత్తి: శ్రీసత్యసాయి నీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వేతనాలు ఇవ్వాలని, లేకపోతే సెప్టెంబరు 12వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపడతామని సత్యసాయి నీటి సరఫరా పథకం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి ఆచారి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం సత్యసాయి కార్మికులు స్థానిక తహసీల్దారు విజయకుమారికి వినతి పత్రం అందజేశారు. వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి నేటికి అమలు చేయడం లేదని వారు వాపోయారు. తమకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చట్టప్రకారం వేతనం రూ. 11,750 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ. 9,500 ఇస్తూ శ్రమ దోపిడీ చేయిస్తున్నారన్నారు. కార్యక్రమలో సత్యసాయి కార్మిక సంఘం నాయకులు రాజు, సూర్యనారాయణ, షేక్షావలి, లక్ష్మీకాంతరెడ్డి, రామకృష్ణారావు, శివప్రసాద్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలి

ఉరవకొండ: మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని సీపీఐ నాయకులు మీకోసం కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఉరవకొండలో 40 వేల మంది జనాభా ఉన్నా సరైన మార్కెట్ లేక రోడ్డుపైనే కూరగాయలు అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. రోడ్డుపై కూరగాయలు బండ్లు అడ్డుగా ఉండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందన్నారు. వెంటనే కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రేణుమాకులపల్లిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వన్నూర్‌సాబ్, మల్లి, ఏఐటీయూసీ నాయకుడు భీమ, తదితరులు పాల్గొన్నారు.

పని చేయని బోరుబావులు పూడ్చివేయండి



పోస్టర్లు విడుదల చేస్తున్న తహసీల్దారు

ఉరవకొండ: ఉపయోగపడని బోరుబావులను మూసివేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని తహసీల్దారు అనిల్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం ఈ విషయమై పోస్టర్లను విడుదల చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీల్లో తెరచి ఉన్న బోరుబావులను మూసివేయండి, చిన్నారుల ప్రాణాలు కాపాడండి.. అనే పిలుపు ఉన్న పోస్టర్లను తప్పకుండా అతికించాలని వీఆర్వోలకు సూచించారు. వీటిపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు నాగరాజు, ఆర్ఐ నగేశ్, వీఆర్వోలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కసాపురం హుండీ లెక్కింపు వాయిదా

గుంతకల్లు: బ్యాంకుల బంద్ కారణంగా మంగళవారం చేపట్టాల్సిన హుండీ సొమ్ము లెక్కింపు కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు కసాపురం దేవస్థాన సూపరింటెండెంటు పీ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ధార్మిక సంఘాల వారు హుండీ లెక్కింపు కార్యక్రమానికి తరలి రావద్దని వెల్లడించారు.

గుట్కా ప్యాకెట్ల స్వాధీనం

గుత్తి రూరల్: మున్సిపాలిటి పరిధిలోని గుత్తి ఆర్‌ఎస్ మెయిన్‌రోడ్డులో సోమవారం రాత్రి రూ.20 వేలు విలువచేసే గుట్కా ప్యాకెట్లను ఎస్ఐ చాంద్‌బాషా స్వాధీనం చేసుకున్నారు. సమాచారం మేరకు పలు దుకాణాల్లో ఎస్ఐ సిబ్బందితో సోదాలు నిర్వహించారు. లక్ష్మీనారాయణ శెట్టి దుకాణంలో రూ.20వేలు విలువచేసే గుట్కాప్యాకెట్లను స్వాధీనం చేసుకుని అతడిని అదుపులోకి తీసు కున్నట్టు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో న్యాయవాదికి గాయాలు

గుంతకల్లుటౌన్: పట్టణ శివారులోని పారిశ్రామికవాడలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తా పడటంతో న్యాయవాది చెన్నయ్య సోమవారం గాయపడ్డాడు. తిమ్మాపురం గ్రామానికి చెందిన చెన్నయ్య ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెళ్తుండగా పారిశ్రామికవాడలో అదుపు తప్పి కిందపడి గాయపడ్డాడు. స్థానికులు అతన్ని గుంతకల్లు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు.

ఉచిత న్యాయసేవలు సద్వినియోగం చేసుకోండి

గుంతకల్లుటౌన్: ఉచిత న్యాయసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుంతకల్లు ఫస్ట్‌క్లాస్ కోర్టు న్యాయమూర్తి కే వాసుదేవరావు పేర్కొన్నారు. కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో సోమవారం సాయంత్రం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు. బీఎస్ కృష్ణారెడ్డి, మంజుల, నాగరాజు, ముత్యాలరావు, సద్గురుడు పాల్గొన్నారు.

నేడు బ్యాంక్‌ల బంద్

హిందూపురం అర్బన్: యునైటెడ్‌ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపుమేరకు మంగళవారం బ్యాంక్‌లు బంద్ చేసి సమ్మె చేస్తున్నట్లు యూనియన్ నాయకుడు ఫణిభూషణ్‌శర్మ తెలిపారు. ప్రజావ్యతిరేక సంస్కరణలు, కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ, బ్యాంక్ సర్వీస్ చార్జీల పెంపు వంటి వాటిని వ్యతిరేకిస్తూ సమ్మె చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే బ్యాంక్‌కు బకాయిపడ్డ కార్పొరేట్ సంస్థల రుణమాఫీకి పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని, తగినంత బ్యాంక్ ఉద్యోగుల నియామకాలు చేపట్టాలని, ఎఫ్‌ఆర్‌బీఐ బిల్లు ఉపసంహరించుకోవాలని, డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంపై మంగళవారం సమ్మె చేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

రోగులతో 'పురం' ఆసుపత్రి కిటకిట


ఓపీ కోసం క్యూ కట్టిన రోగులు


వైద్య సేవలు అందిస్తున్న వైద్యుడు

హిందూపురం అర్బన్: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి సోమవారం రోగులతో కిటకిట లాడింది. ఏ వార్డులో చూసినా రోగులు, వారి బంధువులతో కిక్కిరిసి పోయింది. ఓపీ చీటీ కోసం రోగులు బారులు తీరారు. చిన్న పిల్లల వార్డు అయితే మరీ విపరీతం. చిన్న పిల్లలను ఎత్తుకుని తల్లులు క్యూలో గంటల తరబడి నిలుచుండిపోయారు. కొత మంది క్యూలో నిలుచోలేక నీరసించి కింద కూర్చున్నారు. సోమవారం ఒక్క రోజే దాదాపు 400పైగా ఓపీకి వచ్చా రంటే వ్యాధులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. వైద్యం కో సం వచ్చిన వారిలో చాలా మంది డెంగీ తదితర విష జ్వరాలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. అడ్మిషన్ లో దాదాపుగా 80 నుంచి 90 మంది చిన్నారులు ఉన్నారు. వీరు కాకుండా ఆసుపత్రిలో వివిధ వార్డుల్లో వందలాది మంది వైద్య సేవలు పొందుతున్నారు. ప్రతి రోజూ ఓపీ వేయి దాటుతున్న ట్లు సమాచారం.

సంబందిత సిబ్బంది డ్రైన్‌లు, పరిసర ప్రాంతాలు శుభ్ర పరచకుండా ఉండటం, కాలువల్లో మందులు పిచకారి చేయకపోవడం, దోమలు తీవ్రమై వ్యాధులకు కారణమవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తగుచర్యలు తీసుకోకపోతే ప్రజల ప్రాణాలతో చెలగాటమే అవుతుందని పలువురు ఆవేదన చెందుతున్నారు.

లోకల్ గైడ్

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.235.00, (బైవోల్టీన్) 320.00, గరిష్ఠం(సీబీ)386.00, (బైవోల్టీన్) 502.00, సగటు (సీబీ) 350.00, (బైవోల్టీన్) 415.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, **విష్ణు** - ఫిదా,
గురునాథ్- జయ జానకి నాయక, **అమృత్** - దండుపాళ్యం,
లక్ష్మి - లై, **బాలాజీ** - గౌతమ్ నంద

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం : డీఎస్పీ

చిలమత్తూరు : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని డీఎస్పీ కరీముల్లాషరీఫ్ పేర్కొన్నారు. డివిజన్ వ్యాప్తంగా నేరాల నివారణకు పటిష్ఠమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మట్కా, పేకాట, జూదాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా చిలమత్తూరు పోలీస్‌స్టేషన్ ను డీఎస్పీ సోమవారం తనిఖీచేసి, రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులపై ఎస్‌ఐ జమాల్‌బాషాను అడిగి తెలుసుకున్నారు.

ఉపాధి బిల్లులు చెల్లించండి

మీ కోసంలో కూలీల వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కూలీలు

పరిగి : జాతీయ ఉపాధిహామీ పథకం కింద పనిచేసిన కూలీలకు రెండు నెలలుగా కూలి బిల్లులు చెల్లించలేదని శ్రీరంగరాజులపల్లికి చెందిన ఉపాధి కూలీలు సోమవారం మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. వినాయక చవితి సమీపిస్తుండటంతో చేతిలో చిల్లిగవ్వలేక ఇబ్బందులు పడుతున్నామని కోరారు. ఎంపీడీఓ బాలమునయ్య మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో బిల్లులు చెల్లించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వాసుపత్రిలో రెఫర్.. ప్రైవేట్‌లో నార్మల్

ప్రసవానికి వెళ్లిన ఓ గర్భిణి అనుభవం

హిందూపురం అర్బన్: ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే పరిస్థితి బాగలేదంటూ రెఫర్ చేశారు. అయితే ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలందించి సా ధారణ కాన్పు చేశారు. మహిళ బంధువులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మడకశిర మండలం కల్లుమర్రికి చెందిన గంగరత్న ప్రసవవేదనతో హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు చేరారు. వైద్యురాలు మాధవి పరిశీలించి స్కానింగ్ చేయించాలన్నారు. ఆదివారం కావడంతో ఎవరూ అందుబాటులో ఉండరని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు. తన పేరు చెబితే స్కానింగ్ త్వరగా చేస్తారని చెప్పడంతో అక్కడకు వెళ్లి స్కానింగ్ చేసుకొచ్చారు. రిపోర్టును పరిశీలించి నార్మల్ అవుతుందని అయితే కాస్త సమయం పడుతుందని కాన్పుల వార్డులోనే గంగరత్నను ఉంచారు. అర్ధరాత్రి నొప్పులు ఎక్కువ కావడంతో మహిళ బంధువులు ఉన్న డ్యూటీలో నర్సుకి తెలిపారు. ఆమె డ్యూటీ డాక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడుతూ గంగరత్నకు నొప్పులు ఎక్కువైనా బిడ్డ పొజీషన్‌లోకి రాలేదని, నార్మల్ చేయలే మని వెంటనే అనంతపురం ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేస్తే నయమని చెప్పారు. మరొక పేషెంట్ కూడా సిద్ధంగా ఉందని అదే వాహనంలో వెళ్లండని డ్యూటీ నర్సు అర్ధరాత్రి 12.30 వీరితో పేర్కొన్నారు. అయితే డ్యూటీ డాక్టర్ మాత్రం అక్కడికి రాలేదు. వైద్యురాలు రాకపోవడం, నర్సు భయపెట్టడంతో అత్యవసర సమయంలో అనంతపురం వెళ్లమంటే ఎలా అని బంధువులు భయం వ్యక్తం చేశారు. చేసేదేమీ లేక హిందూపురంలోని ఓ ప్రైవేట్ ఆసుప త్రిలో అర్ధరాత్రి ఒంటి గంటకు చేర్చారు. సోమవారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో గంగరత్న సాధారణ కాన్పుతో పండంటి ఆడబిడ్డకు జన్మ నిచ్చింది. తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. ఇలాంటివి ఇక్కడ సర్వసాధారణమంటూ ప్రభుత్వాసుపత్రిలోని సిబ్బంది తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాసు పత్రి కావడంతో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తారని ప్రైవేట్ ఆసుపత్రుల్లో చాలా బాగా చికిత్సలు అంది స్తారని, బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో బాగా చికిత్సలు అందిస్తారని కొంత మంది సిబ్బందే చెబుతుండడంతో రోగులు భయాందోళనతో ప్రైవేట్ ఆసుపత్రికి వెళుతున్నట్లు ఆసుపత్రి వర్గాలే చర్చించుకుంటున్నారు.


క్షేమంగా ఉన్న తల్లీ బిడ్డ

ఉన్న పలంగా రెఫర్ అంటే ఎలా..?: అనీల్, బాధితుడు

ఉన్నఫలంగా రెఫర్ చేస్తామంటే భయపడ్డాం. అర్ధరాత్రి వరకు నార్మల్ అవుతుందన్నారు. సమయం కాని సమయంలో రెఫర్ అంటే ఏమి చేయాలి. ప్రభుత్వాసుపత్రిలో దొరకని వైద్యం ప్రైవేట్ ఆసుపత్రిలో దొరికింది. ఇలాగైతే ప్రభుత్వాసుపత్రిపై విశ్వాసం ఉంచేదెలా..?

విచారించి చర్యలు తీసుకుంటాం : కేశవులు, సూపరింటెండెంట్

డ్యూటీలో ఉన్న వైద్యురాలు కాకుండా నర్సు రెఫర్ మీద వెళ్ళమనడం సరైన పద్ధతి కాదు. పేషెంట్లు భయపడే విధంగా వ్యవహరించారనే ఫిర్యాదుపై విచారించి చర్యలు తీసుకుంటాం.

కరాటేలో 'చిన్మయ' విద్యార్థుల ప్రతిభ

హిందూపురం అర్బన్: కటా కరాటే విద్యలో చిన్మయ విద్యార్థులు ప్రతిభ చూపి చాంపియన్‌షిప్ సాధించారని ప్రిన్సిపాల్ శ్రీనివాస రఘురాం తెలిపారు. ఈ నెల 19, 20 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం గౌరిబిదనూ రులో జరిగిన రెండో జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ కటా పోటీల్లో పాల్గొన్న ట్లు తెఇపారు. ప్రతిభా విద్యార్థు లను కోచ్ జనార్దన్, కరెస్పాండెంట్ భీమ రాజ్, ప్రిన్సి పాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ


మట్టి వినాయకులను తయారు చేసిన విద్యార్థులు, శిక్షకులు

హిందూపురం అర్బన్: మట్టివిగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని వాసవీ విన్నర్స్ పాఠశాల ప్రిన్సిపాల్ కుమార్‌రాజ్ పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులు సోమవారం మట్టి విగ్రహాలు తయారు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన వినాయక ప్రతిమలు వల్ల వాతావరణం కలుషిత మవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు పివీఆర్ కుమార్, ఉపాధ్యక్షుడు దాసాసతీష్, కరెస్పాండెంట్, కార్యదర్శి మధుసూదన్, మట్టివిగ్రహాల తయారు శిక్షకులుగా దాసా నాగలక్ష్మి, గీతా ఉన్నారు.

'ఉత్తమ' తహసీల్దార్‌కు సన్మానం


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

హిందూపురం టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు అందుకున్న తహసీల్దార్ విశ్వనాథ్‌ను మండల నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణ, టీడీపీమండల కన్వీనర్ అశ్వత్థనారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిన్నారెడ్డి, రషీద్, నాయకులు ఉమాశంకర్‌రెడ్డి, నాగభూషణం, రవీంద్రరెడ్డి, నారాయణప్ప, నర్సింహులు, శివశంకర్‌రెడ్డి, అజయ్, రామక్రిష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాపనాశేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో పాపనా శేశ్వరస్వామి

లేపాక్షి : శ్రావణమాస అమావాస్యను పురస్కరించుకుని ప్రపంచ ప్రసిద్ధి చెందిన లేపాక్షి ఆలయంలో కొలువైన పాపనాశేశ్వరస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో సోమమావాస్య రావడం ప్రత్యేక విశేషమని, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంవల్ల శుభాలు జరుగుతాయని భక్తుల నమ్మకం. దీంతో లేపాక్షి ఆలయం స్థానికులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో కిటకిటలాడింది. ఆలయ అర్చకులు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తాదులకు తీర్థప్రసాదాలు అందించారు.

'పురం' పోలీస్ అధికారులపై ఎస్పీ సీరియస్?

హిందూపురం టౌన్: పట్టణంలో ఇటీవల చోటుచేసుకుంటున్న వరుస ఘటనల నేపథ్యంలో ఎస్పీ అశోక్‌కుమార్ పురం పోలీస్ అధికారులపై సీరియస్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా ఆదివారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'పురంపై కొరవడిన పోలీస్‌నిఘా' అనే కథనం వెలువడిన విషయం విదితమే. దీనిపై సీఐలు, ఎస్ఐలతో మాట్లాడినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఇక్కడి అధికారులకు అక్షింతలు వేసినట్లు తెలిసింది. పట్టణంలో ఎలాంటి సంఘటనలూ చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని పలుమార్లు హెచ్చరించినా శుక్రవారం రాత్రి భజనమందిరాన్ని ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇకమీదట పట్టణంలో ఏదైనా జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అయితే సెట్ కాన్ఫరెన్స్‌లోనే పోలీస్ అధికారులపై మండిపడటంతో ఇక్కడి అధికారులు ఒకింత అసహనం వ్యక్తం చేశారు.

ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం విజయవంతం

పరిగి : 9నుంచి 15సంవత్సరాలు వయసుగల పిల్లలకు మీజిల్స్ (తట్టు), రుబెల్లా వ్యాధులు సోకకుండా వైద్య ఆరోగ్యశాఖ ఆగస్టు 1నుంచి 21వరకు చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం విజయవంతమైందని మండల వైద్యాధికారి ఆదిశేష తెలిపారు. మండలంలో 10,353మందికి వ్యాక్సిన్ వేసినట్లు ఆయన తెలిపారు. ఇందుకు సహకరించిన మండల అధికారులు, ఉపాధ్యా యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మిగిలి ఉన్నవారికి సెప్టెంబర్ 1నుంచి 8వరకు ఈ కార్యక్రమాన్ని తిరిగి కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించి కార్యక్రమం విజయవంతంపై సమీక్షించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ శేషు, పీహెచ్ఎన్ గిరిజమ్మ, సూపర్‌వైజర్లు వాసుదేవ మధ్వస్థ, కిష్టప్ప, గంగమ్మ సిబ్బంది పాల్గొన్నారు. చివరి రోజు సోమవారం పరిగి మండలం కేంద్రంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం నిర్వహించారు.

జిల్లాలో కరువు సహాయక చర్యలు పాటించాలి

సీపీఎం రాయలసీమ సబ్‌కమిటీ సభ్యుడు ఓబులు

చిలమత్తూరు : జిల్లాలో ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఎం రాయలసీమ సబ్‌కమిటీ సభ్యుడు ఓబులు డిమాండ్ చేశారు. చిలమత్తూరు మండలంలోని చేనేపల్లిలో వేరుశనగ, మొక్కజొన్న పంటల ను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ కరువు బారిన పడిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రైతు కుటుంబానికి రూ.5వేలు పింఛన్ చెల్లించాల న్నారు. కూలీలకు ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి లోకేష్ ఆర్భాటంగా ప్రారంభించిన 'ఫోన్ కొట్టు - నీరుపట్టు' కార్యక్రమం కేవలం ప్రచారానికే పరిమితమైందన్నారు. పలు గ్రామాల్లో తాగునీటి సమస్య యథావిధిగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం స్థానిక నాయకులు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

హిందూపురం రూరల్: మండలంలోని కే బసవనపల్లి పాఠశాలలో ప్రతిభ కనబరచిన, నిరుపేద, అనాథ విద్యార్థులకు సోమవారం సూపర్‌రాయల్ సొసైటీ సభ్యుడు, విశ్రాంత ప్రధానో పాధ్యాయుడు సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు గిరిధర్, కళ్యాణ్, నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గత యేడాది పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాయల్‌సొసైటీ వారు మొత్తం రూ.21వేల నగదు ప్రోత్సాహకాలు అందించారు. అలాగే గిరిధర్, కళ్యాణ్‌లు రూ. 10 వేల ప్రోత్సాహకాలు అందించారు. ఈ సమావేశంలో సర్పంచ్ హెచ్ఎన్‌రాము, పూర్వ విద్యార్థులు శ్రీనివాసరెడ్డి, రామక్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వీఆర్ఓకు గాయాలు

చిలమత్తూరు: మండలంలోని గొడ్డాళ్లపల్లి సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో సోమఘట్ట వీఆర్ఓ రాఘవేంద్రరావు గాయపడ్డారు. ద్విచక్రవాహనంలో హిందూపురం నుంచి చిలమత్తూరుకు వెళ్తుండగా కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి బోల్తాపడ్డారు. ఈ ప్రమాదంలో గాయపడిన రాఘవేంద్రరావును హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గంటకే ఖాళీ అయిన విత్తన ఉలవలు



హిందూపురం డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ఉలవల కోసం కిక్కిరిసిన రైతులు



చిలమత్తూరులో పంపిణీచేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు

హిందూపురం టౌన్: ఖరీఫ్ సీజన్‌లో విత్తేందుకు అదనులో పదును కాకపో వడంతో రైతన్నలు భూమి చదును చేసినా బీడుగా వదిలేశారు. అయితే పది రోజులుగా కురిసిన వర్షాలకు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలని అధికారులు సూచించారు. దీంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ విత్తన పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సోమవారం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయం వద్ద ఉలవల పంపిణీ 11 గంటలకు ప్రారంభించగా గంటలోపే 15క్వింటాళ్లు తీసుకెళ్లేందుకు రైతులు క్యూలో ఉన్నారు. మొదట అధికారులు ఒక్కో రైతుకు 20కిలోలు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అయితే రైతులు ఎగబడడంతో 10 కిలోలకు కుదించారు. అయినా కానీ ఉన్న స్టాకు సరిపోలేదు. దీంతో సుమారు 200మంది రైతులు ఉలవల కోసం డీసీ ఎంఎస్ కార్యాలయం వద్దే పడిగాపులు కాశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించడంతో బుధవారం పంపిణీ చేసేందుకు ఉలవలు పంపిణీ చేస్తామన్నట్లు స్థానిక అధికారులు రైతులకు తెలిపారు.

పరిగి : ఖరీఫ్ సీజన్‌లో వేరు వేరుశనగ సాగుకు అదును దాటిపోవడంతో ప్రత్యామ్నాయ విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టుంది. పంటపై రైతులు దృష్టి సారించాలని సలహా ఇవ్వడంతో ప్రభుత్వం కూడా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా ఉలవల పంపిణీ చేపట్టింది. మండల వ్యాప్తంగా 141మంది రైతులకు 35క్వింటాళ్ల ఉలవలు పంపిణీ చేసినట్లు ఏఓ చైతన్య తెలిపారు. విత్త పంపిణీలో జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : రైతుల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని ఎంపీపీ నౌజియా బాను, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీలో భాగంగా స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో సోమవారం రైతులకు ఉచితంగా ఉలవలను పంపిణీ చేశారు. ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు హాజరై పంపిణీ ప్రారంభించారు. 64మంది రైతులకు 16క్వింటాళ్ల ఉలవలు పంపిణీ చేసినట్లు ఏఓ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రదండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సార్‌అహ్మద్, ఎంపీటీసీ సభ్యులు నాగమణి, సూర్యనారాయణ, సర్పంచ్ ఆవుల నారాయణప్ప, టీడీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి, నాయకులు అశ్వత్థప్ప, సోమశేఖర్, సందీప్, మన్సూర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : మండల వ్యాప్తంగా వేరుశనగ సాగుచేయని రైతులకు ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో ఉలవలను పంపిణీచేసింది. సోమవారం మండల పరిధిలోని 59మంది రైతులకు హిందూపురం డీసీఎంఎస్ కార్యాలయంలో 14.75క్వింటాళ్ల ఉలవలు పంపిణీ చేసినట్లు ఏఓ సురేంద్రనాయక్ తెలిపారు. బుధవారం నుంచి మండల రైతులకు లేపాక్షి వ్యవసాయ కార్యాలయంలోనే పంపిణీ చేస్తామన్నారు.

ప్రధానోపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్

లేపాక్షి : రాష్ట్ర స్థాయి అధికారులు రాజధాని అమరావతి నుంచి ఎంపీపీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సోమవారం టెలీ కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రారంభించిన ఈ కాన్ఫిరెన్స్‌లో ఉన్నతాధికారులు మాట్లాడుతూ క్వార్టర్లీ ప్రశ్నాపత్రాల తయారీ, సులభ బోధనపై వివరించినట్లు ఎంఈఓ నాగరాజునాయక్ తెలిపారు. మండల పరిధిలోని సగం పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారన్నారు. మిగిలిన వారు మంగళవారం జరిగే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు గ్యాస్ సరఫరా

లేపాక్షి : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే ఏజెన్సీలకు ప్రభుత్వం గ్యాస్ సదుపాయాన్ని కల్పించిందని విద్యాశాఖాధికారి నాగరాజునాయక్ తెలిపారు. మండలవ్యాప్తంగా 40మంది ఏజెన్సీలు గ్యాస్ సిలెండర్లను తీసుకెళ్లారని మిగిలినవారు మంగళవారం తీసుకెళ్లారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు మంగళవారం నుంచి గ్యాస్‌పైనే మధ్యాహ్న భోజనాన్ని వండాలని ఆదేశాలు అందినట్లు ఎంఈఓ తెలిపారు.

అంగన్‌వాడీ ప్రీ స్కూల్‌లో ఎల్లో బ్లూమ్ డే



గణపతి మాస్కులు, పసుపుపచ్చ వస్త్రాలు ధరించిన విద్యార్థులతో సీడీపీఓ, సిబ్బంది

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలోని మోడల్‌కాలనీలో గల అంగన్‌వాడీ ప్రీ స్కూల్‌లో సోమవారం సీడీపీఓ నాగమల్లీశ్వరి అధ్యక్షతన ఎల్లో బ్లూమ్‌డే, ప్రీ వినాయక ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వినాయక చవితిని పురస్కరించుకుని చిన్నారులు వినాయక ప్రతిమలు ఏర్పాటు చేశారు. అలాగే సీడీపీఓతో పాటుఉ ఏసీడీపీఓ శ్రీలత, సూపర్‌వైజర్ దస్తగిరమ్మ కార్య కర్తలు భారతి, అంజలి, శైలజలు, చిన్నారులతో కలిసి పసుపుపచ్చ కలర్ వస్త్రాలు ధరించి ఎల్లో బ్లూమ్ కార్యక్రమం ఘనంగా జరుపుకొన్నారు.

రుణమేళా ఇంటర్వ్యూలు

చిలమత్తూరు : వివిధ కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దేమకేతేపలిలోని ఎస్‌బీఐ, చిలమత్తూరు సిండికేట్‌బ్యాంక్, ఎస్‌బీఐ పరిధిలోని అభ్యర్థులు పాల్గొన్నారు. మొత్తం 763మందికి గాను 259మంది హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివానందనా యక్, బ్యాంక్ మేనేజర్లు శ్రీనాథ్, దీక్షిత్, సునీల్, ఎంపీపీ నౌజియా, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేపు రుణమేళా : ఎంపీడీఓ

హిందూపురం రూరల్ : మండల పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా సబ్సిడీ రుణాల మంజూరుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాల యంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఎంపీడీఓ శ్రీలక్ష్మి కోరారు. 2017-18సంవత్సరానికిగాను కిరికెర, చౌళూరులోని ఎస్‌బీఎం, ఆంధ్రాబ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్, ఎస్‌బీఐ, ఏడీబీ, యూనియన్ బ్యాంక్‌ల పరిధిలో గల అభ్యర్థులు హాజరు కావాలని కోరారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

హిందూపురంలో 24న...

హిందూపురం టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో 2017-18సంవత్సరానికిగాను వివిధ కార్పొరేషన్లకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 24న మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ కమిషనర్ రమేష్ తెలిపారు. అ లాగే 2016-17లో దరఖాస్తు చేసుకుని రుణాలు పొందని అభ్యర్థులు బుధవారం సాయంత్రం 5గంటలలోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రే షన్ చేసు కున్న ప్రతులను మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

గ్రామాల్లో మలేరియా నివారణ చర్యలు

నంబులపూలకుంట : మండలంలోని కదిరి సబ్‌యూనిట్ ఆధ్వర్యంలో సారగుండ్లపల్లి, కొత్తమిద్దె, శీలంవారిపల్లి, యాదలవాండ్లపల్లి, సిద్దావాండ్లపల్లి గ్రామాల్లో సోమవారం మలేరియా నివారణ చర్యలు చేపట్టారు. వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో... 120 మంది వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 12 మందికి జ్వరాలు ఉన్నట్లు తెలిపారు. గ్రామాల్లో మలాథియాన్ స్ప్రే చేశారు. దోమల నివారణ, పరిశుభ్రతపై వివరించాన్నారు. సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు, విస్తరణాధికారి దేవదానం, లక్ష్మేనాయక్, సూపర్‌వైజర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

అందని 'ఉపాధి' కూలి

- రెండు నెలలుగా ఆగిన చెల్లింపులు
- 10మండలాల్లో రూ. 12కోట్ల బకాయిలు
- పల్లెల్లో పండుగ వాతావరణం దూరం
- జోరందుకున్న వలసలు



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

కదిరి : స్థానికంగా ఉపాధి కల్పించి వలసలు నివారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పనులు చేసిన కూలీలకు రెండు నెలలుగా కూలి చెల్లింపులు ఆగిపోయాయి. కుల, మతాలకు అతీతంగా అత్యంత కోలాహలంగా జరుపుకొనే వినాయక చవితి పండుగకు మరో నాలుగురోజులు మాత్రమే గడువు ఉంది. పండుగ లోగా అయినా వేతనాలు చెల్లించాలని కూలీలు మొరపెట్టుకుంటున్నారు. కదిరి డివిజన్ పరిధిలోని కదిరి, ఓడీచెరువు క్లస్టర్ల పరిధిలోని కూలీలకు రెండు నెలలకు సంబంధించి రూ.12కోట్లకు పైగా కూలి బిల్లులు పేరుకు పోయాయి. కదిరి క్లస్టర్ పరిధిలోకి కదిరి, గాండ్లపెంట, ఎన్‌పీకుంట, ముదగుబ్బ, తలుపుల మండలాలు వస్తాయి. ఈ క్లస్టర్ పరిధిలో కూలీలకు రూ. 6,57,61,512 కూలి బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఇందులో కదిరి మండలంలో రూ.1.23కోట్లు, గాండ్లపెంట లో రూ.1.02కోట్లు, ముదిగుబ్బలో రూ. 1.96కోట్లు, ఎన్‌పీకుంటలో రూ. 1.10 కోట్లు, తలుపుల మండలంలో రూ.1.25కోట్లు చెల్లించాలి. ఇక ఓడీచెరువు క్లస్టర్ పరిధిలో ఓడీచెరువు, అమడగూరు, నల్లమాడ, తనకల్లు, నల్లచెరువు మండలాలు ఉన్నాయి. ఈ ఐదు మండలాల్లో 53, 673మంది కూలీలకు గాను మొత్తంగా రూ. 5,29,89,046 కూలి బకాయిలు పేరుకుపోయాయి. మండలాల వారీగా చూస్తే... ఓడీచెరువు మండలంలో రూ.1.43కోట్లు, అమడగూరులో రూ.85.93లక్షలు, నల్లమాడలో రూ.1.17కోట్లు, నల్లచెరువులో రూ. 89.14 లక్షలు, తనకల్లు మండలంలో రూ.94.87 లక్షలు బకాయిలు ఉన్నాయి. ఇవి కాకుండా చాలామంది కూలీల బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ కాకపోవడంతో వారి కూలి సొమ్ము చెల్లించకుండా నిలిపివేశారు. ఒక్క ఓడీచెరువు క్లస్టర్‌లోనే ఈ కారణంపై 7321 మంది కూలీలకు రూ. 70.92లక్షల చెల్లించలేదు. ఉపాధి హామీ చట్టం ప్రకారం స్థానికంగా పనులు కల్పించడంతో పాటు పని చేసిన వెంటనే వేతనాలు చెల్లించాలి. అయితే సాంకేతిక కారణాల వల్లే వేతనాలు మం జూరు కావడం లేదని అధికారులు చెబుతున్నారు. అయితే కష్టపడితేగానీ పూట గడవని కూలీలకు ఈ సమాధానం సంతృప్తినివ్వడం లేదు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం తోనే ఉపాధి కూలి చెల్లింపు ఆగిపోయిందని, వేతనాల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం వరుణుడి కరుణలేక కదిరి ప్రాంతంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో గ్రామీణ ప్రాంత కూలీలను ఆదుకుంటున్న ఉపా ధిహామీ పథకం కింద కూలి సొమ్ము అందకపోవడంతో తిరిగి వలసలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే కదిరి, తనకల్లు, ఓడీచెరువు, అమడగూరు, నల్లచెరువు మండలాల్లో గ్రామాలకు గ్రామాలే బెంగళూరు, కేరళ ప్రాంతాలకు వలసలు వెళ్లాయి. ముఖ్యంగా నగరాల్లో ప్రతి రోజు లేదా వారానికి ఠంఛనుగా కూలి చెల్లిస్తుండటంతో గ్రామీణ కూలీలు వలసలపైనే మొగ్గు చూపుతున్నారు.

మూడు రోజుల్లో ఖాతాలకు జమ చేస్తాం

రాష్ట్రవ్యాప్తంగా వేతనాల చెల్లింపు ఆగిపోయింది. దీనిపై ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. మరో రెండు, మూడురోజుల్లోగా కూలీల బ్యాంకు ఖాతాలకు కూలి బకాయిలను జమ చేస్తాం. పండుగలోగా వేతనాల బకాయిలన్నీ చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

-మధుబాబు, ఏపీడీ, డ్వామా

బెంగళూరే నయం



ఇక్కడి కంటే బెంగళూరే నయం. అక్కడ పనిచేసిన వెంటనే లేదా వారానికి ఖచ్చితంగా కూలి ఇచ్చేస్తారు. ఇక్కడ రెండు నెలలైనా చేసిన పనికి డబ్బు ఇవ్వలేదు. ఇలా నెలల తరబడి కూలీ ఇవ్వకపోతే మా కుటుంబాలను ఎలా పోషించుకునేది? అందుకే వలస వెళ్తున్నాం.

- రామక్రిష్ణమ్మ, కూలీ, పెద్దగుట్లపల్లి

కూలి డబ్బుల కోసం తిరుగుతున్నాం



రెండు నెలలుగా కూలి ఇవ్వలేదు. డబ్బు అడిగితే రేపు, మాపు అని చెబుతున్నారే కానీ ఇవ్వలేదు. రోజూ పనులు చేసుకుని ఇంటికి రావడం మళ్లీ ఆఫీసుకు వెళ్ళి కూలి డబ్బుల కోసం విచారించడం. ఇదే పనిగా మారింది.

- ఉత్తప్ప, సున్నంపల్లి

పండుగ ఎలా చేసుకోవాలో..?



కూలి డబ్బు అందుకుని రెన్నెళ్లు అయింది. మరో నాలుగు రోజుల్లో వినాయక చవితి పండుగ వస్తోంది. ఊర్లో అందరి పరిస్థితి మాలాగే ఉంది. పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆశపడుతున్నా డబ్బుల్లేక సరదాలకు దూరంగా ఉండాలేమో..?

- లక్ష్మీనరసమ్మ, పెద్దగుట్లపల్లి

లోకల్ గైడ్

localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.20, టమోటా 40, బెండ 30, బీరకాయ 22, కాకరకాయ 45, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 30, ఉర్లగడ్డ 22, కోసుగడ్డ 30, మునగ 50, కాప్సికమ్ 60, ఉల్లిపాయలు 30

కదిరి సినిమాలు

సంగం - లై, **రాధిక** - నేనే రాజు నేనే మంత్రి
,వేమల - ఆనందో బ్రహ్మ , **మౌనిక -** జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా మంగళవారం నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

'మీకోసం'లో పలు అర్జీలు

కదిరిటౌన్ : కదిరిలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో రైతులు, ప్రజలు సమస్యల పై అర్జీలు తహసీల్దార్ పీవీ రమణకు అందజేశారు. పట్నం పంచాయతీ వీరేపల్లి పేట, మాచిరెడ్డిపల్లిల్లో పంట పెట్టని వారికి ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు అయిందని పంటలు సాగు చేసి నష్టపోయిన తమకు మంజూరు కాలేదని గ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డి, ఈశ్వరప్ప, రమణ తహసీల్దార్‌కు అర్జీలు ఇచ్చుకున్నారు. అదే విధంగా పట్టణంలో నిజాంవలి కాలనీకి చెందిన రియాజ్ తన కుమార్తె రిజ్వాన వివాహానికి దుల్హన్ పథకం కింద ధరఖాస్తు చేసుకున్నారు. వారికి రావాల్సిన పథకాలు అందించాలని వినతి పత్రం అందజేశారు. కాళసముద్రం సత్యసాయి తాగునీరు సరఫరా చేస్తే కార్మికులకు రూ. 11 వేలు వేతనం రావాల్సి ఉండగా.. కాంట్రాక్టర్లు రూ. 9,500 మాత్రమే ఇస్తున్నారని, వెంటనే న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ షాజహాన్, ఏపీఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు న్యాయం చేయకపోతే ఉద్యమిస్తాం

- మీకోసంలో తహసీల్దార్‌కు ప్రజా సంఘాల వినతి

తనకల్లు : మండలంలోని కోటపల్లి సమీపంలోని సర్వే నెంబర్ 333 లో 250 ఎకరాల భూమిని ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇప్పటికే స్వాధీనం చేసుకుంది. ఇందులో కేవలం 50 మంది లబ్ధిదారులను మాత్రమే గుర్తించి నష్టపరిహారం ఇవ్వడానికి రెవెన్యూశాఖ సన్నాహాలు చేస్తోంది. భూమిని సాగుచేసుకుంటూ పట్టాలు పొందని అనేక మంది రైతులు ఈ కారణంగా నష్టపోతున్నారు. అందువల్ల ఇందులో సాగులో ఉన్న గిరిజనులు అందరికి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నాయకులు ప్రసాద్‌నాయక్ , రైతు సంఘం నాయకులు రమణ, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పారేసు తదితరులు సోమవారం ఫిర్యాదుల దినోత్సవంలో తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. గిరిజనులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తామని తెలిపారు. దీనిపై తహసీల్దార్ లక్ష్మేనాయక్ మాట్లాడుతూ... విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి న్యాయం చేస్తామని హామీనిచ్చారు.

రియల్టర్ల నుంచి కాపాడండి

తనకల్లు : రియల్టర్ల కబంధ హస్తాల నుంచి కాపాడాలని మండల కేంద్రమైన తనకల్లుకు చెందిన అనితారాణి, విజయభాస్కర్ తహసీల్దార్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. మండలంలోని ఉలవలవాండ్లపల్లి వద్ద సర్వే నెం.2 లో తమకు హక్కు కలిగిన 42.30 ఎకరాల భూమిలో 38 ఎకరాల భూమిని విక్రయించామని, మిగిలిన భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని విన్నవించారు. అంతే కాక తమకున్న మిగిలిన భూములోకి వెళ్లడానికి వీలులేకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ భూమిని రక్షించి తమకు న్యాయం చేయాలని కోరారు.

'వాసవీ భజన మందిరం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి'

తలుపుల : హిందూపురంలో వాసవీ మాత భజన మందిరం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం మీకోసంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ శివయ్యకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జీ ఉమాపతి, ఉపాధ్యక్షుడు వెంకటరమణయ్య, కోశాధికారి వెంకటరమణయ్యశెట్టి, సభ్యులు వెంకటసుబ్బయ్య, కుబేర, కిట్టూ, వెంకటేశులు, రవి, భక్తకుమార్, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సమస్య పరిష్కరించిన అధికారులు

తనకల్లు : మండలంలోని రామప్పకుంటతండాకు ఇటీవల గ్రామస్థులు రిటైర్డ్ ప్రొఫెసర్ రెడ్డెప్ప ఆధ్వర్యంలో శ్రమదానంతో రోడ్డును ఏర్పాటు చేసుకున్నారు. ఈ రోడ్డు తన పొలంలో ఉందని, తనకు పట్టా ఉందని దేవలంతండాకు చెందిన మరో రైతు అడ్డుచెప్పాడు. ఈ విషయం రామప్పకుంటతండా వాసులు సోమవారం మీకోసంలో తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ విషయంపై స్పందించిన తహసీల్దార్ లక్ష్మేనాయక్, ఈఓఆర్‌డీ ఆదినారాయణ, ఆర్‌ఐ మహబూబ్ బాష ఆ గ్రామానికి వెళ్లి రోడ్డును పరిశీలించారు. రోడ్డుకు అడ్డు చెప్పిన వారితో సంప్రదించి సమస్యను అక్కడికక్కడే పరిష్కారం చేశారు. దీంతో రామప్పకుంటతాండా వాసులు తహసీల్దార్ లక్ష్మేనాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఈఓఆర్‌డీ,.ఆర్‌ఐ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

తలుపుల : ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం స్కూల్‌కాంప్లెక్స్ కేంద్రాల్లో ఒక్క రోజు శిక్షణ కింద టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో తెలుగు, సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల పై బోధనాంశాలను టీవీల ద్వారా అవగాహన కల్పించారు. మండలంలోని తొమ్మిది స్కూల్ కాంప్లెక్స్‌లలో ఉపాధ్యాయులకు బోధనాంశాల పైన అవగాహన కల్పించారు. తలుపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టెలీకాన్ఫరెన్స్‌ను హెచ్‌ఎం బీ సురేష్‌బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు లీలాకుమార్, రవీంద్రనాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు సోమవారం టెలీకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. తెలుగు, సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల బోధనపై టీవీల ద్వారా అవగాహన కల్పించారు. మండలంలోని ప్రాథమిక స్కూల్ కాంప్లెక్స్‌లలో అవగాహన కల్పించారు. నల్లచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ తిరుపాల్‌నాయక్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

కదిరిరూరల్ : మండలంలోని యర్రదొడ్డి సమీపంలో ఉన్న హరీష్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ విద్యార్థులకు సోమవారం వక్తృత్వపోటీలు నిర్వహించారు. సిస్టర్ నివేదిత 150 వ జయంతిని పురస్కరించుకుని రామక్రిష్ణ మఠం సహకారంతో ఈ పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ కిరణ్ తెలిపారు. పోటీలలో విజేతలైన 12 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న మహిళలు

గాండ్లపెంట : మండలంలోని వద్దిరెడ్డిపల్లిలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆ గ్రామ మహిళలు సోమవారం ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కదిరి - రాయచోటి రహదారి పై బైఠాయించారు. తమ గ్రామంలో ఆర్నెల్లుగా తాగునీటి సమస్య తలెత్తినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక చవితికి అయినా గ్రామానికి ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయాలని గ్రామస్తులు, మహిళలు ఈఓఆర్డీ ఆనందయ్యను కోరారు. దీనిపై స్పందించిన ఈఓఆర్డీ నీటిని సరఫరా చేయాలని సర్పంచు కాకర్ల రవీంద్రారెడ్డిని ఆదేశించారు. మహిళలు రాస్తారోకో విరమిం చారు. మహిళలు తులసమ్మ, రమణమ్మ, ఆంజనేయులు, క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోతులవాండ్లపల్లిలో వైద్యశిబిరం

గాండ్లపెంట : మండలంలోని తాళ్ళకాలువ ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని పోతులవాండ్లపల్లిలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మాలతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 35 మంది రక్తనమూనాలు సేకరించి, ఎనిమిది మందికి మందులు అందజేశారు. దోమల నివారణ చర్యలు చేపట్టారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చేపట్టే చర్యలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ చిట్టిబాబు, ఆరోగ్య కార్యకర్తలు ఈశ్వర్‌రెడ్డి, దేశేనాయక్, సునీత, ఆశా వర్కర్ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి : డీఎస్పీ


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటరమణ

కదిరిటౌన్ : వినాయక చవితి పండుగను అందరం కలసి ప్రశాంతంగా జరుపుకుందామని డీఎస్పీ వెంకటరమణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్ ఎస్‌రోడ్డులో ఆ ఏరియా వార్డులోని ప్రజలకు పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని అవగాహన కల్పించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడానికి పోలీసుస్టేషన్‌లో అనుమతి పొందాలన్నారు. పోలీసుస్టేషన్‌లో అనుమతులు పొందక పోతే ఆ విగ్రహాలను నిమజ్జనానికి అనుమతించమన్నారు. విగ్రహాల వద్ద రాత్రి పది గంటల తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు లౌడ్ స్పీకర్లు, డాన్స్ ప్రోగ్రామ్‌లు నిర్వహించకూడదన్నారు. నిమజ్జనం రోజు త్వరగా చెప్పిన సమయానికి వినాయక విగ్రహాలు చేరుకోవాలన్నారు. నిమజ్జనం రోజు మద్యం తాగి రాకూడదన్నారు. వినాయక విగ్రహాలు మసీదుల వద్ద, చర్చీల వద్ద నిలుపకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు, ఎస్‌ఐలు మధుసూదన్‌రెడ్డి, గోపాలుడు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : మండలంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వినాయక విగ్రహాలను అనుమతులు లేనిదే ఏర్పాటు చేయరాదని ఎస్‌ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ముందస్తుగా దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులు ఇస్తామన్నారు. పోలీసుల నిబంధనలు పాటించాలన్నారు. నిమజ్జన తేదీలను తెలియజేయాలన్నారు.

నంబులపూలకుంట : మండలంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని వినాయక విగ్రహాలను పోలీసుల అనుమతులు లేనిదే ఏర్పాటు చేయరాదని ఎస్‌ఐ రమేష్‌బాబు పేర్కొన్నారు. ముందస్తుగా ధరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులు ఇస్తామన్నారు. అలాగే మూడు రోజుల్లో నిమజ్జనానికి తరలించాలన్నారు. లేని పక్షంలో కమి టీ సభ్యులు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ ఉత్స వాలో పాటల కచేరీ, డిజిటల్ శబ్ధాలు, రికార్డింగ్ డాన్స్‌లు చేయరాదన్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి సంఘటన లు జరుగకుండా కమిటీ సభ్యులు జాగ్రత్త వహించాలన్నారు.

దళితులకు ఆలయం... శ్మశానానికి స్థలాలు కేటాయించాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నంబులపూలకుంట : మండలంలోని ఎర్రవంకలవారిపల్లి హరిజనవాడ వాసులకు ఆలయానికి, శ్మశానానికి స్థలాలను కేటాయించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. గతంలో హరిజనవాడ సమీపంలో చిన్న గుడి ఏర్పాటు చేసుకుని అక్కడ పూజలు చేసుకునేవారమని దానిని తొలగించారన్నారు. దీనిపై ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోలేదన్నారు. సమస్య పరిష్కరించి గతంలో ఆల యం ఉన్న ప్రాంతంలోనే ఆలయ నిర్మాణానికి స్థలం మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలన్నారు. పరిష్కారం అయ్యేంత వరకు కార్యాలయం ఎదుటనే బైఠాయిస్తామన్నారు. సర్వే నెం.543 స్థలం కబ్జాకు గురైందని ఆరోపించారు. వీరికి మద్దతుగా సీపీఎం నాయకులు బడాసుబ్బిరెడ్డి, నాగిరెడ్డిలతో పాటు గ్రామస్థులు అనీల్‌కుమార్, రామాంజులు, నాగరాజు, రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ నాగరాజును ఆంధ్రజ్యోతి వివరణ కోరగా కాలనీ వాసులు ఎటువంటి ఫిర్యాదులు ఇవ్వలేదన్నారు. గతంలో ఈ విషయంపై గ్రామంలో విజిలెన్స్ కమిటీ ద్వారా విచారణ చేపట్టామన్నా. తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ యోగానందరెడ్డి, సర్పంచు ఆదిరెడ్డి, కార్యదర్శి ఉమారాణి, ఎస్‌ఐ రమేష్‌బాబు ల ఆధ్వర్యంలో గ్రామంలో విచారణ జరిగిందన్నారు. ఈ విచారణలో ఎటువంటి కుల వివక్షకు చోటు చేసుకోలేదన్నారు. గ్రామంలో ఆలయం, శ్మశానానికి స్థలాలను పరిశీలిస్తున్నామన్నారు.

ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ ప్రారంభం


తనకల్లులో విత్తన పంపిణీ ప్రారంభిస్తున్న వ్యవసాయాధికారులు

తనకల్లు : మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి జోత్స్నాదేవి , ఏఈఓ వెంకటేష్ ప్రారంభించారు. సోమవారం మండలంలోని కొర్తికోట, మద్దినాయుని పాలెం రైతులకు పంపిణీ చేశారు. 22న ముండ్లవారిపల్లి, దండువారిపల్లి, వెంకట్రాయునిపల్లి గ్రామాల కు , 23 న కోటపల్లి, బాలసముద్రం, 24 న మల్లిరెడ్డిపల్లి, గుర్రంబైలు, 26 న టీ సదుం, అగ్రహారం, 28 న చీకటిమానిపల్లి, బొంతలపల్లి, 29 న ఈతోడు, సీఆర్ పల్లి, ఉలవలవాండ్లపల్లి, 30 న తవళం, 31 న కొక్కంటి, సెప్టెంబర్ 1 వ తేదిన తనకల్లు, దిగువమండ్లిపల్లి గ్రామాలకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓలు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో నేటి నుంచి...

నల్లచెరువు : మండలంలోని రైతులకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నుంచి సబ్సిడీతో చిరుధాన్యాలను పంపిణీ చేస్తున్నట్లు ఏఓ లక్ష్మీప్రియ పేర్కొన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదు చేయించుకోని పంటలు పెట్టని రైతులు, బీడు కల్గిన రైతులకు మాత్రమే, పెసలు, ఉలవలు, అలచందలు, బయోమెట్రిక్ పద్ధతి ద్వారా ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. మంగళవారం ఎస్ మొలకలపల్లి, పంతులచెరువు, తవళంమర్రి, 23న అల్లుగుండు, మద్దిమడుగు, 24న కే పూలకుంట, 26 న ఉబిచెర్ల, 28న జోగన్నపేట, పీ కొత్తపల్లి, 29 న నల్లచెరువు, 30న తలమర్లవాండ్లపల్లి, సెప్టెంబర్ 1 న ఓరువాయి గ్రామాల రైతులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు తీసుకురావాలన్నారు.

అండర్ -19 రాష్ట్ర ప్రాబబుల్స్‌కు ఎంపికైన కదిరి క్రీడాకారులు


ఎంపికైన క్రీడా కారులు

కదిరిఅర్బన్ : ఆంధ్రా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలలో సోమవారం నుంచి జరుగుతున్న పాపులర్ ట్రోఫీ అండర్ -19 క్వార్డ రంగులర్ టోర్నమెంట్‌లో ఆంధ్రరాష్ట్ర ప్రాబబుల్స్‌కు కదిరి క్రీడా కారులు సంపత్‌కుమార్, సాంబశివ, ప్రవీన్‌కుమార్‌రెడ్డి ఎంపికైనట్లు కోచ్ నజీర్ అహమ్మద్ తెలిపారు. ఇటీవల ముగిసిన అండర్ - 19 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో ప్రతిభ చూపి ఎంపికయ్యారన్నారు. ప్రస్తుతం సాంబశివ మంగళగిరిలోని ఆంధ్రాక్రికెట్ అకాడమిలోనూ ,ప్రవీన్ అనంతపురం ఆర్డీటీ అకాడమీలో శిక్షణ పొందుతుండగా , సంపత్ కదిరి క్రికెట్ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందుతున్నారన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి టెన్నీకాయిట్ క్రీడలు


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

కదిరిఅర్బన్ : స్థానిక బ్లూమూన్ ఇంటర్నే షనల్ పాఠశాల క్రీడా మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి టెన్నీకాయిట్ క్రీడలు సోమవారంతో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ శివ శంకర్ హాజరై జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడా కారులను అభినందించారు. జాతీయ స్థాయిలో ఎంపికైన వారికి క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనపరచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. బాలికల విభాగంలో డీ సుమతి (చిత్తూరు), జీ హేమ మాదురి (పశ్చిమగోదావరి), ఆర్ మౌనిక (విజయనగరం), గంగోత్రి (అనంతపురం), జీ శ్రావణి (విజయనగరం), ఎస్ నాగలక్ష్మి (విశాఖపట్నం), డీ ఝాన్సీ (శ్రీకాకుళం), ఎం సునంద (క్రిష్ణా) జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో ఎస్ యశ్వంత్‌కుమార్ (విజయనగరం), ఆర్ సందీప్‌కుమార్ (విజయనగరం), ఆర్ రవికు మార్ (క్రిష్ణా), వికాస్ పత్రో (శ్రీకాకుళం), ఎల్ త్రిమూర్తులు (తూర్పు గోదావరి), ఎస్ అజంతుల్లా (క్రిష్ణా) , టీ లోకేష్ (నెల్లూరు), ఆర్ రాజు (తూర్పు గోదావరి) జాతీయ క్రీడలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర టెన్నీకాయిట్ సెక్రటరీ ముస్తఫా అలీఖాన్, బ్లూమూన్ పాఠశాల ఇన్‌చార్జ్ రమణ, హెచ్‌ఎం సురేంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ప్యారీసల్మా, పీఈటీలు రామాంజుల రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పరపతి ఉన్న వారికేనా మినీకిట్లు..?

నల్లచెరువు : మండలంలో ఎవరు ప్రశ్నిస్తారో.. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎవరు సహకరిస్తారో.. అధికారులు పసికట్టారు. వారి జాబితాను గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసుకున్నారు. మూడో కంటికి తెలియకుండానే రాత్రికి , రాత్రే మినీకిట్లు అంటూ వారి ఇంటికి సిబ్బంది, దళారులు చేరవేసే పరిస్థితి నల్లచెరువు వ్యవసాయ కార్యాలయంలో చోటుచేసుకుంది. ప్రతి ఏడాది ప్రభుత్వం కోట్లాది రూపాయలు వ్యయం చేసి సబ్సిడి రూపంలో రైతులకు సాగు చేసుకోవడానికి వేరుశనగ విత్తన పంపిణీ చేస్తోంది. అప్పట్లో సేకరించిన ఈ విత్తన కాయలను గ్రామంలో ఆదర్శ రైతులను గుర్తించి వారికి ఉచితంగా వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేస్తారు. అయితే మండలంలో ఏ ఒక్క రైతును గుర్తించని ఆదర్శ రైతులు జాబితాలకే తయారుచేశారు. ఆ జాబితా తీరా చూస్తే పరపతి ఉన్న వారే కనిపిస్తున్నారు. వీరిలో నాయకులు, గ్రామంలో పలుకుబడి ఉన్న వారు, దళారులు, వ్యాపారులకు పంపిణీ చేసినట్లు సమాచారం. అనర్హులకు ఇళ్లలో మినీకిట్‌లు చేరాయని చర్చ దుమారం లేపుతోంది. ఈ విషయంపై వ్యవసాయ అధికారి లక్ష్మీప్రియను ఆంధ్రజ్యోతి వివరణ కోరుతూ... మండలానికి ఎన్ని మినీకిట్లు మంజూరు అయ్యాయని ప్రశ్నించగా... సమస్యగా ఉందంటూ మాట దాటివేశారు. ప్రశ్నకు సమాధానం లేక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం


ప్రిన్సిపాల్ అర్జున్ నాయక్‌ను సన్మానిస్తున్న ఎస్సీ, ఎస్టీ, ఐక్యవేదిక నాయకులు

కదిరిటౌన్ : కదిరి పట్టణంలో అడపాలవీధిలో ఉన్న గిరిజన బాలికల పాఠశవాల ప్రిన్సిపాల్ అర్జున్‌నాయక్‌కు రాష్ట్ర ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు రావడం పట్ల సోమవారం ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 9 న విశాఖపట్నం జిల్లా , అరకులో ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గిరిజన సంక్షేమశాఖ కమీషనర్ పద్మ చేతుల మీదుగా అవార్డును పొందారన్నారు. సోమవారం గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు శ్రీనివాసులనాయక్ ఆధ్వర్యంలో ఆయనకు దుశ్శాలువలు, పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ యశోదమ్మ, సిబ్బంది , ఐక్యవేదిక నాయకులు సేవేనాయక్, విజయ్‌నాయక్, రమానాయక్, శ్రీనివాసులనాయక్, నారాయణస్వామి నాయక్, సురేంద్రనాయక్, పక్కీర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి పై దాడి

కదిరిటౌన్ : మున్సిపాల్టీలోని పార్థసారథి కాలనీకి చెందిన అబ్దుల్ అనే వ్యక్తిపై సోమవారం అతడి అన్న హైదర్‌వలి, కొడుకు ముస్తఫా దాడి చేసి గాయపరిచారు. బాధితుడు తెలిపిన మేరకు... అబ్దుల్ ఖాతాలో ఇన్‌పుట్ సబ్సిడీ జమ కావడంతో, డబ్బులు ఇవ్వాలని అన్న హైదర్‌వలి డిమాండ్ చేశాడు. దీనిపై ఒకరికొకరు వాగ్వాదం చేసుకుని అబ్దులపై హైదర్‌వలి, కొడుకు ముస్తఫా దాడి చేసి గాయపరిచారు. అబ్దుల్లాను కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

ఆటో బోల్తా - డ్రైవర్‌కు గాయాలు

కదిరిటౌన్ : పట్టణంలోని నిజాంవలి కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ రియాజ్ ఆటోలో కదిరి నుంచి గోరంట్లకు వెళ్లి పనులు ముగించుకుని తిరిగి కదిరికి వస్తున్నాడు. వెలుగు కార్యాలయం సమీపంలో కుక్క అడ్డు రావడంతో తప్పించే ప్రయత్నంలో ఆటో బోల్తాపడింది. రియాజ్‌కు గాయాలయ్యాయి. అతడిని 108 వాహనంలో కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చవితి వేడుకలపై శాంతి కమిటీ సమావేశం

మడకశిర అర్బన్: వినాయక చవితి వేడుకలపై సోమవారం సర్కిల్ కార్యాలయంలో సీఐ శుభకుమార్, ఎస్‌ఐ కేఎం లింగన్నలు అన్నిశాఖల అధికారులు, యువ కులు, గ్రామ పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహిం చారు. చవితి వేడుకల నిర్వహణలో భాగంగా ఎలాంటి గొడవలు, ఘర్షణలకు తావులేకుండా శాంతి యుతంగా వేడుకలు జరుపుకో వాల ని సూచించారు. విగ్రహాల ఏర్పా టు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు నియమ, నిబంధనలపై తెలియజేశారు. వినాయక చవితి వేడుకలు సజావుగా జరిగేందుకు అందరూ సహకరించాలని కోరారు.

29న ఇంటర్వ్యూలు

అగళి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సబ్సిడీ రుణాల కోసం ఇంటర్వ్యూలు ఈ నెల 29న నిర్వహించ నున్నట్లు ఎంపీడీఓ సోనీబాయి, పర్యవే క్షకులు నరసింహమూర్తి తెలిపారు. రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులుచేసుకున్న ఎస్సీఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ అభ్యర్థులు తమ ఒరిజినల్ డాక్యుమెంట్లతో ఇంట ర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి

రొళ్ల: మండల కేంద్రమైన రొళ్లలో సోమ వారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. శ్రీకృష్ణుని చిత్రపటాన్ని వెండిపల్లకిలో ఉంచి ఊరేగించారు. ప్రజలు శ్రీకృష్ణుని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జూదరుల అరెస్ట్

రొళ్ల: మండలంలోని రొళ్లవ్రహట్టి సమీ పంలో జూదమాడుతున్న ఆరు మందిని అరెస్ట్‌చేసినట్లుఎస్ఐ నాగన్న సోమవారం తెలిపారు. వారి వద్ద నుంచిరూ.4200ల నగ దును స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు.

కన్నుల పండువగా శ్రావణమాస పూజలు


మల్లేశ్వరస్వామికి శాకాంబరి అలంకరణ

మడకశిర టౌన్: శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో పట్టణంలోని పలు దేవాలయాల్లో కన్నుల పండువగా పూజాకా ర్యక్రమాలు నిర్వహించారు. 90 సంవత్సరా లకోసారి సోమవతి అమావాస్యవస్తుందని ఇది ఎంతో పవిత్రమైనదని ఆలయ అర్చకు లు తెలిపారు. చంద్రమౌళేశ్వరస్వామి, కొం డపై వెలసిన రామలింగేశ్వరస్వామి, ఆరేపే టలో వెలసిన మల్లేశ్వరస్వా మి తదితర దేవాలయాల్లో రుద్రాభిషేకం, శాకాంబరి అ లంకరణ, పంచామృతాభిషే కం, విశేష పూ జలు, అర్చనలు ఘనంగా నిర్వహించారు. మిట్టబండ ఆంజనేయస్వా మి, అభయాంజ నేయస్వామి, వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. పట్టణం నుంచే కాక చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా అనేక మంది భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఐఎస్ఎల్‌లను వేగవంతం చేయండి

మడకశిర రూరల్: కేంద్రప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లు మంజూరుచేసింది. అడి గిన ప్రతి ఒక్కరికి మరుగుదొడ్డు మంజూరు చేయడం జరుగుతుందని ఉపాధిహామీ ఏపీఓ సంజీవరెడ్డి తెలిపారు. మండలంలో 16 పంచా యతీలలోని అన్ని గ్రామాలకు స్వచ్ఛభారత్ కింద ఐఎస్ఎల్‌లను మంజూ రుచేయడం జరుగుతుందన్నారు.

విలువలతో కూడిన విద్యనభ్యసించాలి

మడకశిర అర్బన్: విద్యార్థులు క్రమశిక్షణను అలవర చుకుని విలువలతో కూడిన విద్యనభ్యసించాలని ఎమ్మెల్సీ గుం డుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. సోమవారం సీఐ శుభకు మార్,ఎస్ఐ కేఎం లింగన్నల ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ఇంజ నీరింగ్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వం జూని యర్, ఒకేషనల్ కళాశాల, వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులచే ర్యాగింగ్, రోడ్డు ప్రమాదాల నిర్మూల నపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన ఎమ్మెల్సీ గుం డుమల తిప్పేస్వామి మాట్లా డుతూ ర్యాగింగ్ వంటి మహమ్మారికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. చదువుకున్న కళాశాలలకు, తల్లిదండ్రులకు, గురువులకు కీర్తిప్రతిష్టలు తీసుకురావాలన్నారు. కార్యక్ర మంలో జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, టీడీపీ పట్టణాధ్యక్షుడు మనోహర్, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

టైలర్ కాలనీకి విద్యుత్ సౌకర్యం

మడకశిర టౌన్: రూ.3.50 లక్షలతో 40 విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేసి సోమవారం పట్టణంలోని టైలర్ కాలనీకి ఎమ్మెల్యే ఈరన్నలతో కలిసి విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యుత్ కొరత లేకుండా 24 గంటల పాటు విద్యుత్‌ను అందించడమే కాకుండా వ్యవ సాయానికి 9 గంటలపాటు నిరంతరంగా అందిస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 90 కాల నీల్లో విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. కార్యక్రమంలో ఏడీ రవిప్రసాద్, ఏఈ చిన్నిక్రి ష్ణయ్య, మున్సిపల్ వైస్ పర్సన్ శరణ్యసుబ్బరాయుడు, మున్సి పల్ కమిషనర్ సంపం శ్రీనివాసులు, మండల కన్వీనర్ రా మాంజనేయులు, కౌన్సిలర్లు నాగిరెడ్డి, నాగరాజు,మాజీ సర్పం చు మాదవరాజు, ఓబులేసు, ఆయకట్టు సం ఘం అధ్యక్షుడు హనుమంతేగౌడ తదితరులు పాల్గొన్నారు

వైభవంగా నిడగల్ ఉత్సవాలు

పావగడ: వాల్మీకి జాగృతి వేదిక ఆధ్వర్యంలో ఉత్సవాలు చివరి శ్రావణసోమవారం నిడగల్ కొండలో వేలాది మంది భక్తుల నడుమ వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 గం టల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు సాంస్కృ తిక కార్యక్రమాల నడుమ యువకులు ఉత్సాహంతో రామతీర్థం వర కు ఊరేగింపుగా వెళ్లారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చే సిన ఎమ్మెల్యే తిమ్మరాయప్పమాట్లాడుతూ నిడ గల్ ప్రాంత భివృద్ధికి రూ.1.5 కోట్లు నిధులు ఖర్చుచే శామని, నిడగల్ ప్రాం తాన్ని పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దడమే జీవిత ఆశయమ న్నారు. అనంతరం జేడీఎస్ నాయకుడు తిమ్మారెడ్డి మాట్లాడు తూ పూర్వంనాటి రాజుల విగ్రహాలతో నిడగల్ కొండపై ప్రతి సంవత్సరం ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో వైభవంగా ఉం దని ఈ ప్రాంతం పర్యటక కేంద్రంగా మారితే దేవాదా యశాఖకు కూడామంచి ఆదాయం చేకూరుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాయకులు పోళే గార లోకేష్, లక్ష్మీనారాయణ, ఓంకార, మద్దూరప్ప, తిమ్మారెడ్డి, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.


నిడగల్ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిమ్మరాయప్ప

అధిక మొత్తంలో పరిహారం అందించాలి

మడకశిర రూరల్: కేంద్ర ప్రభుత్వం రైల్వేలైన్‌నిర్మాణం కోసం భూ సేకరణ వేగవంతం చేసింది. అందులో భాగంగా రైల్వేలైన్ కోసం భూములు కోల్పోయే రైతులకు అధిక మొత్తం లో పరిహారం అందించాలని హరేసముద్రం, బుళ్ల సముద్రం గ్రామాలకు చెందిన రైతులు రామచంద్రప్ప, లక్ష్మీనరసప్ప, అశ్వత్థామప్ప, రంగలక్ష్మమ్మలుసోమవారం ఆర్డీఓ రామ్మూర్తికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మున్సిపాల్టీ పరిధిలో ఎకరా రూ.60 నుంచి 80 లక్షల వరకు మార్కెట్ విలు వ ఉందని మా భూములు మున్సిపాల్టీకి ఆనుకుని ఉండడం వలన వాటికి కూడా కనీసం ఎకరాకు రూ.30 నుంచి 40 లక్షలు ఇవ్వాలని రైతు లందరూ ఆర్డీఓ దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రం అందజే శారు. ముఖ్యమంత్రి, కలెక్టర్‌కు కూడా వారు వినతి పత్రం పంపినట్లు తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో తట్టువ్యాధి దూరం



చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేస్తున్న దృశ్యం

అమరాపురం: ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం వలన పిల్లలకు తట్టువ్యాధి దూరమవుతుందని హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అశ్విని‌చంద్ పేర్కొన్నారు. సోమవారం మం డల పరిధిలోని పేలుబండ గ్రామంలో అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేశారు. ఈ వ్యాక్సిన్ ద్వారా రోగనిరోధకశక్తి పెరగడంతోపాటు వివిధ వ్యాధులు కూడా దూరమవుతాయన్నారు. సెప్టెంబర్ 8వ తేది వరకు చిన్నారులకు వ్యాక్సిన్‌లు వేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలు వ్యాక్సిన్‌లు వేయించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ సురేష్ బాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు రామక్క, కావ్య, ప్రాథమిక ఆరో గ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

బసవేశ్వర, శివాలయాల్లో అన్నసంతర్పణం

రొళ్ల: శ్రావణమాసం ముగింపు సందర్భంగా కొడగార్లగుట్ట కొండ పై వెలసిన బసవేశ్వర ఆలయంలోనూ, రొళ్ల శివాలయం లోనూ సోమవారం ఘనంగా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తిశ్రద్దలతో మహిళలు హారతులు మోశారు. బసవన్న, శివుడి విగ్రహాలను ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు.

ఆయా గ్రామాలలో జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

: వ్యవసాయశాఖ ఏడీ మల్లికార్జున



మడకశిర: వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనా లు ఉలవలు, మొక్కజొన్న విత్త నాలను పంపిణీ చేస్తు న్నామని వ్యవసాయశాఖ ఏడీ మల్లికా ర్జున తెలిపారు. సోమ వారం వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడు తూ ఖరీఫ్‌లో డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో 54వేల హెక్టార్లలో వేరుశనగ,ఇతర పంటలుసాగవాల్సిఉండగా వర్షాభావ పరిస్థితుల కారణంగా 34వేల హెక్టార్లలోనే సాగ య్యాయి. 20వేల హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు ప్రతిపాదనలు పంపామని, అందుకు అనుగు ణంగా ప్రత్యామ్నాయ విత్తనాలైన ఉలవలు, మొక్కజొన్న వి త్తనాలు సరపరా అయ్యాయన్నారు. ఉలవలు 100 క్వింటాళ్లు, మొక్కజొన్న 40 క్వింటాళ్లు పంపిణీకి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. సోమవారం మడకశిర మండల కేంద్రంలో ప్రత్యా మ్నాయ విత్తనాలు పంపిణీ చేశామని, మంగళవారం నుంచి అన్ని మండల కేంద్రాలలోనూ ప్రత్యామ్నాయ విత్తనాలు నిల్వ ఉంచి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. విత్తనాలు తీసుకునే రైతులు పట్టాదారుపాసుపుస్తకం, ఆధార్‌కార్డు, సెల్ ఫోన్‌తో పాటు హాజరై తీసుకువెళ్లాలన్నారు. గుడిబండ మండలానికి కూడా 100 క్వింటాళ్ల విత్తనాలు వచ్చినట్లుతెలిపారు. గత వా రం రోజుల్లో వర్షం కురవడంతో ప్రత్యా మ్నాయ విత్తనాల సాగుకు ఎంతో అనుకూలంగా ఉందన్నారు.

జోరుగా వినాయక విగ్రహాల కొనుగోలు

మడకశిర రూరల్: ఈనెల 25న జరిగే చవితి సందర్భం గావినాయక విగ్రహాలను ఏర్పాటుచేసేందుకు యువకులు వినాయక విగ్రహాలను జోరుగా కొనుగోలు చేస్తున్నారు. మం డలపరిధిలోని అగ్రంపల్లి గ్రామం వినాయక విగ్రహాల తయా రీకి ప్రసిద్ధి. వినాయక విగ్రహాల కోసం వివిధ ప్రాంతాల నుం చి వాహనాలతో వచ్చి విగ్రహాలు కొనుగోలుచేసి తీసుకువెళ్త న్నారు. గ్రామగ్రామాన ఈ నెల 25న వినాయక చవితి కావ డంతో గ్రామగ్రామాన యువకులు వినాయక మండపాలు సిద్ధం చేసి వినాయక విగ్రహాలు తీసుకువెళ్తున్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక పట్ల హర్షం

అమరాపురం: మండలంలోని హలుకూరు గ్రామ సమీపంలోని ఆదర్శ పాఠశాలలో పదోతరగతి విద్యనభ్యసిం చిన విద్యార్థులు శశికుమార్ 9.3, దివ్య 9.0 పాయింట్లు సాధిం చారు. విద్యార్థులు ట్రిపుల్ ఐటీకీ దరఖాస్తులు చేసుకోవడంతో ట్రిపుల్‌ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మంజునాథ్ తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నిర్మల, చంద్రప్ప, ప్రకాష్‌లు అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న అంగన్‌వాడీ కోఆర్డినేటర్

అమరాపురం: మండలంలోని కే.శివరం,పీ.శివరం, ఆలద పల్లి గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ కోఆర్డి నేటర్ శ్రీవాణి తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్ల లకు సక్రమం గా పౌష్టికాహారాలు అందిస్తున్నారా లేదా, విద్యా ర్థులకు ప్రభుత్వం సూచించిన ఎత్తు, బరువులను కొలుస్తు న్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాలపై ఆరాతీశారు. పౌష్టికాహారాలను సక్ర మంగా అందించాలని సూచించారు.

ఆంధ్రజ్యోతి
పెనుకొండ
మంగళవారం, 22, ఆగస్టు 2017
13
। పెనుకొండ । రొద్దం । సోమందేపల్లి । గోరంట్ల ।

వీధి దీపాల కోసం తహసీల్దార్‌కు వినతి

రొద్దం : స్థానిక ఎస్సీ కాలనీలో వీధిదీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ రామక్రిష్ణకు వినతిపత్రం సమర్పించారు. రాత్రివేళల్లో వీధిదీపాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీచుట్టూ కంప చెట్లు ఉండటంతో రోడ్లపై భయం భయంగా నడవాల్సి వస్తుందన్నారు. పలుమార్లు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని వాపోయారు. వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కమిటీ నాయకులు అనీల్‌కుమార్, ఎంవీ రమణ, బూతప్ప తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు సంరక్షిద్దాం



మొక్కలు నాటుతున్న నిమ్మల యువశేఖర్, శిరీష, నాయకులు

గోరంట్ల రూరల్ : మొక్కలు నాటి సంరక్షిద్దామని జడ్పీటీసీ ఇందిరమ్మ అన్నారు. సోమవారం మండలంలోని కరావుల పల్లి నుంచి తండాకు వెళ్లే రహదారిలో ఇరు వైపు లా మొక్కలు నాటే కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు ప్రారంభించారు. జడ్పీటీసీ ఇంది రమ్మ, మండల ఉపాధ్యక్షులు చింతా భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ లు, నిమ్మల యువశేఖర్, గంగాధర్, నిమ్మల శిరీష్, ఎన్‌జీఒ సుబ్బా రెడ్డిలు హాజరయ్యారు. కరావుల పల్లి నుంచి ఆంజనేయ స్వామి ఆలయం వరకు అవెన్యూ ప్లానిటేషన్ ద్వారా కిలోమీటరులో మొత్తం 400మొక్కలు నాటి ఐకేపీ ఆధ్వర్యంలో 2సంవత్సరాలపాటు సంరక్షణ చేపడతారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రభాకర్, వెంకటరావు, కదిరీష్‌నాయక్, నాగే నాయక్, వెలుగు సిబ్బంది శంకర్, వీఓ లీడర్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

గోరంట్ల రూరల్ : కొండాపురం పంచాయతీ రెడ్డిచెరువుకట్ట గ్రామంలోని ఉమాదేవి అనే వివాహిత విషద్రావకం సేవించి సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గ్రామంలోని కుమార్ భార్య ఉమాదేవి అస్వస్థతకు గురికాగా ఆమెను గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో డా.ప్రతాప్ ప్రథమ చికిత్సలు నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం 108లో హిందూపురం ఆసుపత్రికి తరలిం చాలని వైద్యులు సూచించారు. కుటుంబ కలహాల కారణంగానే ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిందని సమాచారం.

ప్రేమతత్వమే సాయితత్వం

అనంతపురం ప్రెస్‌క్లబ్ : ప్రేమ తత్వమే సాయితత్వమని, నిస్వార్థంతో ప్రజా సేవచేయడమే నిజమైన దైవసేవ అని పుట్టపర్తి సాయిబాబా ప్రేమతత్వాన్ని బోధించాడని సత్యసాయి సేవాసమితి నాయకులు కొనియాడారు. పుట్టపర్తి సాయి ప్రేమసందేశాన్ని ప్రపంచానికి తెలియజేసేందుకు సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఆగస్టు 14వ తేదీ నుంచి ఒరిస్సాలోని పూరీ నుంచి అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి వరకూ పుట్టపర్తి సాయి రథయాత్ర నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం జిల్లాలోని సప్తగిరి సర్కిల్‌కు రథయాత్ర చేరుకుంది. సాయిభక్తులు, సమితి సభ్యులు సాయి ప్రేమతత్వాన్ని ప్రజలకు తెలియజేస్తూ భక్తిపాటాలు ఆలపిస్తూ యాత్రను సాగిస్తున్నారు.

నిరుపయోగంగా వర్మీ కంపోస్ట్

- అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం - నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

పెనుకొండ రూరల్ : అధిక ఖర్చులు పెట్టి వ్యవసాయం సాగు చేసి రైతన్నలు నష్టపోతున్న తరుణంలో సొంత ఎరువును తయారు చేసు కుని కొంతవరకైనా పొలాలకు అందించుకుంటే వ్యవసాయంలో ఖర్చులు తగ్గుతాయని ప్రభుత్వం వర్మీకంపోస్ట్ నిర్మాణా నికి శ్రీకారం చుట్టింది.



నిరుపయోగంగా ఉన్న తొట్టెలు

రసాయనిక ఎరువులు మాని సేంద్రీయ ఎరువులపై దృష్టిసారించాలని రైతులకు ఉపాధిహామీ పథకంలో వర్మీకం పోస్ట్ యూనిట్లు మంజూరుచేసి వాటి నిర్మాణాన్ని చేపట్టారు. అయితే తొట్టెలు నిర్మించి వాటిలో రైతులు ఇప్పటికీ వానపాములు వేయకపోవడంతో నిరుప యోగంగా మారాయి. సేంద్రీయ ఎరువులు తయారు చేసుకోవడంపై రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. మండల వ్యాప్తంగా 11,154 జాబ్‌కార్డులు కలిగిన రైతులకు మం జూరై వాటిలో 30కిపైగా పూర్తయ్యాయి. మిగిలినవి నిర్మాణంలో ఉ న్నాయి. తొట్టెలు నిర్మించి ఎనిమిది నెలలైనా సేంద్రీయ ఎరువులు తయారీ జరగడం లేదు. ఒక్కో తొట్టికి రూ.20వేలు చొప్పున మంజూ రుచేశారు. కొంతమంది కాంట్రాక్టర్లు నాశిరకంగా నిర్మించి మంజూరు చేసుకున్నారు. అనువుగానిచోట నిర్మించడంతో వాటిలో ఊరికి దూరంగా నీరు, నీడ లేనిచోట నిర్మించినందుకే అవి నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించి వర్మీకంపోస్ట్ యూనిట్లు వాడు కలో తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

చిరుధాన్యం విత్తనాల పంపిణీ ప్రారంభం





రొద్దంలో విత్తనాల పంపిణీ ప్రారంభిస్తున్న జడ్పీటీసీ చిన్నప్పయ్య పెనుకొండలో విత్తనాలు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ నారాయణస్వామి

పెనుకొండ : వర్షాభావం కారణంగా వేరుశనగ సాగుచేయని రైతులు, సాగుచేసి నష్టపోయిన రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ నారాయణస్వామి పేర్కొన్నా రు. సోమవా రం స్థానిక వ్యవసాయ కార్యాలయం ఎదుట రైతులకు అవసరమైన అలసంద, ఉలవలను జడ్పీటీసీ చేతులమీదుగా పంపిణీ చేపట్టారు. ఏఓ సోమశేఖర్ మాట్లాడుతూ మండలానికి 400క్వింటాళ్ల ఉలవలు, 150క్వింటాళ్ల కందులు, 100క్విం టాళ్ల అలసంద, 50క్వింటాళ్ల పెసర, 50క్వింటాళ్ల జొన్నలు, 15క్వింటాళ్ల కొర్ర, సరఫరా అయిందన్నారు. కార్యక్రమంలో దేశం నాయకులు కేశవయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : స్థానిక వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చిరుధాన్యాల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం జడ్పీటీసీ చిన్నప్పయ్య ప్రారం భోత్సవం చేశారు. మంగళవారం నుంచి రెవెన్యూ గ్రామాలకు పంపిణీ నిర్వహించనున్నట్లు ఏఓ సుబాకర్ తెలిపారు. 22న కలిపి, పెద్దమం తూరు, దొడగట్ట, చెరుకూరు, సానిపల్లి, 23న చిన్నమంతూరు, రొద్దం, నల్లూరు, చోళేమర్రి, పెద్దిపల్లి, రొద్దకంపల్లి, 24న ఎం.కొత్తపల్లి, నారనా గేపల్లి, తాడంగిపల్లి, బూచర్ల, లోచర్ల 26న కోగిర, బొక్సంపల్లి, రెడ్డిపల్లి, జక్కలచెరువు, ఎల్‌జిబినగర్, గ్రామాలకు పంపిణీ నిర్వహి స్తామ న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నర్సింహులు, అక్కులప్ప, ఏఈఓ మోహన్, ఎంపీఈఓ జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : ప్రభుత్వం వందశాతం సబ్సిడీపై ఉలవ విత్తనాలు ఒక్కొక్కరికి 25కేజీల వంతున 75మందికి సోమవారం పంపిణీ చేశారు. మార్కెట్‌యార్డ్‌లో ఏఓ రాకేష్‌నాయక్ ఆధ్వర్యంలో బయోమెట్రిక్ పద్ధతి ద్వారా విత్తనాలను రైతులకు సరఫరాచేశారు. గోరంట్ల మం డలానికి 114క్వింటాళ్లు మాత్రమే సరఫరా అయినట్లు ఏఓ తెలిపారు. అలాగే 75శాతం సబ్సిడీపై నవధాన్యాలకిట్, 50 శాతం సబ్సిడీపై కందులు విక్రయిస్తున్నామన్నారు.

సోమందేపల్లి : మండలంలోని వివిధ గ్రా మాల్లోని రైతులకు మంగళవారం నుంచి ఉలవలు పంపిణీ చేయడం జరుగు తుందని ఏఓ ఎలిజబెత్ తెలిపారు. 22న గుడిపల్లి, నాగినాయనిచెరువు, 23న తుంగోడు, వెలిదడకల, 24న చ ల్లాపల్లి, మాగేచెరువు, 26న పంది పర్తి, బ్రాహ్మణపల్లి, 28న చాలకూరు, కేతగానిచెరువు, 29న సోమందేపల్లి, నడిపల్లి, 30న ఈదుల బళాపురం, జూలకుంట, 31న మండ్లి, బ్రహ్మసముద్రం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన

గోరంట్ల రూరల్ : స్థానిక ఎస్‌వీఎం డిగ్రీ కళాశాలలో ఆక్యుటచ్ థెరపి ఉచిత వైద్యశిబిరానికి సోమవారం అనూహ్యస్పందన లభించింది. బీపీ, షుగర్, కీళ్లనొప్పులు, నరాల బలహీనత, తదితర వ్యాధులకు సంబంధించి ఆక్యుటచ్ థెరపి ద్వారా నయం చేయవచ్చని ప్రొద్దు టూరుకు చెందిన డా.వెంకటరాముడు తెలిపారు. వైద్యశిబిరంలో మహిళలతోపాటు పాటు మొత్తం 120మంది వైద్య చికిత్సలు పొందారు. ఐటీసీ కంపెనీ మాజీ ఉద్యోగి అయిన వెంకటరాముడు చెన్నైలో ఆక్యుటచ్ థెరపిపై శిక్షణ పొందారు. 2015నుంచి ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తూ వచ్చారు. గోరంట్లలో ఎస్‌ఎస్‌వై శిక్షణ ఇస్తున్న శ్రీధర్ గురూజీ, తండ్రి మద్దిలేటి, ట్రాన్స్‌కో ఎస్‌ఈగా రిటైర్డ్ అయ్యారు. పదవీవిరమణ అనంతరం మద్దిలేటి డా.వెంకటరమణ ద్వారా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ఇందుకు అయ్యే ఖర్చులను తామే భరించు కుంటున్నారు. శ్రీధర్ గురూజీ కోరిక మేరకు గోరంట్లలో శిబిరాన్ని నిర్వహించారు. ఇకపై రెండు వారాలకో సారి సోమవారం గోరంట్లలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించ నున్నట్లు డాక్టర్ తెలిపారు. వైద్యశిబిరం ఏర్పాటుకు భవన వసతి కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భక్తవత్సలం తెలిపారు.



రోగికి టచ్ థెరఫి వైద్యం చేస్తున్న డా.వెంకటరాముడు

నేడు అవగాహన ర్యాలీ



మాట్లాడుతున్న శిల్పాకాళేశ్వర్

పెనుకొండ : పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను వాడాలని వీటిపై మంగళవారం విద్యార్థులు, పుర ప్రముఖులతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు షిర్డిసాయి గ్లోబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శిల్పాకాళేశ్వర్ తెలిపారు. సోమవారం ఆశ్రమ ప్రాంగణంలో మట్టి వినాయకుల వినియోగంపై వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు, కరస్పాండెంట్‌లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో డా.నీలిమారెడ్డి, ప్రిన్సిపాళ్లు శంకరయ్య, నాగలింగారెడ్డి, ఎంఈఓ ఆంజనేయులునాయక్, కరస్పాండెంట్‌లు శ్రీనివాసులు, ఇలియాజ్, లింగారెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటరమణతోపాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆశ్రమ నిర్వాహకులు చిట్టిబాబు, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ



టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

రొద్దం : స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో సోమవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ శ్రీరాములు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఎస్‌ఏ ద్వారా ఉపాధ్యాయులకు పార్శ్యాంశాల శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. బోధనా పద్ధతులు, తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులకు వీటిపై అనుమానాలకు ఫోన్ ద్వారా నివృత్తి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత ట్యూషన్ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న సలావుద్దీన్‌బాబా

పెనుకొండ : పెనుకొండ బాబయ్య దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా కుమారుడు, కాబోయే పీఠాధిపతి సలావుద్దీన్ బాబా ఆధ్వర్యంలో బాబాఫక్రుద్దీన్ ఎడ్యుకేషనల్ సెంటర్ ద్వారా విద్యార్థులకు ఉచిత ట్యూషన్ సదుపాయం కల్పిస్తున్నట్లు సలావుద్దీన్ తెలిపారు. సోమవా రం దర్గాన మీపంలోని దివాన్‌ఖానా వద్ద ట్యూషన్ తరగతుల ను ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాసులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ పెను కొండ పట్టణంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో 1నుంచి 9వరకు చదువుతున్న విద్యార్థులకు, కులమతాలకు అతీతంగా పిల్లలందరికీ ప్రతిరోజూ సాయంత్రం 6నుంచి 8గంటల వరకు ట్యూషన్ తరగతులు నిర్వహిస్తున్నా మన్నా రు. విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకా

నల్లమాడ : చౌటకుంటపల్లి , ఎ ద్దులవాండ్లపల్లి, చిల్లగోర్లపల్లి, కుటాపల్లి, కొండ్రవా రిపల్లి గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారు లకు సోమవారం వైద్య సిబ్బంది ఎంఆర్‌టీకాలు వేశారు. సూపర్‌వైజర్ సాలెమ్మ మా ట్లాడుతూ 9 నెలల నుండి 15 సంవత్స రాల బాల , బాలికలకు తప్పని సరిగా ఎం ఆర్‌టీకాలు వేయించాలన్నారు. మీజిల్స్ , రుబెల్లా వ్యాధులు చి న్నారులకు సోక కుండా ముందు జాగ్ర త్తగా టీకాలు వేయించుకోవా లన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సాలెమ్మ, ఏఎన్ ఎంలు సీతమ్మ, రాజేశ్వరి, సుహాసిని, మంజుల, ప్రమీల, అరుణ, అంగన్‌వాడీ వర్కర్లు స్వ ర్ణలత, లక్ష్మీదేవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్ల మంజూరు



గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ వాణీశ్రీనివాస్

కొత్తచెరువు: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యేందుకు గ్యాస్ కనెక్షన్లు ఎంతో దోహ దపడతాయని ఎంపీపీ వాణి శ్రీనివాస్, ఎంఈఓ బాస్క రరెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువులోని గాంధీనగర్ పాఠశా లలో గ్యాస్ సిలిండర్ల పంపిణీని సోమవారం నిర్వహిం చారు. మండలంలోని మొ త్తం 45 పాఠశాలలకు కనెక్షన్లు మంజూరయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణయ్య, హెచ్‌ఎం వెంకట రమణ, ఉపాధ్యా యుడు మనోహర్ పాల్గొన్నారు.

విద్యాస్థాయి పెంపొందించాలి



శిక్షణా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఇస్మాయిల్

ఓబుళదేవరచెరువు : విద్యలో వెనుకబడిన విద్యా ర్థులను గుర్తించి వారికి కనీస విద్యా స్థాయిలను విద్యా ర్థులలో పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ చూ పాలని ఎంఈఓ లలితమ్మ , ఎంపీపీ జీఎండీ ఇస్మాయిల్ పేర్కొన్నారు. స్థానిక ఎంఆర్‌సీలో సోమవారం విద్యాస్థాయి పెంపు పై టెలికాన్ఫరెన్స్ ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీ య స్థాయి సర్వేలకు అనుగుణంగా విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిలో విద్యా నైపుణ్యాన్ని పెంపొం దించాలన్నారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ ఎంఈఓ లలితమ్మ, టెలికాన్ఫరెన్స్ ఇన్‌చార్జ్ వే ణుగౌడ్, దార్లరా జశేఖర్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ వర్తింపజేయండి

పుట్టపర్తి: గ్రామీణ తపాలా శాఖలో మూడు దశాబ్దాలుగా విధులు నిర్వర్తిస్తున్నా కనీస పింఛన్ కూడా ఇవ్వలేదని, ఇక నుంచి పింఛన్ వర్తింప జేయాలని గ్రామీ ణ తపాలా ఉద్యోగులు గుండు గీయించుకుని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక తపాలాశాఖ కార్యాలయం వద్ద పోస్టుమేన్ అల్లాబకాష్ నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో భార తమ్మ, ప్రసాద్, గోపాల్, ప్రభాకర్, శ్రీరాంనాయక్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

ఓబుళదేవరచెరువు : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాల నుండి దూరంగా ఉండవచ్చని ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సుందరయ్య కాలనీలో కాలనీ వాసులు జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతుండ టంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆరోగ్య సూ త్రాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ దేవలా నాయక్, ఆరోగ్యకార్యకర్త నాగవేణి, ఆశ కార్యకర్త మంజుల తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

బుక్కపట్నం: సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న తకు వెంటనే వేత నాలను పెంచాలంటూ ఆ కార్మికులు, తహ సీల్దార్ ఈశ్వరయ్యకు సోమవారం వినతి పత్రం అందజేశారు. కార్మికులు చెన్నుడు, కుమార్ మా ట్లాడుతూ జిల్లాలో ఈ ప్రాజె క్టులో 600 మంది కార్మికులు పనిచేస్తున్నా రని, ప్రస్తుతం రూ.9,500 వేతనం ఇస్తున్నా రన్నారు. చట్టం ప్రకారం రూ.11,750 ఇవ్వాల్సి ఉందన్నారు.

ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర

కళాతపస్వి కే విశ్వనాథ్‌కు ఘన సన్మానం
లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొత్తచెరువు: 'శంకరాభరణం' వంటి ఎన్నో మేటిచిత్రాలను ప్రేక్షకు లకు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఘనత సినీ దర్శకు డు, దాదాసాహెబ్‌పాల్కే అవార్డు గ్రహీత కే విశ్వనాథ్‌కే దక్కుతుందని పలువురు కొనియాడారు. మండలంలోని చెన్నకేశవ పురం(ఇండ్ల వెంకటంపల్లి)లో గల లక్ష్మీచెన్నకేశవస్వా మి ఆల యంలో సోమవారం విశ్వనాథ్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయధర్మకర్తలు చింతమాను ఉషారాణి, చెన్నారెడ్డి దంపతులు ఎదురేగి ఆయనకు స్వాగతం పలికారు. మేళతాళాలతో పాటు ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆలయ ధర్మ కర్తలు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని లక్ష్మీచెన్నకేశవస్వామికి విశ్వనాథ్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో విశ్వనాథ్‌ను ధర్మకర్తలు ఉషారాణి, చె న్నారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కొట్లాడి రూపాయలతో నూతనంగా నిర్మించిన కల్యాణమండపంలోని వేది కను విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో పాటు ఆలయ ధర్మకర్తలు విశ్వనాథ్‌కు పాదాభివందనం చేసి



ఆయన దర్శకత్వంలో వచ్చిన చిత్రాల గురించి స్మరించుకున్నారు. కా ర్యక్రమంలో డాక్టర్ హరికృష్ణ, వైసీపీ మండల కన్వీనర్ చంద్రమోహ న్‌రెడ్డి, ఆవుటాల రమణారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన సదస్సు

పుట్టపర్తిరూరల్: సత్యసాయి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ లో రైల్వే అధికారులు, సాయిబాలాజీ జూనియర్ కళాశాల విద్యా ర్థులకు స్వచ్ఛభారత్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం చేపట్టిన ఈ సదస్సులో రైల్వే అధికారి ఇంతియాజ్ మాట్లాడుతూ భారతప్రధాని నరేంద్రమోదీ ప్రతిష్ఠాత్మకంగా చేప ట్టిన స్వచ్ఛభా రత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బా ధ్యత విద్యార్థులపై ఉందన్నారు. పుడాచైర్మన్ సుధాకర్ నా యు డు, మున్సిప ల్ వైస్‌చైర్మన్ కడియాల రాము, మాజీ జడ్పీటీసీ చెన్నకేశవులు, మామిళ్లకుంట మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, రైల్వే అధికారులు, సా యిబాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, స్టేషన్ మేనేజర్ రామాంజినేయులు విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న రైల్వే డివిజనల్ అధికారి ఇంతియాజ్

కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించండి

పుట్టపర్తిరూరల్: నియోజకవర్గ వ్యాప్తం గా అధిక సంఖ్యలో ఉన్న కురుబలకు స్థలం కేటాయించాలని కురుబసంఘం నాయకులు, కదిరి ఆర్డీఓ వెంకటేశుకు వినతిపత్రం సమ ర్పించారు. సోమవారం నాయకుడు సామ కోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో కురుబలు ఆర్డీఓను కలిశారు. కార్యక్రమంలో నాయకు లు నారాయణ, చెన్నప్ప, శివానంద, మాధ వప్ప, రామకృష్ణ, నరసింహుడు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాల అభివృద్ధికి కృషి

ఓబుళదేవరచెరువు : స్థానిక ఉర్దూ పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడు తున్న ఎంపీపీ ఇస్మాయిల్ పేర్కొన్నారు. సో మవారం స్థానిక ఉర్దూ పాఠశా లను ఎం పీపీతో పాటు ఎంఈఓ లలితమ్మ తనిఖీ చే శారు. ఈ సందర్భంగా విద్యా ర్థుల సమ స్య లను అడిగి తెలుసుకున్నారు. మొండి గోడల గదిని మండల పరిషత్ నిధుల నుండి మర మ్మతులు చేయిస్తానని హామీనిచ్చారు. ఎంపీపీతో పాటు ఉర్దూపాఠశాల హెడ్ మా స్టర్ షబాన, టీడీపీ నాయకులు రాజప్ప, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాలు

బుక్కపట్నం:మండలంలోని రైతులకు వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనా లను మంగళవారం నుంచి పంపిణీ చేస్తున్న ట్లు ఏఓ నటరాజ్ తెలిపారు. ఇప్పటి వరకు ఏ పంటను సాగు చేయని రైతులకు సబ్సి డీతో ప్రత్యామ్నాయపంటల విత్తనాలు అం దించడం జరుగుతుందన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డుతో వ్యవసాయ కా ర్యాలయంలో విత్తనాలు పొందాలన్నారు.

వంద టీఎంసీల నీటిని జిల్లాకు తీసుకురండి



కరపత్రాలు విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

పుట్టపర్తి: ప్రజా సమస్యలను పట్టించుకుని జిల్లాకు అవసరమైన 100 టీఎంసీల నీటిని తీసుకురావడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని సీపీఐ జిల్లా సహాయక కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి డిమాండ్ చేశారు. ఎన్నికల ముం దు అన్నీ చేస్తామని గొప్పలు చెప్పి, ఆ తరువాత వాటి అమలులో పూర్తిగా ప్రభు త్వం విఫలమైందన్నారు. తెలుగుదేశ ప్రభుత్వ మూడేళ్ల పాలనలో హంద్రీనీవా కాలువ పనులు పూర్తి కాలేదు, ముఖ్యమం త్రి చంద్రబాబు తన నియోజకవర్గం కుప్పానికి నీళ్లు తీసుకెళ్లడానికి ప్ర యత్నిస్తున్నారని, జిల్లాకు సాగు, తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 30న పుట్టపర్తి కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్టు పేర్కొ న్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వేమయ్య, డివిజనల్ కార్యదర్శి అంజనేయులు, నారాయణస్వామి, షెక్షావలి, మున్నా, నాగభూషణ, సయ్యద్, కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఇళ్లు - 26న భూమిపూజ

పుట్టపర్తి: అందరికీ ఇళ్లు పథకం కింద ఈనెల 26న భూమిపూజ చేస్తున్నట్టు ఎస్ఈ గోకర్ణశాస్త్రి పేర్కొన్నారు. నగరపంచాయతీ పరిధిలో హౌస్ ఫర్ ఆల్ పథకం కింద అపార్ట్‌మెంట్ తరహాలో పక్కాగృహాలు నిర్మించడానికి ఎంపిక చేసిన స్థలాన్ని పరిశీలించారు. సోమవారం ఎస్ఈతో పాటు కమిషనర్ విజయభాస్క ర్‌రెడ్డి, ఈఈ శ్యాంసుందర్, డీఈ రంగారావులతో పాటు కర్ణాటకనాగేపల్లి వద్ద ఉన్న భూమిని పరిశీలించారు. ఎస్ఈ మాట్లాడుతూ తాడిపత్రి తరువాత అపార్ట్ మెంట్ల నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం అన్ని అనుకూలాలు కలిగివున్నట్టు పేర్కొ న్నారు. ఈనెల 26న మాజీమంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి భూమిపూజ చేయనున్నారన్నారు. స్థలం లేని లబ్ధిదారులు 1243 మంది ఉన్నారని, వీరందరికీ అపార్ట్‌మెంట్ తరహాలో హౌస్‌ఫర్‌ఆల్ కింద పక్కాగృహాలు నిర్మించి ఇవ్వనున్నట్టు కమిషనర్ పేర్కొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పని సరి

పుట్టపర్తి:వినాయక ఉత్సవాల సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు అను మతి తప్పనిసరి అని అర్బన్ సీఐ బాలసు బ్రహ్మణ్యంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో వినాయక ఉత్సవ కమిటీలతో సమా వేశమయ్యారు. ప్రజలకు ఇబ్బంది లేనివిధంగా ఉత్సవాలు నిర్వహిం చుకోవాలని సూచించారు. లైన్‌మేన్ల ఆధ్వ ర్యంలో ముందస్తుగా బిల్లులు చెల్లించి వి ద్యుత్ కనెక్షన్లు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ నారాయణస్వామి తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్ఐ వెం కటేశునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : మండలంలో వినాయక విగ్రహాలను అనుమతి లేనిదే ఏ ర్పాటు చేయరాదని ఎస్ఐ సత్యనారా యణ పేర్కొన్నారు. సోమవారం స్టేషన్ ఆవ రణంలో ఓడీసీ, కొండకమర్ల తదితర ప్రాం తాల కమిటీ సభ్యులతో సమావేశం ఏ ర్పా టు చేశారు. ముందస్తుగా దరఖాస్తు చేసు కున్న వారికి అనుమతులు ఇస్తామ న్నారు. విగ్రహాలను మూడు రోజుల్లో నిమ జ్జనానికి తరలించాలన్నారు. లేని పక్షంలో కమిటీ స భ్యులదే బాధ్యత అన్నారు.

బుక్కపట్నం:వినాయకచవితి సంద ర్భంగా ప్రతిమలను ప్రతిష్ఠించే వారు తప్ప కుండా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఇన్‌చార్జ్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అవగా హన కల్పించారు. విగ్రహాలను ఎప్పుడు ప్రతిష్ఠిస్తారు, ఎప్పుడు నిమజ్జనం చేస్తారో తదితర వివరాలను గ్రామపెద్దల అనుమతి తో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేయా లని ఉత్సవకమిటీలకు తెలిపారు.

సత్యసాయి పాఠశాల అభివృద్ధికి సహకరించండి

పుట్టపర్తి: మండలంలోని పెడబల్లిలో భగవాన్ సత్యసాయిబాబా పేరిట ఏర్పా టైనా సత్యసాయి ఉన్నతపాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, మరమ్మతులకు సహకరించాలని ఉపాధ్యాయులు, గ్రామ స్థులు ట్రస్టు సభ్యుడు ఆర్‌జే.రత్నాకర్‌ను కోరారు. సోమవారం హెచ్‌ఎం రామచంద్ర రెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం, వైస్‌ఎం పీపీ బొమ్మయ్య, అంజనేయులు, చిత్తరం జన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, మాధవప్ప, నరసింహులు, ఆదినారాయణ, తిప్పేనా యక్ పుట్టపర్తి చేరుకుని ఆర్‌జే.రత్నాకర్‌కు వినతిపత్రం అందజేశారు.

24న మట్టి విగ్రహాల ఉచిత పంపిణీ

అనంతపురం టౌన్: వినాయక చవితిని పురస్కరించుకుని ఈనెల 24న మట్టివినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు టీటీడీ ధర్మప్రచార మండలి జిల్లా అధ్యక్షుడు శ్రీపాద వేణు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురు వారం ఉదయం 10 గంటల నుంచి సరోజిని రోడ్డులోని శ్రీపాదవారి భవన సముదాయం నందు వితరణ చేయనున్నట్లు తెలిపారు. కావున ప్రకృతి ప్రేమికులందరూ మట్టివిగ్ర హాలనే పూజించాలని, ప్రజలు విరివిగా హాజరై మట్టివిగ్రహాల పంపిణీ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వికలాంగ క్రీడాకారుడికి ఆర్థికసాయం

హిందూపురం (రాప్తాడు): మండలంలోని హంపాపురం సమీపాన గల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్(ఎస్‌వీఐటీ) ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వికలాంగ క్రీడాకారుడికి ఆర్థికసాయం అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సూర్యప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ వికలాంగుల క్రికెట్ టీమ్ కెప్టెన్ వసంతకుమార్‌కు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సం దర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ.... విద్యార్థులు చిన్న వయస్సులోనే ఇతరుల కష్టాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ చక్రధర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎరా స్కూల్లో ఎంఆర్ టీకాలు



టీకాలను వేస్తున్న వైద్యులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: నగర శివారులోని ఎరా ఇంటర్నేషనల్ స్కూల్లో రుబెల్లా, తట్టు వ్యాధులు రాకుండా విద్యార్థులకు సోమవారం ఎంఆర్ టీకాలు వేశారు. డాక్టర్ నారాయణ స్వామి స్కూల్లోని విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీకాలు వేసుకోవడం వల్ల శరీరంలో వేడిని నియంత్రిస్తుందన్నారు. వ్యాధి నిరోధక సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ అరుణ్‌కుమార్ రెడ్డి, డీన్ నరసింహారావ్, రీజనల్ ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, ఆపరేషన్ హెడ్ కుశల్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు

డీఎస్‌డబ్ల్యూఓ లక్ష్మానాయక్

చెన్నేకొత్తపల్లి: జిల్లాలోని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో పూర్తిస్థాయిలో మౌలికవసతులు కల్పించడం జరుగుతోందని డీఎస్‌డబ్ల్యూఓ లక్ష్మానాయక్ పేర్కొన్నారు. సీకేపల్లిలోని ఎస్సీ బాలికల, బాలుర వసతిగృహాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించడంతో పాటు హాస్టళ్లలోని వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డన్ మారుతీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం

ఆత్మకూరు: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పాఠశాలలో ఉన్న 300 మంది విద్యార్థులకు ఉచితంగా వైద్య చికిత్సలు అందించారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎస్ఓ తెలిపారు.

మీ కోసంకు మూడు అర్జీలు

రాప్తాడు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి 3 అర్జీలు అందినట్లు తహసీల్దార్ నాగభూషణం తెలిపారు. ఎన్టీఆర్ గృహాల కోసం ముగ్గురు లబ్ధిదారులు అర్జీలు అందించారన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి గురుమూర్తి, ఎంపీడీఓ శ్రీనివాసులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో కేజీబీవీకి రెండోస్థానం

ఆత్మకూరు: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో రెండోస్థానం సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

రాప్తాడు: ప్రభుత్వ పాఠశాలల్లో సులభ పద్ధతిలో పాఠాలు బోధించి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని మండల విద్యాధికారి తెలిపారు. సోమవారం రాప్తాడు ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, పర్యావరణ పరిరక్షణపై శిక్షణ ఇచ్చారు.

రుణాల మంజూరు వేగవంతం చేయండి

అనంతపురం కార్పొరేషన్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్సిడీ రుణాల మంజూరు వేగవంతం చేయాలని కమిషనర్‌మూర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆయన బ్యాంకర్లతో కలిసి కౌన్సిల్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2016-2017 రుణాలను త్వరగా పంపిణీ చేయాలని, అదేవిధంగా 2017-2018 లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ ప్రారంభం

రైతులతో కిటకిటలాడిన డీసీఎంఎస్ కార్యాలయం



విత్తనాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం సప్తగిరిసర్కిల్: ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన చిరుధాన్యాలకు రైతులు క్యూ కట్టారు. గతంలో ఎన్నడూలేని విధంగా రైతులు ధాన్యాల కోసం వచ్చారు. సోమవారం అనంతపురం రూరల్ మండలం పరిధిలోని రైతులకు ప్రత్యామ్నాయ పం టల విత్తనాలు పంపిణీ కార్యక్రమం స్థానిక డీసీఎంఎస్ కార్యాలయం ఆవరణలో ప్రారంభమైంది. మండ ల పరిధిలోని ఆలమూరు, కాట్నేకాలువ, కక్కలపల్లి గ్రా మాల రైతులకు విత్తనాలు పంపిణీ అధికారులు చేపట్టారు. రైతులతో డీసీఎంఎస్ కార్యాలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఐదు గ్రామాల రైతులకు.. రూరల్ మండలం పరిధిలోని ఐదు గ్రామాలకు మంగళవారం చిరుధాన్యాల పంపిణీ ఉంటుందని ఏఓ వాసుప్రకాశ్ తెలిపారు. కొడిమి, రాచాన పల్లి, తాటిచెర్ల, నారాయణపురం, సోములదొడ్డి గ్రామాల రైతులకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తామన్నారు. ఆయా గ్రామాల రైతులు ఆధార్‌కార్డు, పాస్‌పుస్తకం తీసుకుని రావాలన్నారు.

రామగిరి: వేరుశనగసాగుకు సమయం మించిపోవడంతో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేపడుతోంది. ఇందులో భాగంగా సోమవారం రామగిరిలో టీడీపీ నాయకులు, అధికారులు కలిసి విత్తనాన్ని పంపిణీ చేశారు. ఉలవ 110, పెసర 10, అలసంద 10, కొర్ర 10, కందులు 5 క్వింటాళ్ల చొప్పున మండలానికి వచ్చాయి. వీటిని మాజీ జడ్పీటీసీ రామ్మూర్తినాయుడు, ఎంపీపీ బడగొర్ల ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు పరంధామయాదవ్, స్థానిక సర్పంచ్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ సుబ్బరాయుడు, తహసీల్దార్ ఆదినారాయణ, ఎంపీడీఓ పూలనరసింహులు, ఏఓ ఉదయకుమార్ తదితరులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల ప్రధానకార్యదర్శి పేపర్ శీనా, సర్పంచ్‌లు నాగరాజు, ఐటిక నల్లప్ప, నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రుణాల కోసం ఇంటర్వ్యూలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: అనంతపురం రూరల్ మండలంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 23, 24 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఓబులమ్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. 23న సిండికెట్ బ్యాంక్ (కందుకూరు, చియ్యేడు), సిండికేట్ బ్యాంక్ (మెయిన్ బ్రాంచ్, అనంతపురం), ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ (తపోవనం) బ్యాంకుల్లో రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు.

అదే విధంగా కెనరా బ్యాంక్ (శారద నగర్, అనంతపురం), ఆంధ్రాబ్యాంక్ (ఏ నారాయణపురం) వారికి మధ్యాహ్నం 2 గంటల నుంచి ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. 24న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఏడీబీ బ్రాంచ్, కళ్యాణదుర్గం రోడ్డు, అనంతపురం) అలహాబాద్ బ్యాంక్ (పాపంపేట), ఎస్‌బీఐ (తపోవనం) వాటి పరిధిలోని వారికి ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

తెరుచుకున్న బోర్లను మూసివేయాలి

చెన్నేకొత్తపల్లి: మండలంలో ఎక్కడైనా తెరచుకుని ఉన్న బోర్లను తక్షణమే మూసివేయాలని, ఆ దిశగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ రామాంజినేయులు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవా రం వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...నీరు పడక వృథాగా వదిలేసి అవి తెరచుకుని ఉండటం వల్ల అభంశుభం తెలియని చిన్నారులు అందులో పడి మృత్యువాత పడుతున్నందున వీఆర్‌ఓలు, కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించి అలాంటి వాటిని మూసివేయించాలన్నారు.

'సెక్షన్ 51 విచారణను ఆపేయాలి'

అనంతపురం సెంట్రల్: ఏడీసీసీ బ్యాంకులో సెక్షన్ 51 విచారణ వెంటనే నిలుపుదల చేయాల ని సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు జిల్లా యూనిట్ డిమాండ్ చేసింది. సోమవారం ఉదయం బ్యాంకు ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సుఖదేవ్‌బాబు మాట్లాడుతూ.... సెక్షన్ 51 విచారణ వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. 23వ తేదీ వరకూ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. 24న జిల్లా సహకార అధికారి కార్యాల యం ముందు మహాధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఉద్యోగులు, రైతులు, ఖాతాదారులు హాజరై జయప్రదం చేయాలన్నారు.

రైతులు, కూలీల సమస్యలు పరిష్కరించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి

రాప్తాడు: కరువు రైతులు, కూలీలు సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ తెలిపారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన రాప్తాడు ఆర్టీటీ పాఠశాలలో డివిజన్ కార్యదర్శి రామాంజినేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వరుస కరువుతో పంటలు పండక, అప్పులు తీరకపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. పంటల సాగుకు పెట్టుబడులు అధికమవుతున్నాయన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో వలసలు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరువు రైతులు సమస్యలు పరిష్కరించి అండగా నిలవాలన్నారు. రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చే స్తే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతంచేస్తామన్నారు. రైతు మహిళా సంఘాల రుణాలన్నీ పూర్తిగా రుణమాఫీ చేయాలన్నారు. ప్రతి రైతు కుటుంబానికి నెలకు రూ.5వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీలకు పనులు కల్పించి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, పోతులయ్య, ఎర్రిస్వామిరెడ్డి ముత్యాలు, చంద్రశే ఖర్, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనుల తనిఖీ

రామగిరి: మండల కేంద్రమైన రామగిరిలో తహసీల్దార్ కార్యాలయం కోసం నూతనంగా నిర్మిస్తున్న భవన పనులను ఈఈ పార్థసారధి, డీఈ నారాయణస్వామి, ఏఈ నాగరాజు సోమవారం పరిశీలించారు. ప్రస్తుతం సీలింగ్ పనులు జరుగుతుండగా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. రూ. కోటి వ్యయంతో పనులు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. నిర్మాణం నాణ్యంగా, వేగవంతంగా జరగాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను అధికారులు ఆదేశించారు.

రాష్ట్రస్థాయి రిలే నిరాహార దీక్షలకు తరలిరండి...

-గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం

చెన్నేకొత్తపల్లి: వేతనాల పెంపును కోరుతూ ఆగస్టు 24 నుంచి విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నాచౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతోందని, మండలంలోని వీఆర్ఏలు కూడా ఈ దీక్షల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు తలారి ఆంజనేయులు, శ్రీనివాసులు, ఆదెప్పలు ఓ ప్రకటనలో కోరారు. వేతనాల పెంపు, రెగ్యులరైజేషన్ తదితర డిమాండ్ల సాధన కోసం ఐకమత్యంగా పోరాటం చేయడానికే రిలే దీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లాకు సంబంధించి ఈనెల 26న రిలే దీక్షల్లో పాల్గొనాల్సి ఉందని అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

200 మందికి వైద్యపరీక్షలు

రాప్తాడు: గ్రామాల్లో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు కెనరాబ్యాంక్ మేనేజర్ పామిలేటయ్య తెలిపారు. సోమవారం రాప్తాడులో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో హెల్త్ ఇన్సూరెన్స్ వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ... గ్రామాల్లో పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు సంస్థలు ముందుకు రావాలన్నా రు. దాదాపు 200 మందికిపైగా వైద్య పరీక్షలు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు హాజరుకండి

రాప్తాడు: సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులు మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం బండమీదపల్లి, గాండ్లపర్తి, మామిళ్లపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుల పరిధిలోని లబ్ధిదారులకు ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభిస్తామన్నారు. ఆయా బ్యాంకుల పరిధిలోని రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సంబంధిత పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

రేపు పోస్టల్ ఉద్యోగుల సమ్మె

అనంతపురం సెంట్రల్: తపాలా శాఖలో ఉన్న సమస్యలపై మన జాతీయ సమాఖ్య గ్రామీణ తపాలా ఉద్యోగులకు మద్దతు తెలిపి బుధవారం సమ్మెలో పాల్గొంటున్నట్లు నాయకులు తెలిపారు.

అనుమతులు లేని లేవుట్లు వేస్తే చర్యలు

గార్లదిన్నె: మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా లేవుట్లు వేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ గోపాల్‌రెడ్డి హెచ్చరించారు. కల్లూరు గ్రామంలో పంచాయతీ అనుమతులు లేకుండా కొంత మంది ఇష్టానుసారంగా లేవుట్లు వేసి అమ్ముకుంటున్నారని ఆ గ్రామానికి చెందిన కొందరు సోమవారం మీ కోసంలో ఫిర్యాదు చేశారన్నారు. కల్లూరులోనే కాకుండా మండలంలో ఏ గ్రామంలోనైనా లేవుట్లు వేయరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా వదిలేదిలేదన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ



విత్తనాల కోసం క్యూలో ఉన్న రైతులు

గార్లదిన్నె: వర్షాధారం కింద సాగుచేసేందుకు రైతులకు ప్రభుత్వం ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక వ్యవసాయ అధికారులు రైతులకు విత్తనాలు అందజేశారు. మొదటి రోజు ఇల్లూరు, కల్లూరు, ఆగ్రహారం గ్రామాల రైతులకు అందించారు. ఆయా గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యామ్నాయ విత్తనాలు జొన్న, పెసలు రైతులకు అందచేసినట్లు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం : సీపీఎం

నార్పల: ప్రజాసమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తామని సీపీఎం డివిజన్ కార్యదర్శి బాలరంగయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక తిక్కయ్యస్వామి ఆశ్రమంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నార్పలలో కూతలేరు బ్రిడ్జి వెడల్పు చేయడంతోపాటు, ప్రభుత్వ ఆస్పత్రిలో 24 గంటలు డాక్టర్ ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దేవమ్మ, ప్రభుదాస్, కుళ్లాయప్ప, రామాంజి, నల్లప్ప, చంద్ర వెంకటరాజు పాల్గొన్నారు.

తుంపెరలో వైద్య శిబిరం

నార్పల: మండలంలోని తుంపెర గ్రామంలో సోమవారం మండల వైద్యాధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో కీళ్లు, కడుపు, తల నొప్పులతో బాధపడుతున్నవారికి చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వనిత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వాష్ అండ్ గో కార్యక్రమం

పుట్లూరు : మండలంలోని ఏ కొండాపురం వద్ద ఎస్ఐ సురేష్ బాబు వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహించారు. వాహన డ్రైవర్ల నిద్రమత్తును వదిలించడానికి వారికి నీళ్లతో ముఖాలు కడిగించారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని డ్రైవర్లకు సూచించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పుట్లూరు : మండలంలోని సూరేపల్లి ఎస్సీ కాలనీ పాఠశాలలో సోమవారం గోపీనాథ్, మధుసూదన్‌రెడ్డి అనే ఉపాధ్యాయులకు కాలనీవాసులు సన్మానం చేశారు. పాఠశాలలో 8 సంవత్సరాలుగా పనిచేసి బదిలీ అయిన సందర్భంగా వారిని సన్మానించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, కొండన్న, కుళ్లాయప్ప, రాజు, ఓబులేసు పాల్గొన్నారు.

మట్కా బీటర్ల అరెస్టు

యల్లనూరు : మండలంలో మట్కా నిర్వహిస్తున్న తిరుపతినాయుడు, నాగభూషణం, గంగరాజులను అరెస్టుచేసి వారినుంచి రూ.8వేలు స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరచగా ముగ్గురికి ఐదురోజుల జైలుశిక్షను తాడిపత్రి కోర్టు విధించినట్లు తెలిపారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

గార్లదిన్నె: వినాయక చవితిని పురస్కరించుకుని విగ్రహాలు ఏర్పాటు చేయదలచిన వారు పోలీస్‌శాఖ నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, ఎంపీడీపీఓ భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఎస్ఐ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయదలచిన వారు గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జమేదార్ సత్యానారాయణ, వడ్లరాము, సుంకన్న, శేఖర్, యల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, చల్లానాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, జగ్గాలరవి, గురుస్వామి, ఆది, ఆడియప్ప పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రంలో : వినాయకచవితి ఉత్సవ కమిటీ సభ్యులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్‌యాదవ్, ఎస్ఐ సుధాకర్ యాదవ్ సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో వినాయకచవితి ఉత్సవ సమితి నిర్వాహకులు, కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో వినాయక విగ్రహాలు పెట్టే నిర్వాహకులు అనుమతి తీసుకోకుండా పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చంద్రన్న బీమా పేదలకు వరం : విప్



బాధితులకు చెక్కులు అందజేస్తున్న విప్ యామినీబాల

బుక్కరాయసముద్రం : చంద్రన్న బీమా పథకం పేద ప్రజలకు వరమని ప్రభుత్వ విప్ యామినీబాల పేర్కొన్నారు. సోమవారం అనంతపురంలోని విప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాల్లో సహజ మరణం, ప్రమాదవశాత్తూ మృతిచెందిన వారి కుటుంబాలకు చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన చెక్కులను విప్ అందజేశారు. రూ.4.24 లక్షల చెక్కులను పంపిణీ బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ మాసూలు చంద్ర, మల్లికార్జున నాయుడు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రాప్‌బుకింగ్‌ను వేగవంతం చేయండి

బుక్కరాయసముంద్రం : గ్రామాల్లో పంటలు సాగు చేసిన పొలాల్లో ఈక్రాప్ బుకింగ్‌లను వీఆర్వోలు వేగవంతం చేయాలని తహసీల్దార్ రామక్రిష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, ఆర్ఐ, వీఆర్ఏలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు వివరాలును సమగ్రహంగా నమోదు చేయలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్, సర్వేయర్ రత్నాకర్, వీఆర్వోఓలు పాల్గొన్నారు.

ఇడ్లీ సాంబార్‌లో బల్లి ప్రత్యక్షం!





ఇడ్లీ సాంబార్‌లో ఉన్న బల్లి, హోటల్ యజమానితో గొడవపడుతున్న వ్యక్తి

నార్పల: మండల కేంద్రంలోని గూగూడు రోడ్డులో ఉన్న ప్రియ హోటల్‌లో సోమవారం ఓ పత్రికా ఏజెంట్ తింటున్న ఇడ్లీసాంబార్‌లో బల్లి బయటపడింది. నార్పలకు చెందిన మల్లికార్జున అనే వ్యక్తి హోటల్‌లో ఇడ్లీసాంబార్ తింటుండగా బల్లి బయటపడటంతో యాజమాని దృష్టికి తీసుకెళ్లాడు. ఇద్దరి మధ్య మాటమాట పెరిగి వాగ్వాదానికి దారి తీసింది. ఇంతలో అక్కడే ఉన్న సీఐటీయూ నాయకుడు ప్రభుదాస్ కలుగజేసుకుని యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పుడే హోటల్‌కు పంచాయతీ అధికారులు, సీఎస్‌డీటీ కుమారస్వామి రావడంతో సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు. యజమానికి ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై యజమాని వివరణ ఇస్తూ కావాలనే సీఐటీయూ నాయకుడు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని, బల్లి పడలేదని అన్నాడు.

తాగునీటి సమస్య తీర్చండి

పుట్లూరు : మండలంలోని గరుగుచింతలపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చాలని సోమవారం సీపీఐ నాయకులు పెద్దయ్య తహసీల్దార్ పుల్లన్నకు వినతిపత్రం అందచేశారు. ఎస్సీ కాలనీలో తాగునీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్లు, వీధిలైట్లు లేకపోవడంతో గతంలో అధికారులకు తెలిపినా ఫలితం లేదన్నారు.

నార్పలలో : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 12 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీధర్‌బాబు తెలిపారు. ఇళ్ల స్థలాలు, పింఛన్ల కోసం అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సాల్మన్, ఏఓ వెంకట్‌కుమార్, ఏపీఎం శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోనాయక్ పాల్గొన్నారు.

గార్లదిన్నెలో : భూమి లేని దళితులందరికీ భూమి పంపిణీ చేయాలని ఇల్లూరు గ్రామస్థులు సోమవారం మీ కోసంలో తహసీల్దార్‌కు విన్నవించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్నామన్నారు. ఇప్పటివరకు తమకు ఒక్క సెంటు భూమి కూడా లేదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమిని కొనుగోలు చేసి తమకు ఇవ్వాలన్నారు. తహసీల్దార్ స్పందించి వీఆర్ఓను పిలిచి గ్రామంలో ఎవరైనా భూములు అమ్మేవారిని గుర్తించాలన్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

తరిమెల (శింగనమల): మండలంలో 15 సంవత్సరాలు లోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ రమణానాయక్ కోరారు. బుధవారం మండలంలోని తరిమెల పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

26న మండల సర్వసభ్య సమావేశం

నార్పల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో 26వ తేదీన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ సాల్మన్‌రాజ్ తెలిపారు. సమావేశానికి ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

సాక్షరభారత్ అభియాన్‌పై అవగాహన

నార్పల: స్థానిక విజయసాయి ప్రైవేట్ పాఠశాలలో సోమవారం బీజేపీ మండల కన్వీనర్ కాళసముద్రం సుధాకర్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరభారత్ అభియాన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్రాజెక్టు జిల్లా మేనేజర్ శివభాస్కర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని ఉపాధ్యాయులకు సీఎస్‌సీల ప్రాధాన్యతను వివరించారు.

దోన రామేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

చిన్నజలాలపురం (శింగనమల): శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో చిన్నజలాలపురంలో వెలసిన దోనరామేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం కొండ మీద వెలసిన దోనరామేశ్వరస్వామికి పాలాభిషేకాలు, అభిషేకాలు చేశారు.

'సమస్య పరిష్కరించకపోతే సమ్మెబాట పడతాం'

గార్లదిన్నె: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట పడతామని సత్యసాయినీటి సరఫరా కార్మికులు హెచ్చరించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసంలో తహసీల్దార్ గోపాల్‌రెడ్డిని వారు కలిశారు. అనంతరం మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా సత్యసాయి తాగునీటి సరఫరాలో కార్మికులుగా పనిచేస్తున్నామన్నారు. కార్మికులకు ఎల్‌అండ్‌టీ సంస్థ వారు తక్కువ వేతనాలు ఇస్తున్నారన్నారు. అరకొర వేతనంలో జీవనం సాగిస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకపోతే సెప్టెంబర్ 12నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందచేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బాషా, నాగభూషణం, సాంబ, శ్రీనివాసులు, శంకర్ పాల్గొన్నారు.

యల్లనూరులో : మండలంలోని యల్లనూరు వాటర్ షెడ్ ద్వారా పనులు సరిగా కల్పించడంలేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆదినారాయణ సోమవారం నిర్వహించిన మీకోసంలో తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం ఇచ్చారు. గతంలో జేఈగా పనిచేసిన అధికారినే తిరిగి పీఓగా నియమించడంతో కొన్నిచోట్ల మాత్రమే పనులు కల్పిస్తున్నారన్నారు. ఆనను వెంటనే మార్చివేయాలన్నారు. వాటర్‌షెడ్ పనులు పూర్తిచేయడానికి జిల్లాధికారులు సహకరించాలని ఆయన కోరారు.

నార్పలలో : మండలంలోని బీ పప్పూరు సత్యసాయి నీటి పథకం కార్మికులకు న్యాయం చేయాలని సోమవారం, తహసీల్దార్ శ్రీధర్‌బాబుకు కార్మిక సంఘం జిల్లా నాయకుడు శంకరాంజనేయులు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా సమస్యల సాధన కోసం పోరాటాలు చేస్తున్నా ఎల్‌అండ్‌టీ యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. తక్షణం స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో శ్రీరాములు, రామాంజి, చంద్రమోహన్, అంకన్న, ధనుంజయ, వెంకటరమణ నరసింహులు, రమేష్ పాల్గొన్నారు.

శింగనమలలో: మండలంలో మంగళవారం నుంచి ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు ఏఓ సత్యానారాయణ తెలిపారు. ఉలవలు, కొర్ర, అలసందలు వంద శాతం సబ్సిడీతో ఒక్కో రైతుకు ఒక ప్యాకెట్ ఇస్తామన్నారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం తీసుకురావాలన్నారు. 22న శింగనమల, పీ మట్లగొంది, సోదనపల్లి, చక్రాయపేట, పెరవలి, జూలాకాలువ, 26న వెస్ట్ నరసాపురం, పీ జలాలపురం, కర్ణాటకనాగేపల్లి, 28న ఆకులేడు, లోలూరు, చెన్నవరం, 29న కొరివిపల్లి, ఉల్లికల్లు, ఆనందరావుపేట, 30న నిదనవాడ, తరిమెల, కల్లుమడి గ్రామాల్లో ఇస్తామన్నారు.

బుక్కరాయసముద్రంలో : మండలంలో పని చేస్తున్న సత్యసాయి నీటి ప్రాజెక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని మీకోసం కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ వీరపాండ్యన్, మండల తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు రాఘవేంద్ర ఆచారి మాట్లాడతూ అనేక సంవత్సరాలు నుంచి పనిచేస్తున్నా వేతనాలు పెంచలేదన్నారు. తక్షణం జీతాలు పెంచాలని వారు కోరారు. కార్యక్రమంలో లక్ష్మన్న, కిష్టప్ప, శివరామాన్, మస్తాన్‌వలీ, నల్లప్ప, లింగమయ్య, పెద్దన్న, శివానంద, విశ్వరూప పాల్గొన్నారు.






గార్లదిన్నె, నార్పలలో తహసీల్దార్లకు వినతిపత్రం సమర్పిస్తున్న సత్యసాయి నీటి పథకం కార్మికులు

హడలెత్తిస్తున్న చైన్ స్నాచర్లు!

- పెరుగుతున్న మోటార్‌సైకిళ్ల దొంగతనాలు
- క్రైం పార్టీ తొలగింపుతోనే సమస్య
- నివారణ చర్యల్లో పోలీసులు



తాడిపత్రి : పట్టణంలో చైన్ స్నాచర్లు హడలెత్తిస్తున్నారు. ఒకే నెలలో రెండు చోట్ల చైన్ స్నాచర్లు మహిళల మెడల్లోంచి చైన్లు లాక్కెళ్లారు. మరోవైపు మోటారు సైకిళ్ల దొంగతనాలూ అధికమయ్యాయి. దీంతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇన్నాళ్లూ ప్రశాంతంగా ఉన్న తాడిపత్రిలో దొంగతనాల ప్రారంభం పలువురిని కలవరపెడుతోంది. అరవింద ఆశ్రమం సమీపంలో సోమవారం మోటార్‌సైకిల్‌పై వచ్చిన దుండగులు రోడ్డుపై వెళుతున్న మహిళ మెడలోని గొలుసును లాగే ప్రయత్నం చేశారు. మెడలోని గొలుసు రాకపోవడం, మహిళ కేకలు వేయగా దొంగలు పరారయ్యారు. 20రోజుల క్రితం ఇరువురు దుండగులు మోటార్‌సైకిల్‌పై వచ్చి పట్టణంలోని సంజీవనగర్‌లో నాగులచవితి పండుగను పురస్కరించుకొని పుట్టకు పాలు పోసేందుకు వెళుతున్న సరస్వతి అనే మహిళ మెడలోని బంగారు గొలుసును లాక్కెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు సీసీ కెమెరాల ద్వారా మోటార్‌సైకిల్‌పై వెళుతున్న దుండగుల చిత్రాలను ప్రెస్‌కు విడుదల చేశారు. కానీ నేటివరకు వారి ఆచూకీ దొరకలేదు. మరోవైపు కేవలం 15 రోజుల వ్యవధిలో పట్టణంలోని మూడుచోట్ల మోటార్‌సైకిళ్లు అపహరణకు గురయ్యాయి. వాటిలో పాత మున్సిపల్ కార్యాలయం, సంజీవనగర్ 3వ రోడ్డు, క్రిష్ణాపురం రోడ్లలో నిలిపిఉన్న మోటార్‌సైకిళ్లు అపహరణకు గురికావడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

మార్నింగ్, ఈవెనింగ్ వాక్ మహిళలూ జాగ్రత్త : చైన్‌స్నాచింగ్ దొంగతనాల ప్రారంభంతో మార్నింగ్, ఈవెనింగ్ వాక్‌కు వెళ్లే మహిళలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పెద్దఎత్తున మహిళలు మార్నింగ్, ఈవెనింగ్ వాక్‌లకు వెళుతున్నారు. ప్రధానంగా పట్టణంలోని సీబీ రోడ్డు, యల్లనూరు రోడ్డు, పుట్లూరు రోడ్డు, కొత్త మున్సిపల్ కార్యాలయం తదితర ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో మహిళలు వాకింగ్‌కు వెళుతున్నారు. గతంలో కొత్త మున్సిపల్ కార్యాలయం సమీపంలో వాకింగ్‌కు వెళుతున్న మహిళ మెడలో నుంచి మోటార్‌సైకిల్‌పై వచ్చిన దుండగులు బంగారు గొలుసును లాక్కెళ్లారు. మహిళలు ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా తగిన మూల్యం చెల్లించకతప్పదు.

క్రైం పార్టీ తొలగింపుతో పెరిగిన దొంగతనాలు : పట్టణంలో 20రోజుల క్రితం క్రైం పార్టీని తొలగించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొలగించినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఎప్పుడు క్రైం పార్టీని తొలగించారో అప్పటినుంచి మోటార్‌సైకిళ్ల దొంగతనాలతో పాటు చైన్‌స్నాచింగ్‌లు ప్రారంభమయ్యాయి. క్రైం పార్టీ నిఘా లేకపోవడం వల్ల పాత నేరస్థులు తిరిగి తమ చేతులకు పదును పెట్టారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పట్టణంలో పోలీసు క్రైం పార్టీ లేదన్న విషయం పసిగట్టిన దొంగలు తిరిగి తమ కార్యకలాపాలను ప్రారంభించి ఉంటారన్న ప్రచారం జరుగుతోంది.

ఇళ్ల సర్వే చేసేందుకు యువకులు కావాలి

యాడికి : మండలంలోని పలు పంచాయతీల్లో ఇంటింటి సర్వే చేపట్టేందుకు ఆసక్తిగల యువకులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగమ్మ కోరారు. డిజిటల్ పంచాయతీలో భాగంగా పంచాయతీలోని ఇళ్ల విస్తీర్ణం, ఇంటి వివరాలు మొబైల్ ద్వారా యాప్‌లో పొందుపరిచేందుకు ఒక్కో ఇంటికి రూ.8 చొప్పున వారికి అందచేయనున్నట్లు తెలిపారు. 5.1 వెర్షన్ ఆండ్రాయిడ్ మొబైల్ కలిగిఉండాలన్నారు. పుప్పాల, నగరూరు, బోగాలకట్ట, కోనుప్పలపాడు, చింతలాయపల్లి, వీరారెడ్డి, లక్షుంపల్లి, కేశవరాయునిపేట, బోయరెడ్డిపల్లి గ్రామాల్లో సర్వే చేసేందుకు ఆసక్తిగల వారు సంప్రదించాలన్నారు.

లోకల్ గైడ్
localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-15, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడు కాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : బాహుబలి-2 (సెల్ ఫోన్ :085582227 72), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: లై (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: గౌతమ్‌నందా (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: ఆనందోబ్రహ్మ

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.140, స్కిన్‌లెస్ చికెన్ : 160, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 350 హెచ్‌పీ గ్యాస్ : 330

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

వినాయకచవితి ఉత్సవాలకు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ

తాడిపత్రిటౌన్ : వినాయకచవితి ఉత్సవాలకు అన్ని మతాల వారు సహకరించాలని సీఐ భాస్కర్‌రెడ్డి కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం వివిధ మత పెద్దలు, అధికారులతో సీఐ సమావేశమయ్యారు. సీఐ మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈసారి కూడా వినాయకచవితి ఉత్సవాల్లో ఎటువంటి సంఘటనలకు తావివ్వకుండా ప్రతిఒక్కరూ సహకారం అందించాలన్నారు. వినాయక ఉత్సవ కమిటీ వారు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఏడీఈ నాగరాజు, బీజేపీ జిల్లాధ్యక్షుడు అంకాల్‌రెడ్డి, వీహెచ్‌పీ రాయలసీమ అధ్యక్షుడు రాధాక్రిష్ణ, మతపెద్దలు అబ్దుల్‌హైఖాద్రి, థామస్‌రెడ్డి, శింగరి లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, రంగనాథరెడ్డి పాల్గొన్నారు.

జీవోనెం.64ను రద్దుచేయాలని విద్యార్థుల నిరసన



రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

తాడిపత్రిటౌన్/తాడిపత్రిరూరల్ : ప్రభుత్వం విడుదల చేసిన జీవోనెం.64ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని అనంతపురం రోడ్డులో ఉన్న జేసీ దివాకర్‌రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు సోమవారం కళాశాల ముందు నిరసన తెలిపారు. తరగతులు బహిష్కరించి నినాదాలు చేశారు. అనంతరం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందచేశారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఎంపీ హామీఇచ్చారని తెలిపారు.

రహదారుల్లో చందాలు వసూలు చేస్తే చర్యలు

పెద్దవడుగూరు : వినాయకచవితి పండుగ పేరుతో రహదారులపై తాడు అడ్డంపెట్టి చందాలు వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ నరేంద్రరెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలైన అప్పేచర్ల, తిమ్మాపురం, కిష్టిపాడు, ముప్పాలగుత్తి, మేడిమాకులపల్లి, చిత్రచేడు, దిమ్మగుడి గ్రామాల్లో వినాయకచవితి ఉత్సవ విగ్రహాలు ఏర్పాటుచేసుకునేందుకు అనుమతి లేదన్నారు. మిగతా గ్రామాల్లో ప్రజలు ఉత్సవ విగ్రహాలను ఏర్పాటుచేసుకోవాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటుచేసే కమిటీసభ్యులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి అనుమతి తీసుకోవాలన్నారు. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకున్నా వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మం టపాల వద్ద ఏర్పాటు చేసిన మైకులు ఉదయం 6నుం చి రాత్రి 10గంటల వరకు వినియోగించాలన్నారు. పా ఠశాలలు, ఆస్పత్రుల వద్ద ఉత్సవ విగ్రహాలను ఏర్పా టు చేయరాదన్నారు. మంటపాలకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పంచాయతీని అభివృద్ధి చేయండి : ఎమ్మెల్యే జేసీ

పెద్దవడుగూరు : పంచాయతీకి ఆదాయం ఉంటేనే అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆయన పరిశీలించారు. ఈ ప్రదేశంలో వ్యాపార సముదాయాలను నిర్మించడం వల్ల పంచాయతీకి ఆదాయం సమకూరుతుందన్నారు. వీటిని త్వరలోనే నిర్మించి వ్యాపారులకు అద్దెకు ఇస్తామన్నారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాలను మరొకచోటుకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మురుగుకాలువల్లో పూడిక తీయకపోవడంతో పంచాయతీ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. నిధులు పుష్కలంగా ఉన్నా పూడిక తీయకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కోటకొండ నుంచి మిడుతూరు వరకు త్వరలో రహదారి విస్తరణ చేపడితే ట్రాఫిక్ సమస్య పరిష్కారమవుతుందన్నారు.

శీతల శవపేటిక వితరణ : స్పర్శ స్వచ్ఛంద సహకారంతో రూ.1.10లక్షల విలువచేసే శీతల శవపేటికను ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఈఓఆర్‌డీ అలివేలమ్మకు అందచేశారు. ఎవరైనా చనిపోయినవారి బంధువులు ఆలస్యమైతే మృతిచెందిన వ్యక్తిని భద్రపరిచేందుకు వేలరూపాయలు వెచ్చించాల్సి రావడంతో శవపేటికను ఉచితంగా అందించేందుకు మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, నార్త్‌కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ జడ్‌వీ రమణారెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, సూర్యప్రభాకర్‌రెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, గంగరాజుయాదవ్, బాలిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రసాద్‌యాదవ్, ఎంపీటీసీ మెంబర్ లక్ష్మినారాయణ, హరినాథరెడ్డి, చిర్రారెడ్డి, రమేషయాదవ్, శ్రీనివాసులనాయుడు, సూర్యనారాయణ యాదవ్, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



స్థానిక నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి

శివాలయంలో శ్రావణమాస పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

తాడిపత్రిటౌన్ : శ్రావణమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో శివుడు, పార్వతిదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామి వారి శివలింగానికి పూలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అలాగే రాజరాజేశ్వరి దేవి అమ్మవారిని విశేషంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి తరలివచ్చారు. శివునికి అభిషేకాలు చేయించారు. అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

తాడిపత్రి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఫైర్ అధికారులు అగ్నిప్రమాదాలపై సోమవారం అవగాహన కల్పించారు. పట్టణంలోని వరాలతోట, నంద్యాలరోడ్డులలో ఈ కార్యక్రమం చేపట్టారు. అకస్మాత్తుగా జరిగే అగ్నిప్రమాదాల నుంచి ప్రాణనష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు.

కార్మిక చట్టాల ప్రకారం వేతనాలివ్వాలి

పెద్దవడుగూరు : కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ మిడుతూరు సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు లక్ష్మీకాంతరెడ్డి, సూర్యనారాయణ సోమవారం డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మికి వినతిపత్రం అందచేశారు. వారు మాట్లాడుతూ కార్మిక చట్టం ప్రకారం ఒక్కో కార్మికునికి రూ.11,750 చెల్లించాల్సి ఉండగా రూ.9,500 చెల్లిస్తూ శ్రమదోపిడీ చేస్తున్నారన్నారు. వేతనాలను పెంచాలని కోరుతూ మూడునెలలుగా వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వేతనాలు పెంచకుంటే సెప్టెంబర్ 12న విధులను బహిష్కరిస్తామన్నారు.

మీకోసంకు 19 అర్జీలు

తాడిపత్రిరూరల్ : మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి 19అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ యల్లమ్మ తెలిపారు. ఇందులో ఇంటికి సంబంధించి 12, బర్త్ సర్టిఫికెట్ కోసం 3, ఎన్ఎఫ్‌బీయస్‌కు 1, డీ పట్టా కోసం 1, ఆన్‌లైన్ నమోదుకు 2 వచ్చాయన్నారు.

మట్కాబీటరు అరెస్టు

తాడిపత్రిరూరల్ : మండలంలోని పెద్దపొలమడలో మట్కారాస్తున్న నాగచంద్ర అనే వ్యక్తిని అరెస్టుచేసినట్లు ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి తెలిపారు. అతనినుంచి రూ.1,320 స్వాధీనం చేసుకున్నామన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్టు : మండలపరిధిలోని పుట్లూరు రోడ్డు బైపాస్‌లో పేకాట ఆడుతున్న 11మందిని అరెస్టుచేసి వారినుంచి రూ.21,760 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామన్నారు.

నిత్యపూజల కమిటీ అధ్యక్షుడిగా గడ్డం ఓబులేసు



అధ్యక్షుడిని సన్మానిస్తున్న సభ్యులు

తాడిపత్రిటౌన్ : స్థానిక మార్కండేయస్వామి దేవాలయంలో భద్రావతి భావనారుషీంద్రుల నిత్యపూజల కమిటీ అధ్యక్షుడిగా గడ్డం ఓబులేసును ఎన్నుకున్నారు. వరుసగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీసభ్యులు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను దైవానుగ్రహంతో సక్రమంగా నిర్వర్తిస్తానని ఎన్నికైన అధ్యక్షుడు తెలిపారు. ఓబులేసును పద్మశాలీయ సంఘం అధ్యక్షుడు శింగరి లక్ష్మీనారాయణ, సభ్యులు గడ్డం శ్రీధర్, గణేష్, కుంటుమల్ల కొండయ్య, లక్ష్మణస్వామి, జానపాటి సుబ్బరాయుడు పూలదండలతో సన్మానించారు.

మట్టి వినాయకులనే ఉపయోగించండి



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

యాడికి : మట్టి వినాయక విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు కోరారు. సోమవారం మండలకేంద్రంలోని పలు కూడళ్లలో, జన సమూహం మధ్య మట్టి వినాయకులను వాడాలని, దీనివల్ల పర్యావరణం కలుషితం కాదని నాటకాలు, పాటల రూపంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు శివ, సునిల్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించండి

పుట్లూరు : మండలంలోని గరుగుచింతలపల్లిలో ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించలేదని సోమవారం మీకోసంలో ఆయా కూలీలు ఫిర్యాదుచేశారు. గ్రామంలో 50 మందికి రూ.80వేల బిల్లులు రావాలని ఏపీఓ గంగరాజుకు తెలిపారు. లక్ష్మినారాయణకు రూ.11వేలు, రామాంజినమ్మకు రూ.10వేలు, గంగులయ్యకు రూ.6వేలు, ఓబులుకు రూ.7వేలు, రాములమ్మకు రూ.7వేలు, రాజాకు రూ.7వేలు, తులశమ్మకు రూ.6వేలు, మరికొంతమందికి బిల్లులు రావాలని తెలిపారు. అధికారులు స్పందించి ఏడు వారాల బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు.





మహిళలతో మాట్లాడుతున్న ఎంపీ జేసీ, విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం, ఎంపీకి జ్ఞాపికను అందజేస్తున్న చెన్నకేశవస్వామి ఆలయ కమిటీ సభ్యులు

గ్రామాల్లో ఎంపీ జేసీ సుడిగాలి పర్యటన

ప్రజల సమస్యలపై ఆరా

యాడికి : మండలంలోని లక్షుంపల్లి, చందన, రాయలచెరువు, యాడికి గ్రామాల్లో సోమవారం ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. ఆయా గ్రామాల్లోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేందుకే పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు. లక్షుంపల్లి గ్రామానికి రోడ్డు కావాలని, భూగర్భజలాలు పెంపొందేందుకు చెక్‌డ్యాంలు నిర్మించాలని ప్రజలు ఎంపీని కోరారు. చెక్‌డ్యాం నిర్మాణానికి ఆర్డీటీ వారు ముందుకొచ్చారని, నిర్మాణ స్థలం అటవీ ప్రాంతంలో ఉన్నందున వారు భూమి ఇచ్చేందుకు ఒప్పుకోలేదని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఫారెస్టు అధికారులతో మాట్లాడి చెక్‌డ్యాం నిర్మించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అలాగే సబ్‌స్టేషన్ ఏర్పాటుచేయాలని గ్రామస్థులు కోరగా సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి మూణ్నెళ్లలోపు ఏర్పాటుచేసేలా చూస్తామన్నారు. కేశవరాయునిపేట గ్రామస్థులు తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని, రోడ్డు కూడలిలో బస్‌షెల్టర్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. పరిశీలించి పరిష్కరిస్తామని ఎంపీ తెలిపారు. అనంతరం నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ గృహాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చందన గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాయలచెరువు గ్రామంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ప్రతిరోజు సక్రమంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను సమస్యలడిగి తెలుసుకున్నారు. రాయలచెరువు, యాడికి కాలువకు నీరివ్వాలని కోరారు. మండలకేంద్రంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించి ప్రత్యేకపూజలు చేయించారు. ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి చొరవతో దేవాలయం అభివృద్ధి చెందిందని, యాడికి కూడా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఎంపీని సన్మానం చేసి జ్ఞాపికను అందచేశారు. మార్కెట్‌వీధిలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణమండపాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ రంగయ్య, టీడీపీ నాయకులు చవ్వాగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాలాజీ చంద్రశేఖర్‌చౌదరి, బాలారమేష్‌బాబు, చలమారెడ్డి, నీలకంఠారెడ్డి, శివరామిరెడ్డి, మండల కన్వీనర్ అనిల్, నారాయణస్వామి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగమ్మ పాల్గొన్నారు.

ఈపోస్ ద్వారానే ఎరువులు

యల్లనూరు : మండలంలోని రైతులకు అవసరమైన ఎరువులను ఇకనుంచి ఈపోస్ ద్వారానే అందిస్తామని ఏఓ ఆంజనేయులు తెలిపారు. రైతుకు కావాల్సిన ఏ ఎరువైనా డీలర్ వద్దకు ఆధార్‌కార్డుతో వెళ్లి ఈపోస్ యంత్రంలో వేలిముద్ర వేసిన తర్వాతే ఎరువులు అందిస్తారని, ఈ విషయాన్ని రైతులు గుర్తించుకోవాలన్నారు. ఇప్పటికే యల్లనూరు, తిమ్మంపల్లి, కూచివారిపల్లి ఎరువుల దుకాణాల్లో ఐదుచోట్ల ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేశామన్నారు. యల్లనూరు సొసైటీలో కూడా త్వరలోనే ఈపోస్ యంత్రాన్ని అందిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

యల్లనూరు : మండలంలోని జంగంపల్లి సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. యల్లనూరు వైపు నుంచి సింహాద్రిపురం వెళుతున్న ట్రాక్టర్ రోడ్డు పక్క ఆపిఉండగా, పులివెందులకు చెందిన బాషాతో పాటు మరొకరు ద్విచక్రవాహనంపై వస్తూ ఢీకొన్నారు. ప్రమాదంలో వెనుకవైపు కూర్చున్న వ్యక్తికి తీవ్రగాయాలు కావడంతో పులివెందులకు తరలించారు.

మొరాయిస్తున్న బీఎస్ఎన్ఎల్ సేవలు

యల్లనూరు : మండలంలో రెండురోజుల నుంచి బీఎస్ఎన్ఎల్ సేవలు మొరాయిస్తుండడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. టవర్‌కు దగ్గర్లోనే ఉన్నా సిగ్నల్స్ లేకపోవడంతో ఫోన్‌కాల్స్ రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. శనివారం నుంచి ఈ అంతరాయం కొనసాగుతోంది. యల్లనూరులోని ఆంధ్రాబ్యాంకుకు ఈ సేవల ద్వారానే నెట్ కనెక్షన్ ఉండడంతో శనివారం బ్యాంకు లావాదేవీలు మధ్యమధ్యలో అంతరాయాలు కలిగాయి. సోమవారం గంటన్నర పాటు కంప్యూటర్లు పనిచేయలేదు.

కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం



బాధితురాలికి నగదు అందజేస్తున్న సర్పంచు

తాడిపత్రిరూరల్ : మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో రాజు, కుమ్మర నడిపిసుబ్బయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం వీరి కుటుంబ సభ్యులను సర్పంచు చింబిలి వెంకటరమణ పరామర్శించారు. అనంతరం వీరి కుటుంబసభ్యులకు చంద్రన్న బీమా పథకం కింద అంత్యక్రియలకు ఒకోక్క కుటుంబానికి రూ.5వేల నగదును అందజేశారు. కుటుంబసభ్యులు ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలు నాటండి - పర్యావరణాన్ని పరిరక్షించండి

పెద్దవడుగూరు : మొక్కలు నాటి సంరక్షించినపుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని వ్యవసాయ కార్యాలయ ఆవరణలో సోమవారం టీడీపీ సీనియర్ నాయకుడు కూనా క్రిష్ణారెడ్డి తన సొంత నిధులతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. తహసీల్దార్, సీఐ నరేంద్రరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవుడి స్వార్థం వల్ల వేల హెక్టార్లలో ఉన్న అడవులు చిట్టడవులుగా మారి పర్యావరణానికి హాని కలుగుతోందన్నారు. ఎండలు తీవ్రమై వర్షాలు రాక ఎడారులు ఛాయలు అలముకుంటున్నాయన్నారు. ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతగా ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. వాటిని సంరక్షించే బాధ్యతను ఒక్కో ఎంపీఈఓకు రెండు మొక్కలు చొప్పున అప్పచెప్పారు. కార్యక్రమంలో ఏఓ రూపస్‌రొనాల్డ్, మాజీ టీడీపీ మండల కన్వీనర్ కేశవరెడ్డి, బాలిరెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న తహసీల్దార్, సీఐ

జీపుజాతాను జయప్రదం చేయండి

పుట్లూరు : మండలంలో కరువు సమస్యలపై జీపుజాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీన్ని జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు రామాంజి, సూరి పేర్కొన్నారు. మండలకేంద్రంలో సోమవారం కరపత్రాలను విడుదల చేశారు. పంటనష్టపరిహారం బీమాను చెల్లించాలన్నారు. పండ్లతోటలు, మరుగుదొడ్ల నిర్మాణాల బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటిపై 24వ తేదీ నుంచి జీపుజాతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలగుర్రయ్య, వెంకటచౌదరి పాల్గొన్నారు.

పెద్ద కొట్టాలపల్లిలో వరుణ యాగం

విడపనకల్లు: మండలంలోని పెద్దకొట్టాలపల్లి గ్రామంలోని శివాలయంలో సోమవారం వరుణయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కుంభాభిషేం నిర్వహించి స్వామివారి మూలవిరాట్టును నీటిలో ఉంచారు. దేవాలయ ఆవరణలో నవగ్రహ పూజ, అఖండ భజనలు చేశారు. 101 కుంభాలతో స్వామివారికి జలాభిషేకం చేశారు. గ్రామస్థులు ఐదు గ్రామాల్లో భజనలు చేస్తూ పర్యటించి ఆయా గ్రామాల్లో ఆలయాల్లో పూజలు నిర్వహించి తిరిగి కొట్టాలపల్లి గ్రామం చేరుకుని శివాలయంలో పూజలు నిర్వహించారు. వరుణ యాగంలో భాగంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వేతనాలు పెంచాలని తహసీల్దారుకు వినతి

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు ఎస్ఎస్ ట్యాంకు సిబ్బందికి వేతనాలు పెంచాలని, మూడు నెలల బకాయి వేతనాలు ఇవ్వాలని సోమవారం తహసీల్దారు శంకరయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గడేకల్లు ఎస్ఎస్ట్యాంకు సిబ్బంది మాట్లాడుతూ గడేకల్లు ఎస్ఎస్ ట్యాంకును ఎల్అండ్టీ సంస్థ లీజుకు తీసుకుందన్నారు. ఆ సంస్థ కింద పని చేస్తున్న సిబ్బందికి రూ. 15 వేలు వేతనం ఇస్తుంటే ఇక్కడ మాత్రం రూ. 7వేల నుంచి రూ. 8 వేలను ఇస్తున్నారన్నారు. ఈ వేతనాలను కూడా నాలుగు నెలలకు ఒకసారి అందజేస్తున్నారన్నారు. ఇలా ఇస్తే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఎస్ఎస్ ట్యాంకులో పని చేస్తున్న సిబ్బందికి రూ. 15 వేలకు తగ్గకుండా ప్రతి నెలా వేతనం ఇవ్వాలన్నారు. పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వజ్రకరూరు, గడేకల్లు ఎస్ఎస్ ట్యాంకు సిబ్బందికి వేతనాలు పెంచి ఆదుకోవాలని కోరారు.

ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రైతుల ఆందోళన


రాస్తారోకో చేస్తున్న రైతులు (కూడేరు)

కూడేరు: వేరుశనగ పంట సాగుచేసి నష్టపోయిన రైతులకు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ నేటికీ అందలేదంటూ ఆగ్రహించిన అన్నదాతలు, రైతు సంఘం నాయకులు ఆందోళనకు దిగారు. సోమవారం ప్రధాన రహదారిపై రైతులు భారీగా తరలివచ్చి రాస్తారోకో చేశారు. రైతులకు మద్దతుగా సీపీఎం అనుబంధ రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆందోళన కారులు వాహనాలను అడ్డగించి రోడ్డుపై బైఠాయించారు. నెలలు గడుస్తున్నా ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదన్నారు. పరిహారం జాబితాలో అర్హులకు అన్యాయం జరిగిందని, మిస్ మ్యాచింగ్ పేరుతో అధికారులు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులకు పరిహారం అందలేదన్నారు. ఆందోళనకారులతో చర్చించిన ఏఓ నాగేంద్ర మూడు, నాలుగు రోజుల్లో రైతులందరికీ పరిహారం వస్తుందని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకురాలు సరస్వతి, మండల నాయకుడు వీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: అర్హులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దారు కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కరువు పరిస్థితుల్లో రైతులు అల్లాడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రంగారెడ్డి, మధుసూదన్ నాయుడు, జ్ఞానమూర్తి పాల్గొన్నారు.

విష జ్వరాలపై స్పందించిన వైద్యాధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కూడేరు: మండలంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయన్న ఆంధ్రజ్యోతి కథనానికి వైద్యాధికారులు స్పందించారు. సోమవారం మండలంలోని అరవకూరు, కొర్రకోడు, చోళసముద్రం, కరుట్లపల్లి తదితర గ్రామాలకు వైద్యబృందం మల్లేశ్వరి, సబ్ యూనియన్ అధికారి ప్రసాద్ పరుగులు తీశారు. ఆయా గ్రామాల్లో విషజ్వరాల బారినపడ్డ రోగుల వద్ద రక్త నమూనాలను సేకరించారు. పారిశుధ్యం లోపించిన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. వీధుల్లో ఫాగింగ్ చేయించారు. డ్రైనేజీలను శుభ్రం చేయించారు. రాత్రి పూట దోమతెరలు కట్టుకోవాలని తెలిపారు. వారితో పాటూ ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలోకి వచ్చిన నెమలి

గుత్తి: అడవుల్లో సంచరించే జాతీయపక్షి నెమలి సోమవారం మధ్యాహ్నం స్థానిక ఆర్టీసీ డిపోలోకి వచ్చింది. గమనించిన ఆర్టీసీ డీఎం ప్రసాద్ తన సిబ్బందితో నెమలిని పట్టుకుని స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏఎస్ఐ ప్రభుదాస్‌కు అప్పగించారు. ఏఎస్ఐ నెమలిని అటవీశాఖ అధికారులకు అప్పగించారు.

జరుట్ల రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు



వజ్రకరూరు: మండలంలోని జరుట్ల రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సోమవారాన్ని పురస్కరించుకుని స్వామి వారి మూలవిరాట్టుకు క్షీరాభిషేకం, కుంకుమార్చన, బిల్వార్చన, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మహామంగళ హారతి, తదితర పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి కృష్ణయ్య, ఆలయ ప్రధాన అర్చకుడు రాజేంద్రస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రేషం రాయితీ కోసం ఆందోళన

రేషం ముడిసరుకుల సబ్సిడీ నిలిపివేతకు నిరసనగా తహసీల్దారు కార్యాలయం వద్ద చేనేత కార్మికులు సోమవారం ఆందోళనకు దిగారు. అర్హులైన కార్మికులందరికీ పట్టుదారం పాసుపుస్తకంపై అందజేస్తున్న రాయితీని కొనసాగించాలన్నారు. ఉరవకొండలో 400 మందికిపైగా కార్మికులను రాయితీ నుంచి తొలగించారన్నారు. అనంతరం తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు, పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ


ప్రత్యామ్నాయ విత్తనాన్ని పంపిణీ చేస్తున్న ఎంపీపీ, టీడీపీ నాయకులు

ఉరవకొండ: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ సుంకురత్నమ్మ పేర్కొన్నారు. స్థానికమార్కెట్‌యార్డు ఆవరణంలో సోమవారం రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేశారు. మండలంలోని ఆమిద్యాల రాకెట్ల, కౌకుంట్ల, షైతారపల్లి, వైరాంపురం గ్రామాలకు చెందిన రైతులకు విత్తనాలను అందజేశారు. ప్రభుత్వం రైతులకు అందజేసే రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉలవలు, పెసలు, జొన్నలు, కొర్ర, సజ్జలను ఉచితంగా అందజేస్తున్నట్లు వివరించారు. మండల వ్యాప్తంగా 420 క్వింటాళ్ళు వచ్చాయన్నారు. పాసుపుస్తకానికి 25 కేజీలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ యేళ్ల శంకరప్ప, పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, టీడీపీ నాయకులు లాయర్ శీనప్ప పాల్గొ న్నారు.

బెళుగుప్ప : మండలంలోని అర్హులైన రైతులకు సోమవారం ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను వ్యవసాయాధికారులు ఉచితంగా పంపిణీ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ పంట సాగుచేయని రైతులకు ఉచితంగా ఈ విత్తనాలను పంపిణీ చేస్తున్నామని వ్యవసాయాధికారి పృథ్వీసాగర్ తెలిపారు. మండలంలో ఉలవలు, సజ్జలు, పెసర విత్తనాలను పంపిణీ చేస్తున్నారు. అర్హులైన రైతులందరికి వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను పంపిణీ చేస్తామని తెలిపారు.

మీ కోసంలో వినతులు

వజ్రకరూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అధికారులు నిర్వహించిన మీ-కోసం కార్యక్రమంలో ఆరు వినతులు అందినట్లు తహసీల్దారు ఆదిలింగయ్య పేర్కొన్నారు. పింఛన్లు, రేషన్‌కార్డులు తదితర సమస్యలపై అర్జీలు అందజేసినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జాషువ, ఆర్డబ్ల్యూ జేఈ మంజునాథ, తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్పలో ఎనిమిది...

బెళుగుప్ప : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి ఎనిమిది అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ వెంకటాచలపతి తెలిపారు. రేషన్‌కార్డు, పింఛన్లు, వెబ్‌ల్యాండ్ సర్వే కోసం వినతులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీ డీఓ జయరాములు, ఎస్ఐ నాగస్వామి, ఏ ఈలు సలీం, హరినాయక్, సీఎస్‌డీటీ బాలమ్మ, ఏపీఎం గోపాల్, ఏపీఎం నగేంద్ర, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యను బోధించండి : ఎంఈఓ

వజ్రకరూరు: మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశా లలో విద్యార్థులకు గుణాత్మక విద్యను బోధించాలని ఎంఈఓ ఎర్రిస్వామి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో సోమవారం మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ తర గతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజ రు, ఉత్తీర్ణత వంద ఉండేలా చూడాలని సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను విద్యార్థులకు అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

గుత్తిరూరల్: మండలంలోని కొత్తపేట గ్రామ శివారులోని 44వ జాతీయ రహదారిపై సోమవారం ఆటోని కంటైనర్ ఢీ కొట్టడంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కొత్తపేట గ్రామానికి చెందిన మహమ్మద్, ఖాసీంవలి, రకుల్ మిడుతూరు నుంచి ఆటోలో స్వగ్రామానికి వస్తుండగా కొత్తపేట గ్రామ శివారులోకి రాగానే గుర్తుతెలియని కంటైనర్ ఢీ కొట్టడంతో ఆటో బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు తీవ్రం గా గాయపడ్డారు.

స్థానికులు గాయపడిన వారిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహమ్మద్‌ను మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చవితి వేడుకలకు గణనాథుల సిద్ధం



ఉరవకొండ: వినాయక చవితి వేడుకలకు గణనాథులను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పలు రకాల గణపతి విగ్రహాలను వివిధ సైజులు, ఆకారాలతో తయారు చేసి ఉరవకొండలోని బళ్లారి బైపాస్, గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో విక్రయానికి సిద్ధంగా ఉంచారు. ఎక్కువ శాతం ప్లాస్టరాఫ్ ప్యారిస్‌తోనే తయారు చేశారు. రెండు అడుగుల నుంచి 15 అడుగుల విగ్రహాలను అందుబాటులో ఉంచారు. రూ. 1 వెయ్యి నుంచి రూ.10 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. వర్షాల దృష్ట్యా విగ్రహాలను పాలిథిన్ కవర్లలో ఉంచారు. విగ్రహాలను వచ్చి చూసి వెళ్తున్నారని, రెండు, మూడు రోజుల్లో జోరుగా వ్యాపారం జరిగే అవకాశముందని తయారీదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఉరగాద్రి మహరాజ్ సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవడానికి అట్టహాసంగా ఏర్పాట్లు చేశారు.

జింక్ సల్ఫేట్ కోసం ఎదురు చూపులు

కూడేరు: పంటలకు అవసరమైన జింక్ సల్ఫేట్‌ను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. మండలానికి సరఫరా అయిన 11 టన్నుల జింక్ సల్ఫేట్ పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో రైతులు జింక్ కోసం కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారు. 11 టన్నుల జింక్ రెండ్రోజుల్లో పంపిణీ చేశామని చెప్పడంతో రైతులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఒక్కొక్క రైతుకు 20 కేజీలు పంపిణీ చేస్తే అంత జింక్ ఎలా అయిపోతుందంటూ వ్యవసాయ శాఖ అధికారులతో రైతులు వాదనకు దిగారు. తక్షణం జింక్ సల్ఫేట్‌తోపాటూ జిప్సం పంపిణీ చేయాలని రైతులు కోరారు.

సినిమా గ్రాఫ్

ఉరవకొండ

మల్లేశ్వరి	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
బాలాజీ	: నేనే రాజు నేనే మంత్రి

నేడు అహోషేక ఆరాధన

అనంతపురం టౌన్ : అరవిందనగర్‌లోని జీసస్ కంపాషన్ చర్చిలో మంగళవారం సాయంత్రం అహోషేక ఆరాధన, స్వస్థత కూడిక వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పాస్టర్ల సంఘం అధ్యక్షుడు రెవరెండ్ మోజస్ అనీల్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా మానసిక, శారీరక రుగ్మతల నివారణకోసం ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు విరివిగా హాజరై వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.

మీకోసంకు 17 ఫిర్యాదులు


డిప్యూటీ కమిషనర్‌కు తమ సమస్యలు విన్నవిస్తున్న ప్రజలు

అనంతపురం కార్పొరేషన్: నగర పాలక సంస్థ మీకోసంలో ప్రజా సమస్యలపై వినతులు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మీకోసం ఏకంగా 17 ఫిర్యాదులు అందాయి. సోమవారం కమిషనర్ మూర్తి, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు మీకోసం కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా కాలువలు నిర్మించాలని నవోదయ కాలనీకి చెందిన జిలాన్ బాషా, 50వ డివిజన్ కార్పొరేటర్ బిందుప్రియ కోరారు. సీసీ రోడ్డు, డ్రైన్ వేయాలని హౌసింగ్ బోర్డుకు చెందిన వెంకటేషులు కోరారు. అదే విధంగా కొత్త కొళాయి కనెక్షన్ మంజూరు చేయాలని నవోదయకాలనీకి చెందిన శ్రీనివాసులు కోరారు. మరువవంకపై ఆక్రమణలను తొలగించాలని సాయినగర్‌కు చెందిన పురుషోత్తం ఫిర్యాదు చేశారు. రెండు కొళాయిల ఉన్నట్లు డిమాండ్ నోటీసులు వస్తున్నాయని రహమత్‌నగర్‌కు చెందిన లక్ష్మీదేవి, ఐదో రోడ్డుకు చెందిన పుల్లన్న ఫిర్యాదు చేశారు. తోపుడు బండ్ల తీసేసుకోవడానికి ఈనెల 25వ తేదీ వరకూ గడువు ఇవ్వాలని ప్రమీలమ్మ కోరారు. వాటర్ ట్యాంక్ మోటార్ మరమ్మతు చేయించాలని కార్పొరేటర్ భూ లక్ష్మి విన్నవించారు. కాలువల్లో మురుగు స్తంభిస్తోందని వాటిని పరిష్కరించాలని భవానీనగర్‌కు చెందిన మురళీ, శాంతినగర్‌కు చెందిన శివయ్య, రెండో రోడ్డుకు చెందిన సయ్యద్ కరీమ్ ఫిర్యాదు చేశారు. అదేవిధంగా కంటింజెంట్ వర్కర్లకు రూ. 8 వేల వేతనాలను వారి ఖాతాల్లోనే పడేలా చూడాలని ఏఐటీయూసీ నాయకులు, వర్కర్లు కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ మూర్తి, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు సంబంధిత అధికారులను ఆ దేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జ్యోతిలక్ష్మి, ఈఈ నారాయణ, డీఈలు కిష్టప్ప, షుఖూర్, లక్ష్మికాంతరావు, ఆర్వోలు, టీపీఎస్, టీపీఆర్వో మనోరమ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 10 పిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ అన్వర్‌హుస్సేన్ తెలిపారు. మండలంలో హౌసింగ్, ల్యాండ్, ప్రొవిజన్ సర్టిఫికెట్లు తదితర వాటికి సంబంధించి ఫిర్యాదులు అందాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ ఓబులమ్మ, ఈఓఆర్డీ లక్ష్మినరసింహ, ఎంఈఓ వెంకటస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల అక్రమాలపై చర్యలు తీసుకోండి

అనంతపురం ప్రెస్‌క్లబ్: జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న అక్రమాలపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే విచారణ కమిటీ వేసి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మల్లికార్జున, కో-కన్వీనర్ ప్రభాకరం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సుందర్రాజు, శీనా, నాగరాజు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను అమలు చేయాలని వినతి

అనంతపురం సెంట్రల్: జిల్లాలో సత్యసాయి నీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు చట్టాలను అమలు చేయాలని ఆ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ జిల్లా ఛైర్మన్ ఉపేంద్రకుమార్, ప్రధాన కార్యదర్శి శంకరాంజనేయులు, నాయకులు రాఘవ, విశ్వరూపా జిల్లా కలెక్టర్ వీరపాండియన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. లేనిపక్షంలో సెప్టెంబర్ 12 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు.

నేడు ఈయూ రీజియన్ శిక్షణ తరగతులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: రీజియన్‌లో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ శిక్షణా తరగతులు మంగళవారం నిర్వహిస్తున్నట్లు రీజినల్ కార్యదర్శి పీఎస్ ఖాన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని వీకే భవన్‌లో ఉదయం 10.30 గంటలకు శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయన్నారు. రీజియన్‌లోని రాష్ట్ర నాయకులు, జోనల్ నాయకులు, అన్ని డిపో అధ్యక్షకార్యదర్శులు, కోశాధికారులు, గ్యారేజీ అధ్యక్షకార్యదర్శులు హాజరుకావాలన్నారు.

నగరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

అనంతపురం సప్తగిరిసర్కిల్: నగరంలో విద్యుత్ సరఫరా సోమవారం నిలిచిపోయింది. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌లో లైన్ తెగిపోవడంతో కమలానగర్, గిల్డాఫ్ సర్వీస్, క్లాక్‌టవర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. దాదాపు గంటసేపు విద్యుత్ సరఫరా నిలిచిన కారణంగా ప్రజలు, వ్యాపారులు అవస్థలు పడ్డారు.

పారిశుధ్య పనులు విధిగా నిర్వహించాలి

అనంతపురం సప్తగిరిసర్కిల్: పారిశుధ్య పనులను విధిగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి కార్మికులకు సూచించారు సోమవారం అనంతపురం రూరల్ మండలం పరిధిలోని రాజీవ్ కాలనీలో డీపీఓ సుధాకర్‌రెడ్డి, ఈఓఆర్డీ లక్ష్మినరసింహ పర్యటించారు. కాలనీలో జరిగే పారిశుధ్య పనులను ఇంటింటి సర్వేలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మినరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం పెంపు హర్షణీయం

అనంతపురం కలెక్టరేట్ : చనిపోయిన ప్రభుత్వఉద్యోగి కుటుంబంలో కారుణ్య నియామకానికి తగిన అర్హత లేకుంటే ఆయా కుటుంబాలకు అందించే ఆర్థికసాయాన్ని పెంచడం హర్షణీయమని రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయరామప్ప, నీలకంఠారెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వారు పేర్కొన్నారు. ఉద్యోగుల కుటుంబాల సంక్షేమం కోసం నిర్ణయం తీసుకున్న సీఎంకు, అందుకు కృషి చేసిన రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉన్నతాధికారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రేమతత్వమే సాయితత్వం

అనంతపురం ప్రెస్‌క్లబ్: ప్రేమతత్వమే సాయితత్వమని, నిస్వార్థంతో ప్రజాసేవచేయడమే నిజమైన దైవసేవ అని పుట్టపర్తి సాయిబాబా ప్రేమతత్వాన్ని బోధించాడని సత్యసాయి సేవాసమితి నాయకులు కొనియాడారు. పుట్టపర్తి సాయి ప్రేమ సందేశాన్ని ప్రపంచానికి తెలియజేసేందుకు సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఆగస్టు 14వ తేదీ నుంచి ఒరిస్సాలోని పూరీ నుంచి అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి వరకూ పుట్టపర్తి సాయి రథయాత్ర నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం జిల్లాలోని సప్తగిరి సర్కిల్‌కు రథయాత్ర చేరుకుంది. సాయిభక్తులు, సమితి సభ్యులు సాయి ప్రేమతత్వాన్ని ప్రజలకు తెలియజేస్తూ భక్తిపాటలు ఆలపిస్తూ యాత్రను సాగిస్తున్నారు. ఈ నెల 24న పుట్టపర్తికి యాత్ర చేరుకుంటుందని సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి నాయకులు రామాంజనప్ప, వేణుగోపాల్ శెట్టి, రామచంద్రమూర్తి, డా. ధనుంజయ, రమణమూర్తి, సాయిభక్తులు పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి
-ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ

ఎస్కేయూ: టూరిజం అభివృద్ధిపైనే రాష్ట్రాభివృద్ధి ఆధారపడి ఉందని ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్ పేర్కొన్నారు. ఎస్కేయూలోని సెనెట్ హాల్లో సోమవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించాల్సిన పోటీలకు సంబంధించిన బ్రోచర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్కేయూ వైస్ చాన్స్‌లర్ ఆచార్య రాజగోపాల్ మాట్లాడుతూ ఎస్కేయూ ఆధ్వర్యంలో కడప, చిత్తూరు అనంతపురం జిల్లాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి సెప్టెంబర్ 27న ప్రపంచ టూరిజం దినోత్సవం సందర్భంగా బహుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య లజపతిరాయ్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, సీడీసీ డీన్ ఆచార్య వేణుగోపాల్‌రావు, జిల్లా టూరిజం అధికారి గోపాల్, ప్రిన్సిపాల్ సీఎన్ కృష్ణానాయక్ పాల్గొన్నారు.

లైబ్రరీలో సౌకర్యాల కల్పనకు కృషి: వీసీ

రాష్ట్రంలోనే ఆదర్శ లైబ్రరీగా ఎస్కేయూ లైబ్రరీని తీర్చిదిద్దుతామని ఎస్కేయూ వైస్ చాన్సలర్ ఆచార్య కూడేరు రాజగోపాల్ పేర్కొన్నారు. సోమవారం వర్శిటీ లైబ్రరీని ఆకస్మిక తనిఖీ చేశారు. వర్శిటీలోని పుస్తకాలు, సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోండి: సీఐలు

ఆంధ్రజ్యోతి అనంతపురం: వినాయకచవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నగర సీఐలు గణేష్ విగ్రహాల ఏర్పాటు నిర్వాహకులకు సూచించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని నగర వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, నాలుగో పట్టణ, అనంతపురం రూరల్ సీఐలు సోమవారం రాత్రి వారి వారి స్టేషన్ల పరిధిలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయనున్న నిర్వాహకులతో ఆయా స్టేషన్లలో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నిమజ్జనం విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి
-సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి

అనంతపురం సెంట్రల్: జిల్లా పరిధిలోని అర్హులైన వారందరికీ ఇళ్లు, నివేశన స్థలాలు, పెన్షన్‌లు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నగర విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లా పరిధిలోని వివిధ పట్టణాల్లో ప్రజలు నివేశ స్థలా లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. చాలా దుర్భర పరిస్థితుల్లో ఉన్నారన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్ అందించాలన్నారు. పేద ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సెప్టెంబర్ 15న పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టేలా సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి జాఫర్, నగర కార్యదర్శి లింగమయ్య, సహాయ కార్యదర్శి అల్లీపీరా, శ్రీరాములు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఐదుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

ఆంధ్రజ్యోతి అనంతపురం: మద్యం తాగి వాహనాలు నడిపినందుకు ఐదుగురిపై ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. వీరిని సోమవారం కోర్టులో హాజరు పరచగా....రూ. 1000లు జరిమానాతో పాటు... రెండు గంటలపాటు ట్రాఫిక్ అవగాహన కరపత్రాలు పంపిణీ చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. ట్రాఫిక్ డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో ఎస్ఐ లక్ష్మినారాయణ, ఆర్ఎస్ఐ బాబు, ఏఎస్ఐ అజయ్ సిబ్బందితో కలిసి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో ఆదివారం రాత్రి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులను బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించారు.

నగరానికి చెందిన మల్లేష్, సతీష్, కృష్ణమూర్తి, మధుసూదన్‌రావు, రియాజ్ మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. దీంతో వీరిపై కేసు నమోదు చేసి స్థానిక స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కృష్ణమూర్తి ఎదుట హాజరు పరిచారు. ఒక్కొక్కరికి రూ.1000లు జరిమానాతో పాటు రెండు గంటలపాటు ట్రాఫిక్ అవగాహనపై కరపత్రాలు పంపిణీ చేయాలని తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆ ఐదుగురితో ట్రాఫిక్ పోలీసులు కరపత్రాలు పంపిణీ చేయించారు.

కరాటే పోటీల్లో పీవీకేకే విద్యార్థినికి బంగారు పథకం


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: స్థానిక రుద్రంపేటలోని పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని ప్రజ్వల జాతీయ స్థాయి కరాటే స్థాయి చాంపియన్‌షిప్‌లో బంగారుపథకాన్ని సాధించింది. సోమవారం ఆ విద్యార్థిని కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన జపాన్ కరాటే డుహూకుకాయ్ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో కర్నూల్లో కరాటే చాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారన్నారు. ఇందులో మహిళా విభాగంలో విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పథకాన్ని సొంతం చేసుకుందని ఆయన తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... విద్యార్థిని గత నెల జూలై 23న లియోమార్షల్ ఆర్ట్స్ బెంగుళూరువారి ఆధ్వర్యంలో పేస్ యూనివర్శిటీ ఇండోస్ స్టేడియంలో జరిగిన రెండవ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2017లో మొదటి సారిగా బంగారు పథకం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరాటే మాస్టర్, బ్లాక్‌బెల్ట్ హోల్డర్ విజయ్, ఈసీఈ విభాగాధిపతి వెంకటేశ్వర్లు రెడ్డి, ఏఓ రమణానాయక్ పాల్గొన్నారు.